పేజీలు :12
వేల :5/-
జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 158 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) బుధవారం 9-9-2026 పేజీలు 12 వేల 5/-


### వందలాది డప్పుల మోతతో దద్దరిల్లిన

# ఎర్రవల్లి ఫాంహౌస్ చౌరస్తా

**కేసీఆర్ ఫాంహౌస్ ముట్టడికి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు**

**కిలోమీటరున్నర పాదయాత్ర.. కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు**

**దళిత ద్రోహి కేసీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్**

**గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డికి స్వల్ప గాయాలు.. నిమ్స్‌కు తరలింపు**

**దామరకుంటలో గల్లాలు పట్టుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు**

**బీఆర్ఎస్ నేత ఇంటిపై రాళ్ల దాడి**

**ఫాంహౌస్ వద్ద భారీ బందోబస్తు**



**గజ్వేల్, యాదాద్రి, సెప్టెంబరు 8 మీడియా టుడే**
కేసీఆర్ ఫాంహౌస్ చౌరస్తా వందలాది డప్పుల మోతతో దద్దరిల్లింది! దాదాపు కిలోమీటరున్నర మేర కాంగ్రెస్ దళిత నాయకులు చావు డప్పు మోగిస్తూ పాదయాత్ర చేశారు. 'దళిత వ్యతిరేకి కేసీఆర్ డౌన్ డౌన్', 'కేసీఆర్ క్షమాపణలు చెప్పాలి' అంటూ నినాదాల మోత మోగించారు. ఫాంహౌస్ చౌరస్తాలో కూర్చుని కేసీఆర్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కొన్నిచోట్ల కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణులు నువ్వా నేనా అన్నట్లు తలపడ్డాయి. వెరసి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు చేపట్టిన 'చలో ఎర్రవల్లి ఫాంహౌస్' కార్యక్రమం ఉద్రిక్తతకు దారితీసింది. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షారెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి దేవుని సతీష్ మాదిగ నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు భారీగా వరదరాజపూర్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫాంహౌస్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లేందుకు పోలీసులు వారికి అనుమతి ఇచ్చారు. వందలాది డప్పు మోతలతో నిరసన తెలుపుతూ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు చౌరస్తాకు చేరుకున్నారు. అక్కడ రోప్ పార్టీలు, బారికేడ్లు, డీసీఎంలను అడ్డుగా పెట్టి మల్టీజోన్-1 ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి, డీఐజీ సన్‌ప్రీత్‌సింగ్ వారిని అడ్డుకున్నారు. నర్సారెడ్డి, ఆంక్షారెడ్డి లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా, పోలీసులు బారికేడ్లను అడ్డు పెట్టి అడ్డుకున్నారు. దాంతో, వారు అక్కడే కూర్చుని కేసీఆర్‌కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వారినిబయటకు పంపించేందుకు యత్నించగా పోలీసులు, కాంగ్రెస్ నేతల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో నర్సారెడ్డి కాలికి, చెవికి గాయాలయ్యాయి. వెంటనే ఆయనను ప్రజ్ఞాపూర్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి, అక్కడి నుంచి నిమ్స్‌కు తరలించారు. అనంతరం పోలీసులు కాంగ్రెస్ శ్రేణులను ఒప్పించి వరదరాజపూర్ వైపు పంపించారు. అక్కడికి డప్పులతో, నినాదాలతో వచ్చిన కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడకు చేరుకుని కాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాంగ్రెస్ నాయకులు ఎదురు నినాదాలు చేయడంతోపాటు చెప్పులు చూపించారు.

### తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై

# సస్పెన్షన్ వేటు

**ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేస్తున్నాం**

**మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబరు 8: మీడియా టుడే**
స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డిలను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సస్పెండ్ చేశారు. వర్షాకాల సమావేశాలు మొత్తానికి వారిపై సస్పెన్షన్ విధించింది. తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు సిఫారసు చేస్తూ శాసనసభ పంపిన తీర్మానాన్ని మండలి చైర్మన్ స్వీకరించారు. అనంతరం వారిని సస్పెండ్ చేయాలని కోరుతూ మండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన చైర్మన్.. ఈ సెషన్ మొత్తానికి ఇద్ద రు ఎమ్మెల్సీలపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు ప్రకటించారు. అంతకుముందు, గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ సభ్యులు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి, శంభీపూర్ రాజు, ఇతరులు సభలో సభ్యులకు ఇచ్చిన పుస్తకాలను చించి తనపై విసిరారని, ఆ సమయంలో తాను హుందాగా ప్రవర్తించి వారిపై చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు. కాగా అసెంబ్లీ, మండలిలో ఎలాంటి భాష వాడాలో చర్చించేందుకు ప్రత్యేకంగా సభ పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**సస్పెన్షన్ ఎత్తివేయాలని బీఆర్ఎస్ నిరసన**
మండలిలో ఇద్దరు ఎమ్మెల్సీల సస్పెన్షన్‌ను బీఆర్ఎస్ సభ్యులు ఖండించారు. చర్చకు అవకాశం లేకుండా ఏకపక్షంగా, చట్ట విరుద్ధంగా సస్పెండ్ చేశారంటూ మండలి ఆవరణలో బైఠాయించి నిరసన తెలిపారు. తాతా మధు, నవీన్‌కుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఆ పార్టీ ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, శంభీపూర్ రాజు తదితరులు డిమాండ్ చేశారు. కాగా, మండలి మీడియా పాయింట్ వద్ద తాతా మధు మాట్లాడుతుండగా మార్షల్స్ అడ్డుకున్నారు. సస్పెన్షన్ వేటు పడిన కారణంగా.. ఈ ప్రాంగణంలో మాట్లాడొద్దని తెలిపారు. తాతా మధును అదుపులోకి తీసుకొని వ్యాన్‌లో తరలించారు.

## నా తల్లిని అన్నారు..ఆవేశం నాకుంటుంది.. నీకెట్ల ఉంటది?

**హరీశ్‌రావుపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆగ్రహం**

**సభలో లొల్లి చేస్తే భయపడనంటూ హెచ్చరిక**

**స్పీకర్‌ను బెదిరించేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం**

**దళిత వర్గాలపై దాడి చేస్తారా?: శ్రీధర్‌బాబు**

**మహిళా సభ్యులను ముందుకు తోసిందెవరు?**

**మహిళా పోలీసుపై చేయి వేసిన కేటీఆర్: సీతక్క**

**కౌరవులకు పట్టిన గతే రేవంత్‌కూ: హరీశ్‌రావు**

**రెండోరోజూ రణరంగమే.. ప్రశ్నోత్తరాలు రద్దు**



**హైదరాబాద్, సెప్టెంబరు 8: మీడియా టుడే**
శాసనసభ స్పీకర్‌గా ఎప్పుడూ శాంతంగా వ్యవహరించే ప్రసాద్‌కుమార్.. మంగళవారం ఉగ్రరూపం ప్రదర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా బీఆర్ఎ?సఎల్పీ ఉపనేత హరీశ్‌రావుపై స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా నల్లబ్యాడ్జీలు ధరించి వచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్ గారు అటే చూస్తారా? ఇటు చూడరా? మహిళా శాసనసభ్యులపై దాడి జరిగితే స్పందించరా? అంటూ హరీశ్‌రావు సహా పలువురు బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నించారు. మహిళా సభ్యుల చీరలు లాగితే.. దుర్యోధనుడి వలే వ్యవహరిస్తే స్పందించరా? అంటూ నినాదాలు చేశారు. దీంతో స్పీక ర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఆవేశం నాకు ఉండాలి.. నీకు కాదు. నీ తల్లిని అనలేదు.. నా తల్లిని అన్నారు. నాకుంటుంది ఆవేశం.. నీకు ఎట్లుంటది? నా మాటలు విను. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మి అన్నా నాకు గౌరవం. నాకు 8 మంది అక్కాచెల్లెళ్లు. గేటు దగ్గర సంఘటన జరిగిందని సమాచారం రాగానే విచారణకు ఆదేశించాను. నివేదిక రాగానే చర్యలు తీసుకుంటాం. కానీ, ముందు నా సంగతేంటో చెప్పు" అంటూ హరీశ్ రావుపై స్పీకర్ మండిపడ్డారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్‌రెడి, మరికొందరు పోడియంలోకి దూసుకెళ్లడానికి ప్రయత్నించగా 'మీరు లొల్లి పెట్టినంత మాత్రాన నేను భయపడను' అని స్పీకర్ అన్నారు. మరోవైపు 22ఏపై విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు సభలో బైఠాయించారు. దీంతో సభను 15 నిమిషాలపాటు వాయిదా వేశారు.

**క్షమాపణలు చెప్పకుండా ఎదురుదాడి చేస్తారా?**
బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. "స్పీకర్‌ను దుర్భాషలాడిన విషయం వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంటే.. అందుకు క్షమాపణలు చెప్పకుండా.. 'తిట్టారనుకుంటే, అలా భావిస్తే' అనే మాటలేంటి? స్పీకర్‌ను దుర్భాషలాడిన విషయాన్ని పక్కనపెట్టాలా? దళిత వర్గాలను గౌరవించడానికి సభాపతిగా కూర్చోపెడితే.. దాడి చేస్తారా? అని ఆక్షేపించారు. ఇక సీనియర్ ఎమ్మెల్యేలపై ఏం జరిగిందో పూర్తి స్థాయిలో సమాచారం తీసుకుంటున్నామని, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి విషయాల్లోనూ పోలీసు యంత్రాంగం నుంచి వివరాలు కోరామని తెలిపారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల తప్పులు జరిగితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ వెంటనే స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళితుడు స్పీకర్‌గా ఉన్నందువల్లే కేసీఆర్ సభకు రావడం లేదన్నారు. "స్పీకర్ తల్లిని తిడితే క్షమాపణలు చెప్పరా? కేటీఆర్ పోలీసుల గల్లా పట్టుకుంటే.. హరీశ్‌రావు మహిళల ముందే షర్ట్ విప్పారు. క్షమాపణలు కచ్చితంగా చెప్పాల్సిందే" అని లక్ష్మణ్‌కుమార్ అన్నారు. గతంలో ఇదే సభలో ఏం తప్పు చేశారని సంపత్‌కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిల సభ్యత్వం రద్దు చేశారని ప్రశ్నించారు.

### మూడేళ్లలో 36 ప్రాజెక్టులు

# పూర్తి చేస్తాం..

## వెలిగొండలో ఈ సీజన్‌లో 10.7 టీఎంసీల నిల్వ

**ఎల్‌నినో ప్రభావం ఉన్నా 1000 టీఎంసీల గోదావరి నీరు సముద్రంలో కలుస్తోంది**

**అందులో 300 టీఎంసీలు వాడుకున్నా అద్భుతాలు సాధ్యం**

**ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొందాం.. కాంక్లేవ్‌లో సీఎం**

**చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు**

**నేడు రాష్ట్రవ్యాప్తంగా 'నిజం గెలిచింది' పేరిట దీపాల ప్రదర్శన**



**అమరావతి, సెప్టెంబరు 8 : మీడియా టుడే**
మూడేళ్లలో రూ.35వేల కోట్లతో రాష్ట్రంలోని 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి చరిత్ర సృష్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్ రెండో రోజున ఆయన మాట్లాడారు. "వంశధార, గోదావరి, కృష్ణా, తుంగభద్ర, కావేరి, పెన్నా నదులు అనుసంధానమైతే రిజర్వాయర్లన్నీ నింపుకోవచ్చు. వెలిగొండలో ఈ సీజన్‌లో 10.7 టీఎంసీలు నిల్వ చేసుకుంటున్నాం. వచ్చే ఏడాది 50 టీఎంసీలు నిల్వ చేస్తాం. పోలవరంలో ఫేజ్-2 పూర్తితో 190 టీఎంసీల వరకు నిల్వ చేసుకోవచ్చు. బొల్లాపల్లి నిర్మిస్తే 350 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు. కడప జిల్లాలోని ప్రాజెక్టులతో సుమారు 100 టీఎంసీలు నింపుకొనే అవకాశం ఉంది. నెల్లూరు జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాలున్నాయి. అన్నీ పూర్తిచేసుకుంటే రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో 1,250 నుంచి 1,400 టీఎంసీలు నిల్వ చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. నీళ్లు బయట నుంచి నదుల గుండా రావడం ఎంత ముఖ్యమో, మన ప్రాంతంలో కురిసిన వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చడం కూడా అంతే ముఖ్యం. భూగర్భ జలాలు పెరిగితే, విద్యుత్తుకు పెట్టే సబ్సిడీ వ్యయం కూడా తగ్గించవచ్చు. ట్రాన్స్‌మిషన్ ఖర్చులు కూడా తగ్గుతాయి." అని సీఎం తెలిపారు. 'రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గ స్థాయి అభివృద్ధి అనుసంధానం కావాలని కోరారు. "నియోజకవర్గ జీడీపీలో విజయవాడ సెంట్రల్, పాలకొల్లు, మండపేట, చిలకలూరిపేట, నెల్లూ రు సిటీ, తణుకు ముందున్నాయి. అభివృద్ధిపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెరిగేలా నాయకుల ప్రచార శైలి ఉండాలి. విమర్శలను కూడా సానుకూలంగా మార్చుకుని ప్రజల మద్దతు కూడగట్టాలి. మనం చేస్తున్న అభివృద్ధితో ఓటుబ్యాంకు పెంచుకుందాం. డేటా సెంటర్లకు కావాల్సిన ఐదు టీఎంసీల నీరు అసలు సమస్యే కాదు. పోలవరం ఎడమకాలువ ద్వారా రోజుకు 2 టీఎంసీలు తీసుకెళ్లే అవకాశం ఉంది. డేటా సెంటర్ల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయి. లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర జీఎస్డీపీ రూ.20.35 లక్షల కోట్లుగా ఉంది. 15-20 రంగాల్లో జీఎస్డీపీని పెంచేలా నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ గోదావరి నుంచి ఈ ఏడాది 1000 టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా వెళ్లింది. అందులోంచి 300 టీఎంసీలు వాడుకున్నా అద్భుతాలు సృష్టించవచ్చు." అని తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు రావాలి..**
"సంపద సృష్టికి డబ్బులు లేవని కూర్చుంటే సరిపోదు. ఆలోచన చేస్తే పరిష్కారం లభిస్తుంది. రాష్ట్రాన్ని దేశంలో నం.1గా అభివృద్ధి చేయడమే లక్ష్యం. ఆలోచన మారితే ప్రతి ప్రాంతాన్నీ అభివృద్ధి చేసుకోవచ్చు. కుప్పం సమీపం నుంచి వెళ్తున్న జాతీయ రహదారికి దగ్గర్లో ఓ పారిశ్రామిక ప్రాంతాన్ని సృష్టించాం. రూ.30 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ప్రాజెక్టులు అంతే వేగంగా ఏర్పాటయ్యేలా చూడాలి.

## పిరికి జడ్జి అనిపించుకోవడం కన్నా చావడం మేలు

**4నెలల్లో 23 మరణశిక్షలు విధించిన యూపీ జడ్జి రవి**



**ముజఫర్‌నగర్, సెప్టెంబరు 8: మీడియా టుడే**
గడిచిన నాలుగు నెలల్లో 22మందికి మరణశిక్ష విధించి వార్తల్లో నిలిచిన ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి రవికుమార్ తాజాగా మరొక వ్యక్తికి ఉరిశిక్ష వేశారు. కట్నం కోసం భార్యను సజీవ దహనం చేసిన నదీమ్ అనే దోషికి మంగళవారం మరణ శిక్ష విధిస్తూ తీర్పును వెలువరించారు. "ఆ జడ్జి పిరికివాడు అనిపించుకోవడం కంటే చావడం మేలు" అని ఆ తీర్పు సందర్భంగా వ్యాఖ్యానించారు. తనకు మాఫియా, గ్యాంగ్‌స్టర్లు, క్రిమినల్స్ నుంచి బెదిరింపులు వస్తున్నాయని తెలిపారు. తన విధులు నిర్వర్తించకుండా వారు ఉన్నతాధికారుల సాయంతో ఒత్తిడి తెస్తున్నారని, సీరియస్ నేరాలకు సంబంధించిన దాదాపు వంద కేసులను తన బెంచ్ నుంచి తప్పించారని ఆరోపించారు. కాగా, అధికారులు రవికుమార్ భద్రతను కూడా తగ్గించినట్లు తెలిసింది. దీనిపై ఆయన అభ్యంతరం తెలిపారని, భద్రతను పెంచాలని అధికారులను కోరారని సమాచారం.

## కేసీఆర్ చావును కోరుకుంటున్నాం

**ఆయన చస్తేనే రాష్టానికి పట్టిన పీడ విరగడవుతుంది**

**షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు**



**హైదరాబాద్/ గన్‌పార్క్, సెప్టెంబరు 8 : మీడియా టుడే**
మాజీ సీఎం కేసీఆర్ చస్తేనే రాష్ట్రానికి పట్టిన పీడ విరగడవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు మంగళవారం అసెంబ్లీ గేటు వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఇంటి వద్ద వెయ్యి డప్పులతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి పట్టిన పీడ కేసీఆర్ అని విమర్శించారు. శంకర్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఆయన వ్యాఖ్యలపై పలువురు మంత్రులు, అధికార పార్టీ నేతలు సైతం విస్మయం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అలా మాట్లాడకుండా ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. ఆ వ్యాఖ్యలు తమ పార్టీకి నష్టం చేస్తాయని పలువురు మంత్రులు తెలిపారు.

# అక్రమ అరెస్టులు కాదు ఆశాల సమస్యలు పరిష్కరించండి

**మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం - ఫిక్స్ డు వేతనం 18000 అమలు చేయాలి**

**- సిఐటియు జిల్లా కోశాధికారి పొదిలి రామయ్య.**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 8):** నాగర్ కర్నూల్ జిల్లాలో ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు కాదు ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కోశాధికారి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆశ వర్కర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మాట తప్పి అధికారశీలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ అక్రమ అరెస్టులతో కార్మికులను కార్మిక నాయకులను పోలీస్ స్టేషన్లకు తరలించి వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక నాయకులతో చర్చలు జరిపి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండున్నర సంవత్సరాల కాలంలో ఏ ఒక్క రోజు కూడా కార్మికుల నాయకులతో చర్చలు జరిపిన సందర్భం లేదని పైగా సమస్యలు పరిష్కరించాలని ప్రశ్నిస్తుంటే అక్రమ అరెస్టు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం తేడా లేదని అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం పోయిన తర్వాత ఇంకో మాట మాట్లాడుతూ మాట తప్పుతున్న పాలకులకు ప్రజా పోరాటాల ద్వారానే బుద్ధి చెబుతాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా శిరీష, పద్మ, జ్యోతి, శ్రీదేవిని, అరెస్టు చేయడం జరిగిందన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రధాన లక్ష్యం

**60 మంది లబ్ధిదారులకు రూ.35 లక్షల విలువైన జMRF చెక్కుల పంపిణీ**

**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ) , సెప్టెంబర్ 08:** ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జీ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో మంగళవారం 60 మంది లబ్ధిదారులకు రూ. 35 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందన్నారు. పేద ప్రజలు, ఆపదలో ఉన్న కుటుంబాలు, వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అవసరమైన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఒక కుటుంబం ఆపదలో ఉన్నప్పుడు ప్రభుత్వం వారి పక్కన నిలబడాలనే గొప్ప ఆలోచనతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ పథకాల విషయంలో ఇబ్బందులు ఎదురైనా, వైద్య సహాయం అవసరమైనా లేదా ఇతర ప్రజా సమస్యలు ఉన్నా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.



కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు-- ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేయాలని లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి అర్హమైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం వైపు వేగంగా ముందుకు సాగుతోందని, ఆ అభివృద్ధి ఫలాలు మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి చేరే వరకు విశ్రాంతి లేకుండా పనిచేద్దామని అన్నారు. ప్రజల ఆశీర్వాదాలతో, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో మహేశ్వరం నియోజకవర్గ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని లక్ష్మారెడ్డిని కోరారు

# మిర్యాలగూడలో దళిత సంఘాలు, కాంగ్రెస్ నాయకుల భారీ నిరసన ర్యాలీ




**మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 (మీడియా టుడే):** ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నత గౌరవప్రదమైన స్థానాల్లో ఒకటైన తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మిర్యాలగూడ పట్టణంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి భారత రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకొని మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ని అవమానించే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకత్వంలోని అహంకార ధోరణికి నిరసనగా కేటీఆర్, హరీష్ రావు, తాతా మధుసూదన్ల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ పాత్ర అత్యంత ప్రధానమైనది కానీ తెలంగాణలో మాత్రం ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రజాస్వావి ౦కంగా వ్యవహరిస్తోంది. ప్రజల కోసం మాట్లాడేసింది పోయి తమ స్వార్థ రాజకీయాల కోసం అసెంబ్లీ వేదికగా చేసుకునే ప్రయత్నం చేస్తుంది. సభకు వచ్చి ప్రజాస్వామ్య సమస్యలపై మాట్లాడడానికి బదులు సభ బయట అరాచకం చేస్తున్నారు. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాడు, ఎమ్మెల్యేలను ఫామ్ హౌస్ కి పిలిచి అసెంబ్లీలో అల్లరి చేయమని చెప్పి పంపించాడు. అసెంబ్లీలో ప్రతిపక్షం ప్రజా సమస్యలపై ఆరోగ్యకరమైన చర్చలో పాల్గొంటే మేము తప్పకుండా ఆహ్వానిస్తాం. ప్రభుత్వం కూడా సమాధానం ఇస్తుంది కానీ ముందస్తు వ్యూహంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలపై పిచ్చి రాతలు రాసుకొని వచ్చి అల్లరి సృష్టించే ప్రయత్నం చేశారు. నల్ల చుక్కాలపై ఇష్టానుసారంగా రాతలు రాసుకొని సభలోకి వస్తే అసెంబ్లీ గౌరవం పోతుందని దీనిపై స్పష్టమైన నిబంధనలు ఉన్నాయి. ఇదంతా తెలిసి కూడా ఉద్దేశపూర్వకంగా నల్ల చొక్కాలతో అసెంబ్లీకి వస్తామని భద్రతా సిబ్బంది నిలువరించే ప్రయత్నం చేశారు. కానీ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు భద్రతా సిబ్బందిపై దౌర్జన్యం చేశారు అనేకమంది పోలీసులపై దాడి చేశారు. కేటీఆర్ కౌశిక్ రెడ్డి నేరుగా పోలీసులపై చేయి చేసుకున్నట్టు మీడియాలో స్పష్టంగా కనిపిస్తుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ పై అత్యంత అనుచిత భాషను ఉపయోగించి దూషించారు. సభాపతిగా స్పీకర్ కి ప్రతి సభ్యులు గౌరవం ఇవ్వాల్సిందే స్పీకర్ చైర్మన్ గౌరవించకపోతే మొత్తం సభను అవమానించినట్టే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఉపయోగించిన భాష సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. ఇలాంటి భాషను వాడిన ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకోవాల్సిందే. ఆ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఎమ్మెల్సీ తాత మధు తీరుపై స్పందించాలి మీరు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందే. గతంలో కూడా బిఆర్ఎస్ సభ్యులు పలుసార్లు స్పీకర్ పట్ల ఇలాంటి అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారు. అయినా స్పీకర్ పెద్ద మనసుతో క్షమించారు కానీ ఈసారి మాత్రం తాతా మధు పై చర్యలు తీసుకోవాల్సిందే. బిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళిత వ్యతిరేక పార్టీని గతంలో డిప్యూటీ సీఎం పదవి నుంచి రాజయ్య అకారణంగా కేసీఆర్ తొలగించి అవమానించారు. ఆయనను ఎందుకు పదవి నుంచి తొలగించారో ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. గత షెషన్ లో బిఆర్ఎస్ సభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అత్యంత పరుష పదజాలంతో వ్యాఖ్యలు చేశారు. కడియం వైపు చూస్తూ చంపేస్తానని సైగలతో బెదిరించారు ఇప్పటికే ఆయన తీరుపై ఎథిక్స్ కమిటీ విచారణ జరుగుతుంది. ఇప్పుడు అదే పార్టీకి చెందిన ఎమ్మెల్సీ తాత మధు స్పీకర్ ని ఉద్దేశించి అత్యంత నీచంగా మాట్లాడారు దళిత వ్యతిరేక డిఎన్ఏ బిఆర్ఎస్ పార్టీలో ఉంది. ఇలాంటి వాళ్లను ఎంత మాత్రం ఉపేక్షించవద్దు కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా సభా గౌరవానికి భంగం వాటిల్లనివ్వమని సంకేతాలు ఫలంగా పంపినట్టు అవుతుందని ఈ సందర్భంగా స్పీకర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంటల కోసం నీళ్లు అడగడానికి వెళ్తే.. పోలీసులతో అరెస్టు చేయిస్తారా

**-ఇదేనా ఇందిరమ్మ రాజ్యం -ఇదేనా ప్రజా పాలన**

**నారాయణఖేడ్** . కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి రైతు వ్యతిరేక పాలనకు నిదర్శనం. నల్లవాగు ప్రాజెక్టు కింద సాగు చేస్తున్న రైతుల పంటలు నీరు అందక ఎండిపోతున్నాయి. కాలువల్లో పూడిక పేరుకుపోయి నీరు సక్రమంగా పారకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కళ్లముందే పంటలు ఎండిపోతుంటే రైతుల ఆవేదన వర్ణనాతీతంగా మారింది. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతులు నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆశ్రయించారు. రైతుల ఆవేదన తెలుసుకున్న భూపాల్ రెడ్డి గారు నిన్న నల్లవాగు ప్రాజెక్టు ఆయకట్టు పరిధిలోని పంట పొలాలను స్వయంగా పరిశీలించారు. రైతుల కష్టాలను కళ్లారా చూసి.. వారి పంటలను కాపాడేందుకు ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని కలిసి వినతిపత్రం అందజేసి, కాలువల్లో పూడికతీత పనులు చేపట్టి, పంటలకు వెంటనే నీరు అందించాలని కోరేందుకు బయలుదేరారు. కానీ.. రైతుల కోసం కలెక్టర్ను కలవడానికి వెళ్తున్న మాజీ ఎమ్మెల్యేను ప్రభుత్వం హౌస్ అరెస్ట్ చేసింది! ఇది ఎవరి కోసం భయపడుతున్న ప్రభుత్వం..? రైతుల పంటలకు నీళ్లు అడగడం నేరమా..? రైతుల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం నేరమా.. ఎండిపోతున్న పంటలను కాపాడాలని కోరడం నేరమా. రైతుల కోసం నిలబడిన నాయకుడిని అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం ఏం సాధించాలనుకుంటోంది. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.."ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి పాలన చేతకావడం లేదు.. నల్లవాగు నీటి సమస్యపై అవగాహన లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ని రోజులుగా కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకుండా, ఆయకట్టు కింద రైతుల పంటలు ఎండిపోతున్నా పట్టించుకోకుండా ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే వ్యవహరించడం దారుణం. రైతుల బాధలు తెలుసుకోకుండా, వారి పంటలను కాపాడేందుకు కనీస చర్యలు తీసుకోకుండారైతుల ఉసురు పోసుకుంటున్నారు." అని తీవ్రంగా విమర్శించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రజలు మిమ్మల్ని ఎన్నుకుంది రైతుల సమస్యలను పరిష్కరించడానికి..రైతుల గొంతుకను అణచివేయడానికి కాదు! కాలువల్లో పూడిక తీయడం చేతకాదా..? రైతుల పంటలకు నీళ్లు ఇవ్వడం చేతకాదా..? రైతుల వద్దకు వెళ్లి వారి సమస్యలు వినడం చేతకాదా..? చేతకాకపోతే కనీసం రైతుల కోసం పోరాడుతున్న భూపాల్ రెడ్డి గారిని అడ్డుకోవడం అయినా ఆపండి! రైతుల పంటలు ఎండిపోతుంటే నిద్రపోతున్న ప్రభుత్వం.. రైతుల కోసం ప్రశ్నించే నాయకుడిని మాత్రం హౌస్ అరెస్ట్ చేయడానికి



మాత్రం పోలీసులను పంపుతోంది. పంటలకు నీళ్లు ఇవ్వలేని ప్రభుత్వం.. ప్రశ్నించే నాయకుడిని మాత్రం నిర్బంధిస్తుందా..? ఇది ప్రజా పాలనకు నిదర్శనం కాదు.. ప్రజల గొంతు నొక్కే నిరంకుశ పాలనకు నిదర్శనం! రైతుల పంటలు కాపాడే వరకు.. నల్లవాగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టే వరకు.. ఆయకట్టు రైతులకు సాగునీరు అందే వరకు.. బిఆర్ఎస్ పోరాటం ఆగదు.. భూపాల్ రెడ్డి గారి పోరాటం ఆగదు! రైతుల కన్నీళ్లకు సమాధానం చెప్పాల్సిందే.. నల్లవాగు రైతులకు న్యాయం చేయాల్సిం దే! రైతుల కోసం పోరాడితే హౌస్ అరెస్ట్ చేస్తారా..? రైతుల గొంతు నొక్కితే.. ప్రజలే సమాధానం చెబుతారు!

## తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ TGHRC పాత కేసు రికార్డుల తొలగింపు ధ్వంసానికి సంబంధించి జారీ చేసిన ప్రజా నోటీసు

**పీ. శ్రీనివాస్ రావు PRO-cum-AO (FAC),**

**తెలంగాణ మానవ హక్కుల కమిషన్,హైదరాబాద్**






**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, సెప్టెంబర్ 08:** తెలంగాణ మానవ హక్కుల కమిషన్ (౦+౧=జ) కార్యదర్శి మరియు జజూా జారీ చేసిన ప్రజా నోటీసును ఇందుమూలంగా జతపరుస్తున్నాము. కమిషన్లో పూర్తయిన పాత/పరిష్కరిం చబడిన కేసు రికార్డుల తొలగి ంపు (ఔవవఎఱఅస్త్ర-శీబ్) ప్రక్రియ అనంతరం, మొత్తం 51,798 పాత/పరిష్కరించబడిన కేసు రికార్డులను ధ్వంసం చేయడం ప్రతిపాదించబడింది. వీటిలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన 16,730 రికార్డులు మరియు 12.08.2005 నుండి 20.03.2021 వరకు ఉన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన 35,068 రికార్డులు ఉన్నాయి. ఈ ప్రజా నోటీసు ద్వారా సంబంధిత వ్యక్తులు తమ అభ్యంతరాలు, హక్కు/దావాలు లేదా వివరణ/స్పష్టీకరణకు సంబంధించిన అభ్యర్థనలను నోటీసు ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోపు సమర్పించేందుకు అవకాశం కల్పించబడింది. అందువల్ల, ఈ నోటీసు ప్రజల హక్కులు మరియు ప్రయోజనాలకు సంబంధించిన ముఖ్యమైన అంశం కావడంతో, ప్రజా ప్రయోజనార్థం విస్తృత ప్రచారం అవసరం. కావున, జతపరచిన ప్రజా నోటీసును ప్రజలందరికీ సమాచారం అందేలా

## మహిళా ఎమ్మెల్యేకు జరిగిన అవమానాన్ని ఖండిస్తూ మహాధర్నా



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 8 న్యూస్ :** నిన్న తెలంగాణ అసెంబ్లీ వద్ద మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారితో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఈరోజు మహేశ్వరం నియోజకవర్గంలో మహాధర్నా నిర్వహించారు. ఈ మహాధర్నాలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, సబితా ఇంద్రారెడ్డికి జరిగిన అవమానం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. మహిళా ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం, పోలీసు అధికారులు గౌరవంగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. నిన్న జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "సబితమ్మకు జరిగిన అవమానం --- తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన అవమానం" అని నినదిస్తూ, మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజాప్రతినిధుల హక్కులను పరిరక్షించాలని మహాధర్నాలో డిమాండ్ చేశారు.

## శ్రావణమాసం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు



**బాలాపూర్(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 08 న్యూస్** శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్లోని శ్రీ అష్టలక్ష్మి దేవాలయంలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, +ఎవీజ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీమతి దేప సురేఖ భాస్కర్ రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం చిలుక ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్, పెద్దవూర సైదులు, రాజు, విప్లవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సబితా ఇంద్రారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం: కోటగిరి జంగయ్య**




**బాలాపూర్,(మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 08 న్యూస్** మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై పోలీసులు వ్యవహరించిన తీరును మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా బడంగ్‌పేట్ సర్కిల్ బీసీ సెల్ అధ్యక్షులు కోటగిరి జంగయ్య ఆధ్వర్యంలో నాదర్గుల్ నుంచి మహేశ్వరం మహా ధర్నాకు భారీగా తరలివెళ్లారు. తెలంగాణ అసెంబ్లీ వద్ద సబితా ఇంద్రారెడ్డికి జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మహా ధర్నాలో పాల్గొని నిరసన తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను, మహిళా ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులతో గౌరవంగా వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వం, పోలీసు అధికారులపై ఉందని కోటగిరి జంగయ్య అన్నారు. నిన్నటి ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "సబితమ్మకు జరిగిన అవమానం తెలంగాణ మహిళా సమాజానికి జరిగిన అవమానం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళాలోకానికి క్షమాపణ చెప్పాలి. మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి" అని కోటగిరి జంగయ్య కోరారు. ఈ కార్యక్రమంలో నాదర్గుల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ చారి, కొండ విజయకుమార్, దండు రమేష్ యాదవ్, శశిపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకూ గ్రామీణ తపాలా బీమా




మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 08

రూ.10 లక్షల వరకు ఆర్‌పీఎల్‌ఐ పాలసీకి అవకాశంసెప్టెంబర్ 9 నుంచి 11 వరకు ప్రత్యేక బీమా మేళ కల్వకుర్తి తపాలా జీవిత బీమా (ఆర్‌పీఎల్‌ఐ) ఇకపై పట్టణ ప్రజలకు కూడా అందుబాటులో ఉంటుందని వనపర్తి డివిజన్ సూపరింటెండెంట్ సంతోష్ నరహరి, ఏఎస్పీ హెచ్‌క్యూ సైదా నాయక్ తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పటివరకు ఆర్ పీ ఎల్ ఐ పథకం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మాత్రమే పరిమితమై ఉండేదని, తాజాగా పట్టణ ప్రాంతాల ప్రజలకు కూడా ఈ పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ నెల నుంచి పట్టణ ప్రజలు కూడా రూ.10 లక్షల వరకు ఆర్‌పీఎల్‌ఐ పాలసీ పొందే అవకాశం ఉందని తెలిపారు. తపాలా శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మూడు రోజుల పాటు ప్రత్యేక మేళాపట్టణ ప్రజలకు ఆర్‌పీఎల్‌ఐపై అవగాహన కల్పించడంతోపాటు పాలసీలు అందించేందుకు సెప్టెంబర్ 9 నుంచి 11వ తేదీ వరకు సబ్ పోస్టాఫీసులో ప్రత్యేక బీమా మేళా నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు మేళాకు హాజరై బీమా పాలసీ తీసుకోవచ్చని పేర్కొన్నారు.బీమాకు కావలసిన పత్రాలుఇవి తీసుకురావాలిబీమా పాలసీ తీసుకోవాలనుకునే వారు ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, నామినీ ఆధార్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ బుక్/పోస్టల్ సేవింగ్స్ బ్యాంక్ (పీఎస్‌బీ) జిరాక్స్ పుస్తకంతో మేళాకు రావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం కల్వకుర్తి సబ్ పోస్టుమాస్టర్ ఇస్లావత్ మోహన్‌ను అలాగే పోస్టల్ అసిస్టెంట్ ఎం శ్రీధర్ రావు సంప్రదించాలని అధికారులు తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రాజారెడ్డి**



**వరంగల్, సెప్టెంబర్ 8 (మీడియా టుడే)**

వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. బి. రాజా రెడ్డి అన్నారు. కీర్తినగర్ యు.పి.హెచ్.సి.లో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళ క్లినిక్‌ను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళ క్లినిక్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, సంబంధిత రికార్డులు రిజిస్టర్లను తనిఖీ చేశారు. క్లినిక్‌కు వచ్చిన మహిళా రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, స్క్రీనింగ్,ఆరోగ్య పరీక్షలపై వివరాలు తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మహిళలకు అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. స్క్రీనింగ్‌లో గుర్తించిన అనుమానిత కేసులకు తగిన విధంగా తదుపరి పరీక్షలు, చికిత్స, రిఫరల్ సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే ఆరోగ్య మహిళ క్లినిక్ లను ప్రతి మంగళ వారం నిర్ణీత సమయాల్లో తప్పనిసరిగా పనిచేసేలా చూడాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని డి ఎం ఎచ్ ఓ ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు.

## అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అవమానించడం దుర్మార్గం: నల్లమోతు భాస్కర్ రావు



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 8 (మీడియా టుడే):**

తెలంగాణ అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డితో పాటు శాసన మండలి సభ్యులను అవమానించేలా వ్యవహరించిన తీరును నిరసిస్తూ మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాలగూడ రెడ్డి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సమావేశమై అసెంబ్లీలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి సాగర్ రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రస్తావించేందుకు అసెంబ్లీకి వెళ్లిన మహిళా ప్రజా ప్రతినిధులను అవమానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. మహిళలను గౌరవిస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం, తన చర్యల ద్వారా మహిళా ప్రజా ప్రతినిధుల పట్ల తన వైఖరిని బయటపెట్టిందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు జరిగిన అవమానంపై ప్రభుత్వం వెంటనే స్పందించి క్షమాపణ చెప్పాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడే వరకు బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎండి ఇలియాస్ ఖాన్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, ఎండి మగ్దూం భాష, చౌగని బిక్షం గౌడ్, ఎండి.మాజిద్, మాలావాత్ రవీందర్ నాయక్, పోకల రాజు, విక్టర్, గుడిసె దుర్గ ప్రసాద్, పిసికే ప్రసాద్, జిడిఆర్ జాని, భీమ్లా నాయక్, రాబర్ట్, మారుతి వెంకట్ రెడ్డి, పెండ్యాల పద్మావతి, ధూళిపాల కళావతి, కుర్ర చైతన్య, సహనాజ్ బేగం, రూక్షాన, పెరుమాళ్ళ ధనమ్మ, చిత్ర ఉమా, కోదాటి రమ, బాణావత లలితా నాయక్, దీపిక, గుడిశ జానకమ్మ, సందేశ్ రజిని, లావుడి అరుణ, జలపాల సునీత, ఆంగోతు హాతిరాం నాయక్, బారెడ్డి అశోక్ రెడ్డి, జెరిపోతుల రాములు గౌడ్, ధనావత వెంకటేశ్వర్లు నాయక్, కట్ట మల్లేష్ గౌడ్, సైదా నాయక్, రమేష్ నాయక్, మండల్ సైదాచారి, ఎర్రమళ్ళ దినేష్, సిరసనగండ్ల ఈశ్వర చారి, ఎలుగుబెల్లి నాగరాజు, వినోద్ నాయక్, కొండారపు నాగేశ్వరరావు, దైవ సత్యం, దైద వెంకటేష్, ఎండి.గయాస్, మరి అంజిబాబు, భూక్య రాంబాబు, మాలి రేణుక, బంటు కాత్యాయని, గంటా శ్రావణ్ రెడ్డి, బెడదూరి శ్రీనివాస్ రెడ్డి, బంటు నాగయ్య, శంకర్ నాయక్, చలికంటి యాదగిరి, కొర్ర చిన్న నాయక్, నూనె మమత మంగ నాయక్, బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వార్డు ఇన్‌చార్జ్‌లు, నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ శాసనసభ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఖండిస్తూ శంషాబాద్‌లో భారీ నిరసన

**తాతా మధు వెంటనే క్షమాపణ చెప్పాలి**

**. సస్పెండ్ చేయాలి: కాంగ్రెస్ నాయకుల డిమాండ్**



**బాలాపూర్ (మీడియాటుడే ప్రతినిధి ), సెప్టెంబర్ 8:**

తెలంగాణ శాసనసభ గౌరవాన్ని, స్పీకర్ పదవి ప్రతిష్ఠను కించపరిచే విధంగా బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ శంషాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చల్లా నరసింహారెడ్డి గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ నిరసనలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొండకళ్ల నాగేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు వెంటనే క్షమాపణ చెప్పాలని, ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.శాసనసభ స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సానం శ్రీనివాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ జల్పల్లి నరేందర్, సీనియర్ నాయకులు గుర్రం రణధీర్ రెడ్డి, సులోచన, మాజీ మండల అధ్యక్షులు, నర్ఖూడ గ్రామ సర్పంచ్ శేఖర్ యాదవ్, మాజీ మున్సిపల్ అధ్యక్షులు సంజయ్ యాదవ్, బీ–బ్లాక్ అధ్యక్షులు ఖలీద్, మండల అధ్యక్షులు మహేందర్, మున్సిపల్ అధ్యక్షులు బొబ్బిలి శేఖర్, డివిజన్ అధ్యక్షులు సామ ఇంద్రపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హర్మిందర్ సింగ్, మంగళారం గోవర్ధన్ రెడ్డి, ధనంజయ్, జిల్లా ఉపాధ్యక్షులు సాయినికేశ్, ప్రధాన కార్యదర్శులు విఘ్నేష్ కట్కూరి, పృథ్వీ గౌడ్, గోపాలకృష్ణ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.అలాగే రాజేంద్రనగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చందు యాదవ్, కొత్వాల్‌గూడ డివిజన్ అధ్యక్షులు కిరణ్, శంషాబాద్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, కస్తూరి శ్రవణ్, చీూఖ× నాయకులు వర్ధన్, అభిషేక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యవర్గ కమిటీ సభ్యులు, అసెంబ్లీ కార్యవర్గ కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, మండల కార్యవర్గ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్, చీూఖ× నాయకులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# సాంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సానిటరీ ప్యాడ్స్ పంపిణీ కార్యక్రమం

**సర్వైకల్ క్యాన్సర్ ని నివారించడం కోసం ఎటువంటి ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా**

**14 సంవత్సరాలు పైబడిన బాలికల ఆరోగ్య దృష్ట్యా చేపట్టినటువంటి మహత్తర కార్యక్రమం**




**చిలుకూరు:– సెప్టెంబర్ 8 (మీడియా టుడే)**

చిలుకూరు మండలంలోని రామాపురం గ్రామంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాలు పైబడిన విద్యార్థినీలకు నెలవారి రుతు క్రమంలో వచ్చే మార్పు మరియు ఇబ్బందిపై అవగాహన కల్పిస్తూ ఎటువంటి ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా సర్వైకల్ క్యాన్సర్ అనే ముప్పు తప్పించుకోవడం కోసం ఏ విధంగా వ్యక్తిగత చర్య తీసుకోవాలని దానిపై ఉపాధ్యాయులతో, కళాకారులతో, పెద్దలతో, మహిళలతో ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా వివరించి రుతుక్రమ ఆ ఐదు రోజుల కాలం లో పోయేటటువంటి శక్తిని మరియు రక్తాన్ని తిరిగి ఏ విధంగా పొందుకోవాలని అంశాల గురించి మంచి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది . ఈ సాంగ్ ఫౌండేషన్ వారి యొక్క సపోర్ట్ మరియు అవేర్నెస్ కల్పిస్తూ న్యూట్రిషన్ ఏ విధంగా తీసుకోవాలి బలహీనమైన వారు తిరిగి మరల ఎలా గ్రోత్ ఇవ్వాలి అనే అంశాల గురించి వివరించడం జరిగింది చిలుకూరు మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్నటువంటి హైస్కూలలో ఈ యొక్క సానిటరీ ప్యాడ్లు ఇవ్వడం కోసం సాంగ్ ఫౌండేషన్ నిర్ణయం తీసుకుంది ఇదే కాకుండా ఏదైనా సమయంలో తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఇస్తామని ఇట్టి కార్యక్రమంలో వివరించడం జరిగింది. సాంగ్ ఫౌండేషన్ ని రామపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి అయిన గచ్చిబౌలి సిఐ పాయిలి నరేష్ మిత్ర బృందం అయినటువంటి షేక్ రఫీ, అమరగాని రాజేష్, పాయిని నవీన్, బాలు, వీర బ్రహ్మ చారి, తాడేపల్లి లిం౦య్య, తిపిరిశెట్టి వినయ్, తిపిరిశెట్టి ఈశ్వర్, అమరగాని రంజిత్, వీరితో పాటుగా రామపురం గ్రామ పెద్దలు అయినటు వంటి గ్రామ సర్పంచ్ వేముల సతీష్ కుమార్ చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, పాయిలి వెంకట్ నారాయణ, పాయిలి జయరా మయ్య, షేక్ పాషా మియా, వేముల వెంకటేష్ వేముల అశోక్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్జి శివకుమారి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వలిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో “విబి - జి రామ్ జి “ పై గ్రామ సభలో ఎంపీడీవో : జలంధర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామంలో మంగళవారం రోజు “విబి జి రామ్ జీ” అజెండాతో గ్రామ సభ నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామపంచాయతీ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ గ్రామ సభకు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాయక్, ఏపీవో పరశు రాములు, అసిస్టెంట్ ఇంజనీర్ హౌసింగ్ కిరణ్, ఈసీ, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ రసూల్, వార్డు సభ్యులు, , టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు హాజరయ్యారు. గ్రామ సభ ద్వారా గ్రామ ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు, గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం కలుగుతుందని అధికారులు తెలిపారు.గ్రామ సభలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులను ప్రజల సూచనలు, అవసరాలకు అనుగుణంగా గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని అధికారులు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజలు అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అనంతరం వలిగొండ మండల తహశీల్దార్ దశరథ నాయక్ గ్రామ సభలో పాల్గొని ూ×= (Special Intensive Revision) ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ూ×= ప్రక్రియకు సంబంధించిన విధి విధానాలు, ప్రయోజనాలు, ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు .అదేవిధంగా ూ×= కు సంబంధించి ప్రజల్లో ఉన్న పలు అపోహలు, వాస్తవాలను స్పష్టంగా వివరించి, ప్రక్రియపై ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామా, ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే వాటిని సరి చేసుకునేందుకు తమకు కేటాయించిన దీూా (బూత్ లెవల్ అధికారి)ను సంప్రదించి అవసరమైన సవరణలు చేయించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునేందుకు ఓటరు జాబితాలో తన పేరు, వివరాలు సరిగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని అధికారులు తెలిపారు. ప్రజలు చురుకుగా పాల్గొని గ్రామ సభలను విజయవంతం చేయడం ద్వారా గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, నాయకులు గ్రామ పంచాయతీ కార్యదర్శి రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026 గడువు పొడిగింపు - అక్టోబర్ 7 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ

**ములుగు జిల్లా సెప్టెంబర్08(మీడియా టుడే)**

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --2026) కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను సవరించినట్లు జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు మరింత అవకాశం కల్పించేందుకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు వెల్లడించారు.అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణలు, చిరునామా మార్పు వంటి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలనికోరారు.సవరించినషెడ్యూల్‌క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ 17ఆగస్టు -- 7 అక్టోబర్ నోటీసుల దశ, విచారణలు, క్లెయిమ్స్ – అభ్యంతరాల పరిష్కారం17 ఆగస్టు -- 5 నవంబర్ తుది ఓటరు జాబితా ప్రచురణ 9నవంబర్‌జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (జు=ాలు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ూజు=ాలు), సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు (దీూాలు) సవరించిన షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్–2026 కార్యక్రమ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.



# రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం

**శాస్త్రీయ అధ్యయనాలు, భద్రతా ప్రమాణాల సమగ్ర పరిశీలన అనంతరమే నిర్ణయం.**

**జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.**



**ములుగు జిల్లా సెప్టెంబర్08 (మీడియా టుడే)**

యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాలంపేట ప్రత్యేక అభివృద్ధి ప్రాధికార సంస్థ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటాపూర్ మండల పరిధిలో చేపడుతున్న ఓపెన్‌కాస్ట్ మైనింగ్ పనుల వల్ల కాకతీయ రుద్రేశ్వర రామప్ప దేవాలయానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ఏర్పాటుకు నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం మంజూరు అంశాలపై కమిటీ సభ్యులతో సమగ్రంగా చర్చించారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌కు సంబంధించిన అంశాలపై ఆయా శాఖల అధికారులు తమ పరిధిలోని అభిప్రాయాలను వెల్లడించారు. రామప్ప దేవాలయ పరిరక్షణ, పర్యావరణం, శాస్త్రీయ అధ్యయనాలు, నిరంతర పర్యవేక్షణతోపాటు సంబంధిత నిబంధనలు, భద్రతా ప్రమాణాల పై విస్తృతంగా చర్చించారు. సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేశామని, అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా, సింగరేణి భూపాలపల్లి జీఎం రాజేశ్వర్‌రెడ్డి, ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ జీఎం జి. దేవేందర్, పర్యావరణ విభాగం జీఎం పి. సైదులు, ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కులశ్రేష్ఠ, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ఆర్. సునీత, పురావస్తు శాఖ సహాయ సంచాలకురాలు బి. గంగాదేవి, భారత పురావస్తు సర్వేక్షణ శాఖ సీనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్లు అజిత్ ఎం.ఎస్., వంశీకృష్ణ జ్యోతి, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధులు జె. శ్రీధర్‌రావు, ఆచార్య ఎం.పాండురంగారావు, పాలంపేట సర్పంచ్ సీహెచ్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి కె. వెంకయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి రజని, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం. శివాజీ, ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ, వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, ఎం పి డి ఓ రాజు, సంబంధిత అధికారులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం,సెప్టెంబర్ 9, 2026

# బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**సెప్టెంబర్ 16న కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర,16,17,18 తేదీలలో నిరసన దీక్షలను జయప్రదం చేయండి**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం పరిధిలోని బస్వాపురం ప్రాజెక్టు (నృసింహసాగర్ రిజర్వాయర్) నిర్మాణంలో భూములు కోల్పోయిన పేద రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి. ఈనెల16వ తేదీన బస్వాపురం గ్రామం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహిస్తున్న " పాదయాత్ర " ను 16, 17, 18 తేదీలలో కలెక్టరేట్ ముందు " నిరసన దీక్షలను " జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. మంగళవారం భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో భూ నిర్వాసితుల సమావేశం నరాల చంద్రయ్య అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టులో గ్రామానికి చెందిన 96 మంది పేద రైతులు సర్వే నెం. 229 లోని 110 ఎకరాల 24 గుంటల ప్రభుత్వ భూమిని నమ్ముకుని చాలా సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల వీరంతా తమ జీవనాధారమైన భూములను కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. భూములు కోల్పోయిన పేద రైతులకు నష్టపరిహారం చెల్లించాలని చాలా కాలం నుండి నిర్వాసితులు ఆందోళన చేస్తున్న అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అధికారులు, ప్రభుత్వం చూపిస్తున్న ఈ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ నిర్వహిస్తున్న పాదయాత్రలో, నిరసన దీక్షలో అన్ని వర్గాల ప్రజలు మద్దతుగా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. అనంతరం 15 మందితో భూ నిర్వాసితుల కమిటిని ఎన్నుకోవడం జరిగింది. కన్వీనర్లుగా ఉడుత విష్ణు, మచ్చ వెంకట్ నర్సయ్య, కొ- కన్వీనర్లుగా మద్యపురం బాల్ నర్సింహ,నరాల చంద్రయ్య,మచ్చ భాస్కర్, ముసునూరు చంద్రశేఖర్, మోత్కుపల్లి యాదగిరి,కావడి మహేష్,తూముకుంట బాలరాజు,మచ్చ వెంకటేష్, ఉడుత క్రాంతి,నరాల మల్లేష్, ముదిగొండ జమ్ములు,ఉడుత కొండల్,తుమ్మల నర్సింహ లను ఏకగ్రీవంగ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్ తోపాటు నిర్వాసిత రైతులు పాల్గొన్నారు.

# మీలు అడిగితే అక్రమ అరెస్టులా

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

వనపర్తి జిల్లా **మీడియా టుడే ప్రతినిధి**
**రమేష్ రెడ్డి సెప్టెంబర్ 8**

హిళా ఎమ్మెల్యేలను అవమానించిన రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలి.క్రమంగా అరెస్టు చేసిన ఎం.ఎల్. సిలను భేషరతుగా విడుదల చేయాలఅసెంబ్లీ సాక్షిగా నిన్న బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ అని ప్రజాస్వామ్యంలో చీకటిరోజు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగార అక్రమంగా అరెస్టు చేసిన ఎం.ఎల్. సిలు తాత మధు ,నవీన్ రెడ్డి లను బేషరతుగా విడుదల చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి మహిళల చేత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడాలని మహిళల చేత వినతి పత్రం సమర్పించార ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీలు,13డిక్లరేషన్లు,420హామీలు 100రో జులలో అమలు చేస్తామని మాట తప్పినందుకు నల్ల దుస్తులతో నిరసన వ్యక్తం చేయడానికి అసెంబ్లీకి వెళు తున్న ఎమ్మెల్యేలపై,మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి గార్లపై దాడి చేసి గాయపరచడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని దుయ్యబ ట్టారు. రాజ్యాంగం పుస్తానికాన్ని చేతపట్టుకొని రాహుల్ గాంధీ,ప్రియాంకా గాంధీ పార్లమెంట్లో నిరసన తెలియజేయవచ్చు కానీ మేము చేస్తే తప్పా అని నిలదీశారు. ఎమ్మెల్యేలను సభలోకి రానీయకుండా అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు .ప్రతిపక్షం సభలో ప్రభుత్వ బండారం బయట పెడుతుందని జడిసి సభ బయటనే అడ్డుకోవడం ఈ ప్రభుత్వానికి చెల్లిందని అన్నారు మహిళా ఎమ్మెల్యేలను,రెండు సార్లు మంత్రులుగా చేసిన అనుభవం ఉన్నా అవమానించిన తీరు దుశ్శాసన పర్వాన్ని తలపిస్తోందని వెంటనే రేవంత్ ప్రభుత్వం మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇంతియాజ్ ఇసాక్ మాట్లాడుతూ. నిత్యం



మహిళా పక్షపాతి అని చెప్పుకునే రేవంత్ మహిళల ఉసురు తగిలి పతనం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజల నుండి నిరసన వస్తున్న నిరసనలు తట్టుకోలేక రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్య ఖూనికి పాల్పడుతున్నారని మండిపడ్డార క్షమాపణ చెప్పే వరకు ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# బసంతాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతపురం గ్రామాన్ని మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. బసంతాపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు కింద చేస్తున్నటువంటి సర్వే కార్యక్రమాన్ని సందర్శించి సర్వే చేసే విధానాన్ని తెలుసుకోవడం జరిగింది.అలాగే గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ని సందర్శించి అంగన్వాడి సెంటర్ విద్యార్థులతో మరియు స్కూలు విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలు ఎలా ఉన్నాయని తెలుసుకొని టీచర్లను అభినందించడం జరిగింది.తర్వాత గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థకు మరియు అంగన్వాడీ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. బసంతాపురం గ్రామ ప్రజలు గ్రామంలో రేషన్ దుకాణం లేనందున పక్క గ్రామమైన కాల్వపల్లికి వెళ్లి తెచ్చుకుంటూ ఇబ్బందులు గురవుతున్నారని సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి తెలియజేయడంతో గ్రామానికి రేషన్ దుకాణం మంజూరు చేయాలని సంబంధిత అధికారితో మాట్లాడి హామీ ఇవ్వడం జరిగింది.తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలు సక్రమంగా జరుగుతూ ఉన్నాయని తెలుసుకున్నాను మరియు సర్వేలో భాగంగా రైతులు అధికారులకు సహకరిస్తున్న విధానం చాలా బాగుంది. ఏలాంటి ఆటంకం లేకుండా సర్వే జరుగుతుందని భావిస్తున్నాను అని మరియు రాజాపేట మండలంలో చిన్న గ్రామమైన బసంతాపురం చాలా ఆదర్శంగా కనిపిస్తుంది. అలాగే మీరు ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయాలి అని సర్పంచ్ ని అభినందించడం జరిగింది. మరియు గ్రామంలోని యువకులు మెండు భాస్కర్ రెడ్డిని మరియు మెండు ఉపేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బసంతాపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్ మరియు వార్డు మెంబర్లు మెండు ఉపేందర్ రెడ్డి, వడ్లకొండ మాధవి, గంధ మల్ల కవిత, వడ్లకొండ రాములమ్మ, ములకలపల్లి రమేష్ మరియు గ్రామ పెద్దలు మెండు మధుసూదన్ రెడ్డి, మెండు మహేందర్రెడ్డి,మెండు చిన్నా నరసింహారెడ్డి, మెండు సాయికుమార్ రెడ్డి, గంధమల్ల బాలకృష్ణ గౌడ్, గుల్లపల్లి వినయ్ గౌడ్, వడ్లకొండ మహేష్ బాబు, వివో మెండు పల్లవి,తదితరులు పాల్గొనడం జరిగింది.

## జిల్లాలో మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి

# పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**







**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి**
**రమేష్ రెడ్డి సెప్టెంబర్ 8**

సెప్టెంబర్ 14వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన గోడ పోస్టర్ను, విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మట్టి వినాయక విగ్రహాలు పర్యావరణహితమైనవని, నీటిలో త్వరగా కరిగిపోవడం వల్ల జల కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసిన విగ్రహాల వల్ల నీటి వనరులు కలుషితమయ్యే అవకాశం ఉందని, అందువల్ల ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను వినియోగించేందుకు ముందుకు రావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం ద్వారా 2,000 మట్టి వినాయక విగ్రహాలను త్వరలో పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి, వినాయక చవితి వేడుకలను పర్యావరణహితంగా నిర్వహిం చాలని సూచించారు.బాల్య వివాహాల నిర్మూలనకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి బలవంతపు వివాహాల నిర్మూలనకు సంబంధించి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (ఎన్జీఓ) మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించి వాల్ పోస్టర్ను కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆవిష్కరించారు.బాల్య వివాహాలను అరికట్టేందుకు అధికారులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలని, బాల్య వివాహాల వల్ల కలిగే సామాజిక, ఆరోగ్యపరమైన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బాలల హక్కులను కాపాడుతూ, బాలికలకు విద్య, భద్రత, సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్త, నోడల్ అధికారి అనిల్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్, కార్మిక శాఖ అధికారి రవి, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ నివాసంపై దాడికి పిలుపునిచ్చిన వారిని వదిలేసి రక్షణగా వెళ్తున్న మమ్మల్ని అడ్డుకోవడం దుర్మార్గం

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** కేసీఆర్ నివాసంపై దాడికి పిలుపునిచ్చిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు అడ్డుకోకపోవడంపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కి రక్షణగా, ప్రజాస్వామ్య పద్ధతిలో వెళ్తున్న తమను పోలీసులు అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు. అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయం ఉండకూడదని అన్నారు.అరెస్టులు, నిర్బంధాలతో ప్రజల గొంతును, ప్రతిపక్ష పోరాటాన్ని అణచివేయలేరని స్పష్టం చేశారు. చట్టం అందరికీ సమానంగా వర్తించేలా చర్యలు తీసుకోవాలని బూడిద బిక్షమయ్య గౌడ్ డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు మోటె శేఖర్ ముందస్తుగా హౌస్ అరెస్ట్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగ నాయకులు మోటె శేఖర్ కురుమ ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు ఏ ఒక్క శాఖకు సరైన న్యాయం చేయకుండా రేవంత్ రెడ్డి సర్కార్ నేటికీ 1000 రోజులు కావడంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సమరవేది కార్యక్రమాలు ప్రతి గ్రామ గ్రామాన మండల స్థాయిలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్నారు. కాబట్టి మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన కార్యక్రమాలను ముందస్తుగా అడ్డుకునే పనిలో పనిగా భాగంగా ఈ ముందస్తు అరెస్టు మోటే శేఖర్ కురుమని చేయడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర దివ్యాశీగుల విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ గోలి ప్రభాకర్ కి సన్మానం



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** బీజేపీ సూర్యాపేట జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఉదయం హైదరాబాద్ లోని గోలి ప్రభాకర్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఏనుగు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ఉమ్మడి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నుండి రాష్ట్ర కార్యదర్శిగా మరియు బీజేపీ ప్రస్తుత తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిగా పని చేసి 2009 లో బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి మూడవ స్థానంలో నిలిచారు.పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ దివ్యాశీగుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.భవిష్యత్లో ప్రభాకర్ కి ఇంకా ఉన్నత పదవులు లభించాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో నాగం సత్తిరెడ్డి, బీమిడి తిరుమల రెడ్డి, మోత్కూర్ మండల అధ్యక్షులు గూదే మధుసూదన్ యాదవ్, పాండురంగ చారి, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## తవిటి నరహరి పార్థివ దేహానికి కాంగ్రెస్ నాయకుల ప్రగాఢ సానుభూతి



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తవిటి నరహరి ప్రమాదవశాత్తు గుండెపోటుతో మృతి చెందడం అత్యంత విషాదకరం.వారి ఆకస్మిక మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జెన్నాయి కోడె నగేష్,బీసీ సెల్ మండల అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరే మల్లేష్, మత్స్య పరిశ్రమ శాఖ మండల అధ్యక్షులు ఎద్దు వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ డైరెక్టర్ పోతగాని మల్లేశం , బీసీ సెల్ అధ్యక్షులు ఉగ్గె నరేష్, టౌన్ ప్రధాన కార్యదర్శులు రంగ స్వామి, ఎలగందుల శ్రీను, తవిటి లక్ష్మి- వెంకన్న,9 వ వార్డు మెంబర్ తవిటీ శైలజ -రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు రాజు, ప్రధాన కార్యదర్శి సూరారం శ్రీకాంత్, రామలింగేశ్వర స్వామి డైరెక్టర్ తవిటి వెంకన్న,నేతాజీ యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ, నాయకులు తవిటి నాగరాజు, మజ్జిగ రవీందర్, మామిడి అనిల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాచమల్ల ప్రసాద్, బిఎల్ఎ తవిటి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యాస మురళీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కొంగరి విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గుండెగాని కిరణ్, కార్యదర్శులు ఎలిమినేటి రాజు,ఎలిమినేటి మహేష్, ఎన్ఎస్యూఐ ఉపాధ్యక్షులు కందడి మధు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షోభంలోకి రాష్ట్రాన్ని నెట్టిన అసమర్ధ రేవంత్ ప్రభుత్వం

**రేవంత్ ప్రభుత్వం పతనం కావడం తథ్యం - కె.సి.ఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం**

**మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 8**

రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూర్తి హామీలను నమ్మి మార్పు కోరుకొని ప్రజలు నేడు హరిగోస పడుతున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈరోజు వారి స్వగృహంలో జరిగిన పత్రికా సమావేశంలో రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఇంతియాజ్ ఇసాక్ తో కలసి మాట్లాడారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ 6గ్యారంటీలు 13డిక్లరేషన్లు 420హామీలు 100రోజులలో ఇస్తామని 1000రోజులైనా అమలు చేయలేకపోవడం వల్ల బి.ఆర్.ఎస్ పార్టీ ఇచ్చిన 8రోజుల నిరసన కార్యక్రమాలలో లక్షలాదిగా ప్రజలు రోడ్ల మీదికి వచ్చి ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేశారని అన్నారు. ముఖ్యాంశాలు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి కార్డులు ముద్రించి హామీలు ఇచ్చి మోసం చేసింది.100రోజులలో 6గ్యారంటీలు, 13డిక్లరేషన్లు,420హామీలు 1000రోజులు అయిన పూర్తి కాలేదు.8రోజుల నిరసన కార్యక్రమాలు ప్రభుత్వాన్ని చీల్చి చెండాదింది.సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు.ప్రతిపక్ష పాత్ర సమర్ధవంతంగా పోషించడం జరిగింది.సంపూర్ణమైన క్యాబినెట్ లేని ప్రభుత్వంగా చరిత్రలో నిలిచింది.కీలకమైన శాఖల పాలనా విఫలం.పాలిటెక్నిక్ 97జి.ఓ ఎత్తివేయాలి.విద్యాశాఖ ఘోరంగా విఫలం.గురుకులాలలో విద్యార్థులు ఆత్మహత్యలు. ఆకౌనూరి.మురళి కమిషన్ ఏమైంది.మురళి నివేదిక బుట్ట దాఖలు.నివేదిక అమలు చేయలేని సమర్ధ ప్రభుత్వం.హోమ్,మునిసిపల్,విద్యా,శాఖలలో దగ్గర పెట్టుకొని విపరీతమైన అవినీతి.అంతర్గత కుమ్ములాటలతో అభివృద్ధి పాతాళం లోకి పోయింది.హామీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.రైతుల సంక్షేమం గాలికి వదిలేశారు.ఒక్క యూరియా బస్తా కోసం ఎదురుచూపులు, రోడ్లపై పడిగాపులు.యూరియా యాప్ ద్వారా రైతుల నోట్లో మట్టి.పెంచుతామన్న రైతు బంధుకు దిక్కులేదు.రైతు భీమాకు మంగళం.కె.సి.ఆర్ సంక్షేమ పథకాలకు మంగళం.సాగు నీటి వాటాలు కాపాడుకోవడరో విఫలం. కె.ఎల్. ఐ ద్వారా మూడు పంపులలో ఒక్కటి మాత్రమే నడుస్తుంది.సాగు,తాగు నీటికి కటకట.జూరాల వరద నీళు ఆంధ్రా పాలు జేసింది.శ్రీశైలంలో సమృద్ధిగా నీళ్లు ఉన్నా పాలమూరు రంగారెడ్డి రిజర్వాయర్లు నింపే సామర్థ్యం లేదు.నార్లపూర్, ఎదుల, వట్టెం రిజర్వాయర్లు వాడుకోలేని దుస్థితి.తులం బంగారంపై మహేష్ గౌడ్ దాటవేత ధోరణి.కె.సి.ఆర్ వచ్చే నాటికి విద్యుత్తు సామర్థ్యం కేవలం 7వేల మెగావాట్లు 25వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసాము.సబ్ స్టేషన్ల దగ్గర రైతులు ధర్నా మీ అసమర్ధత.కరెంట్,సాగునీటి వ్యవస్థను కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలోకి నెట్టివేసింది.రాష్ట్రాన్ని సంక్షోభంలో నెట్టిన అసమర్ధ రేవంత్ ప్రభుత్వం. కె.సి.ఆర్ గారిని తూలనాడడమే రేవంత్ రెడ్డి ప్రధాన ఎజెండా.మీ పతనం తర్వాతనే కె.సి.ఆర్ సభలో అడుగు పెడతాడు.మా అభివృద్ధికి ప్రారంభోత్సవాలు.రేవంత్ లక్కీ భాస్కర్ ప్రజల దురదృష్టం.ప్రజలు మోసపోయి మార్పుకు నాంది పలికారు.ప్రజల ఆందోళనలు,ఆక్రోశం మా నిరసనల ద్వారా ప్రస్ఫుటించింది. ఈ సమావేశంలో ఇంతియాజ్ ఇసాక్ గట్టు యాదవ్,బి.లక్ష్మయ్య,వాకిటి.శ్రీధర్, పలుస.రమేష్గౌడ్, గంధం.పరంజ్యోతి,తదితరులు ఉన్నారు.

# ప్రతికంఠం కిష్ణమరాజు శతజయంతి:1926-2026

**అవినీతికి తావులేని పోలీస్, ఆత్మీయతకు నిలువెత్తు రూపం**





**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:**

తెలుగు నేలపై నిజాయితీకి, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన పోలీస్ అధికారి ప్రతికంఠం కిష్ణమరాజు. వారి శత జయంతి (1926–2026) ఈ సంవత్సరం జరుపుకోవడం మనందరికీ గర్వకారణం.జననం, బాల్యం, విద్యాభ్యాసం: పూర్వపు వరంగల్ జిల్లా, కోడూరు గ్రామం వీరి జన్మస్థలం. తల్లి రాధమ్మ, తండ్రి సోమరాజులకు జన్మించారు. ఐదుగురు అన్నదమ్ములు, ముగ్గురు చెల్లెళ్లతో కూడిన పెద్ద కుటుంబంలో ఒక అన్న, ముగ్గురు తమ్ముళ్లు వీరికి ఉన్నారు. ఆ రోజుల్లోనే విద్యను అభ్యసించడానికి జనగాం వెళ్లి, ఆ ప్రాంతంలోనే ప్రాథమిక విద్య పూర్తిచేసారు. హన్మకొండలో పదవ తరగతి ఇంటర్మీడియట్ పూర్తిచేసారు. మొదటి పట్టభద్రునిగా ఉస్మానియాలో డిగ్రీ పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. చదువు పట్ల వారికున్న తపన, ఆ రోజుల్లో డిగ్రీ పూర్తి చేయడం అనేది వారి పట్టుదలకు నిదర్శనం. తర్వాత న్యాయ శాస్త్రంలో పట్టా పొందారు.పోలీస్ శాఖలో చెరగని ముద్ర:ఉద్యోగ జీవితంలో 1960 లో సబ్ ఇన్స్పెక్టర్ గా ప్రారంభించి పూర్వపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వివిధ హోదాల్లో పనిచేసి, చివరకు అడిషనల్ ఎస్పీగా పదవీ విరమణ చేశారు. హైదరాబాద్ మూసారాంబాగ్ లో సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన కాలంలో ప్రజల నోటిలో "సర్కిల్ సాబ్"గా సుప్రసిద్ధులయ్యారు.ఆ కాలంలో పోలీస్ అంటేనే భయం. కానీ కిష్ణమరాజు దగ్గరకు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉండేది. తన సర్వీస్ మొత్తం అవినీతికి ఏమాత్రం తావివ్వకుండా, నిజాయితీకి కట్టుబడి పనిచేశారు. లాఠీ కంటే మాటకే విలువ ఇచ్చే అధికారిగా,పెద్దలను గౌరవిస్తూ, చిన్నలను ఆదరిస్తూ అందరి మన్ననలు పొందారు. వీరు సర్వీస్ లో ఎన్నో క్లిష్టమైన కేసులకు పరిష్కారం చూపారు.వీరి పేరు పోలీసు శాఖలో రాష్ట్రపతి మెడల్ కు రికమెండ్ చేసారు.పదవి విరమణ తర్వాత న్యాయవాది గా హైకోర్టులో ప్రాక్టీస్ చేసారు. వీరు ఆచార్య బిరుదరాజు రామరాజు సమకాలికుడు దగ్గరి బంధువు బాల్య స్నేహితులు. కుటుంబానికి పెద్ద దిక్కు, సమాజానికి మార్గదర్శి:ఉద్యోగరీత్యా హైదరాబాద్ లో స్థిరపడిన తర్వాత కూడా తన మూలాలను మర్చిపోలేదు. తన కుటుంబ సభ్యులనే కాక, స్నేహితుల పిల్లలను సైతం చేరదీసి, వారికి ఆశ్రయం ఇచ్చి, చదువులు చెప్పించి, వారి జీవితాల్లో వెలుగు నింపారు. ఆయన ఇల్లు ఒక కుటుంబానికి ఆలయం, ఎందరికో ఆశ్రయం.సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు. తన స్వగ్రామం కోడూరు అభివృద్ధి కోసం, విద్య కోసం తన వంతు సహాయం అందిస్తూ ఉండేవారు.శత జయంతి నివాళి: 1926 లో ప్రారంభమైన ఆ జీవన ప్రయాణం, ఒక వ్యక్తి జీవితం ఎలా ఉండాలో, ఒక అధికారి ఎలా నడుచుకోవాలో, ఒక పెద్ద ఎలా ఆదుకోవాలో నేటి తరానికి సజీవ పాఠం. కిష్ణమరాజు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారు నాటిన నిజాయితీ, ఆత్మీయత, సేవా భావం అనే విత్తనాలు నేడు మన కుటుంబంలో వృక్షాలై ఉన్నాయి. ఈ శత జయంతి సందర్భంగా ఆ మహనీయునికి మనసారా నివాళులర్పిస్తూ, వారి ఆశయాలను కొనసాగించడమే మనం వారికి ఇచ్చే నిజమైన గౌరవం.కుటుంబ నేపథ్యం: వీరికి ముగ్గురు కుమార్తెలు ముగ్గురు కుమారులు పెద్దకుమార్తె విజయలక్ష్మి భర్త డా.దేవరాజు మదన్ మోహన్ రాజు వీరి కుటుంబం లండన్ లో స్థిరపడ్డారు వీరు ప్రముఖ వైద్యులు.రెండవ కుమార్తె వసుంధర భర్త బిరుదరాజు అశోక్ రాజు వీరు ఆర్ టీ సి డిపో మేనేజర్ గా రిటైర్ అయ్యారు.మూడవ కుమార్తె అరుంధతి భర్త డా.చెన్నమాధవుని దామోదర్ రాజు వ్యవసాయ శాఖలో ప్రముఖ సైంటిస్ట్ గా వున్నారు.పెద్దకుమారుడు పద్మనాభ రాజు పోలీస్ డిపార్ట్మెంట్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా వుండి ఇటీవల దివంగతులయ్యారు.రెండవ కుమారుడు శ్యాం సుందర్ రాజు సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా అమెరికాలో స్థిర పడ్డారు.మూడవ కుమారుడు గుణవర్ధన్ రాజు సాఫ్ట్వేర్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్ గా వున్నారు.జోహార్ ప్రతికంఠం కిష్ణమరాజుకి!అంటున్న ఆత్మకూరు(ఎం) మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు.

# దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధుసూదన్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్**

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08/**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాలో భాగంగా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ సోమవారం రోజు అసెంబ్లీలో దళిత స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేసిన అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యున్నతమైన శాసనసభలో స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. ముఖ్యంగా దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం సరికాదని అన్నారు.ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను, శాసనసభ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని, బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులె ఇలా మాట్లాడితే ఇది చూసిన సామాన్య ప్రజలు ఎలా మాట్లాడుతారని ఈరసరపు యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. లేనియెడల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దళితులు తిరగబడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మడి దశరథ గుప్తా, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోడిశెట్టి వెంకన్న, చేనేత సహకార సంఘం చైర్మన్ చిందం ప్రకాష్, గుండాల టౌన్ అధ్యక్షులు కొడపర్తి భాస్కర్, యూత్ అధ్యక్షులు మోష మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# మహిళా శాసన సభ్యులపై దాడికి నిరసనగా బీఆర్ఎస్ ఆందోళన




**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 8 (మీడియా టుడే):** రాష్ట్ర అసెంబ్లీ ఎదుట మాజీ మంత్రి,శాసన సభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి లపై జరిగిన దాడిని నిరసిస్తూ నర్సంపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు వాసం కరుణ మాట్లాడుతూ మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి జుట్టుపట్టి ఈడ్చి పడేసి, ఆమె గొంతు పిసికేందుకూ ప్రయత్నించడం, శాసనసభ ఎదుటే మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి చీరను లాగడం అమానుషమన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటుకు నల్లచొక్కా వేసుకొచ్చినప్పుడు, నిండు సభలో ప్లకార్డులు ప్రదర్శించినప్పుడు.. న్యాయ్‌యాత్ర అంటూ నీతులు చెప్పి, చప్పట్లు కొట్టిన అదే కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణలో తన లోలోన దాగి ఉన్న నియంతను బయటకు చూపిస్తున్నదన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన దౌర్జన్యానికి కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు లెక్కల విద్యా సాగర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, నామాల సత్యనారాయణ , కౌన్సిలర్లు రాయిడి కీర్తి, దొమ్మటి రమ్య సంతోష్, శివరాత్రి స్వామి, మండల శ్రీదేవి శ్రీనివాస్, భూస శిరీష రాజు, మాజీ కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాగిశెట్టి ప్రసాద్, బండి ప్రవీణ్, పెండెం వెంకన్న , మహిళ నాయకురాలు విజయ రాణి, స్వరూప, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయుడి దుష్యంత్ రెడ్డి, నాయకులు బీరం నాగిరెడ్డి, పైసా ప్రవీణ్, కుమారస్వామి, సాలయ్య, మంద ప్రసాద్, రాంప్రసాద్, గంగిడి సాంబ రెడ్డి, గండ్లోజు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: చిప్పలపల్లి మహేంద్రనాథ్



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:**

తెలంగాణ జాతి పిత కెసిఆర్ ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రనికి మోత్కూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ మరియు జిల్లా బిఆర్ఎస్ నాయకులు దాసరి తిరుమలేష్ లు ఎర్రవల్లి వెళ్తుండగా మార్గ మధ్యలో అడ్డుకున్న తుర్కపల్లి పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతి పిత బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ అభిమానులుగా ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకుంటూ కేసీఆర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రాన్ని ముట్టడిస్తాం, దాడి చేస్తామన్నా యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వారి అనుచరులను,కాంగ్రెస్ గుండాల వాహనాలకు పోలీసుల బందో బస్తు ఇస్తూ ఎస్కట్స్ పెట్టి మరి ఎర్రవెల్లి కెసిఆర్ నివాసనికి పంపిస్తున్న పోలీసుల తీరును నిరసిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహార శైలిని తీవ్రంగా ఖండిస్తూ తుర్కపల్లి మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి రోడ్ పై రాస్తో రోకో నిర్వహించి,శాంతి యుతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు విద్వేషాలకు,దాడులకు ప్రజా ప్రతినిధులే గుండాలుగా వ్యవహారిస్తుంటే వారిని అడ్డుకోవాల్సింది పోయి చెక్ పోస్టులు ఓపెన్ చేసి గొడవలకు పంపిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్న మోత్కూర్ మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, జిల్లా బిఆర్ఎస్ నాయకులు దాసరి తిరుమలేష్,ఈ కార్యక్రమంలో మోత్కూర్ మున్సిపాలిటీలో సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ జిట్ట సాయి కుమార్,మోత్కూర్ మున్సిపాలిటీలో సోషల్ మీడియా కో–కోఆర్డినేటర్ దాసరి నవీన్ కుమార్, యువజన నాయకులు దాసరి ఎలెందర్, తదితరులు ఉన్నారు.

# ముదస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకులు



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ,సెప్టెంబరు08:**

బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డిని హైదరాబాద్ వనస్థలిపురంలోని వారి నివాసంలో ముందస్తుగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

# అక్షరాస్యతతోనే సమాజ అభివృద్ధి

**- ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలి: అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 8**

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వనపర్తి పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల నుంచి పాలిటెక్నిక్ కళాశాల వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అక్షరాస్యత ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యత ప్రతి వ్యక్తి జీవితంలో వెలుగులు నింపడంతో పాటు కుటుంబ, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు.సమాజంలో అక్షరాస్యత శాతాన్ని మరింత పెంచేందుకు ప్రభుత్వంతో పాటు ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని ఆమె సూచించారు. చదువు ద్వారా వ్యక్తుల్లో అవగాహన, ఆత్మవిశ్వాసం పెరిగి, తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించడంతో పాటు చదువుకు దూరంగా ఉన్న వారిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు తమ వంతు సహకారం అందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీఈవో యాదయ్య, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీతం హైదరాబాద్ ఎన్.సి.సి. యూనిట్ ను సందర్శించిన కల్నల్ పి.ఎస్.సింగ్




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 8 :**

నిజామాబాద్ గ్రూపు ఎన్.సి.సి. కమాండర్ కల్నల్ పి.ఎస్.సింగ్ మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని ఎన్.సి.సి. యూనిట్ ను సందర్శించారు. ఈ పర్యటన సందర్భంగా ఆయన గీతం ఎన్.సి.సి. క్యాడెట్లతో ముచ్చటించి, వివిధ ఎన్.సి.సి. శిబిరాలలో చురుకుగా పాల్గొనవలసిందిగా వారిని ప్రోత్సహించారు. క్యాడెట్లను ఉద్దేశించి కల్నల్ సింగ్ మాట్లాడుతూ, ఎన్.సి.సి. శిబిరాలలో పాల్గొనడం వ్యక్తిగత అభివృద్ధికి విలువైన అవకాశాలను అందిస్తుందని, అలాగే క్యాడెట్లు తమ ప్రతిభ, నైపుణ్యాలు, నాయకత్వ సామర్థ్యాలను ప్రదర్శించడానికి వీలు కల్పిస్తుందని చెప్పారు. ఈ పర్యటనలో సంగారెడ్డిలోని 33(టి) బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియల్ కూడా పాల్గొన్నారు. విద్యార్థి ఎన్.సి.సి. అందర... ఆఫీసర్ల సహకారంతో, గీతం అసోసియేట్ ఎన్.సి.సి. ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎస్. అజయ్ కుమార్ ఈ పర్యటనను సమన్వయం చేశారు.

## శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న

# 400 బుల్లెట్ సైలెన్సర్ల ధ్వంసం

### రోడ్డు రోలర్‌తో సైలెన్సర్లను ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులు

### అడిషనల్ డీసీపీ రామానుజం



**మీడియా టుడే ఖమ్మం (అర్బన్) : ఖమ్మం**

శబ్ద కాలుష్యాన్ని సృష్టిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న బుల్లెట్ ద్విచక్ర వాహనాల సైలెన్సర్లపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటున్నట్లు అడిషనల్ డీసీపీ రామానుజం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు స్వాధీనం చేసుకున్న బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలకు కంపెనీ నిర్దేశించిన ఒరిజినల్ సైలెన్సర్లనే వినియోగించాలని, అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లను అమర్చుకుని ప్రజలకు అసౌకర్యం కలిగించవద్దని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా అధిక శబ్దంతో వాహనాలు నడపడం, నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను మార్చడం వంటి చర్యలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజల ప్రశాంతత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శబ్ద కాలుష్య నియంత్రణకు పోలీసుల చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా తెలిపారు. గతంలో 1654 బుల్లెట్ సైలెన్సర్లను తొలగించి ధ్వంసం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు,ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజంలో గుర్తింపు



**నడిగూడెం, సెప్టెంబర్ 08(మీడియా టుడే)-:**

విద్యతోనే నేటి సమాజంలో గుర్తింపు లభిస్తుందని సన్మార్గము సత్ప్రవర్తనతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని నడిగూడెం కే ఎల్ ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ నాయక్ కోరారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సేవా పథకం యూనిట్ 1, అండ్ 2 ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులను శాలువలతో సత్కరించారు. జాతీయ సేవా పథకం యూనిట్ అధికారులు కర్నాటి శ్రీధర్, జి. నాగరాజు అధ్యాపకులు కృష్ణ ,మహేష్ ఉపేందర్ ,ఈశ్వర్ ,రజిత వెంకటేశ్వరరావు ,కొల్లు శ్రీనివాస్ ,డి శ్రీనివాసరావు, తేజస్విని, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 'హిందీ' విభాగంలో రాథోడ్ గణేష్‌కి డాక్టరేట్ (ప్రాష్ట్ర.ణ.) ప్రదానం

**బెల్తరోడ / నిర్మల్:**

నిర్మల్ జిల్లా, తానూర్ మండలం, బెల్తరోడ గ్రామంలోని విజేత హైస్కూల్ ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తున్న లిశ్రీ రాథోడ్ గణేష్‌లి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ (ప్రాష్ట్ర.ణ.) పట్టాను సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన 85వ ఘటికోత్సవ (జశీఅజశీఝఉశీఅ) వేడుకలో ఆయన ఈ పట్టాను అందుకున్నారు. హిందీ సాహిత్యంలో లి"మానవీయ విలువలు / మానవత్వం" (ఎబమ్ఖఅఉఎ అఅ ఎఱఅఎఱ ాఉవతీఖ్బతీవ)లి అనే అంశంపై ఆయన చేసిన విశేష పరిశోధనకు గాను విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ఖరారు చేసింది. ఈ ఘటికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గౌరవ గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ ఛాన్సలర్ లిశ్రీ శివ్ ప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు మరియు ఛైర్మన్ లిలిడాక్టర్ కృష్ణ ఎమ్ ఎల్లాలి మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ లిసీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగురంలి ల చేతుల మీదుగా రాథోడ్ గణేష్ ఈ పి.హెచ్.డి పట్టాను అత్యంత వైభవంగా స్వీకరించారు. విద్యాబోధనతో పాటు పరిశోధనా రంగంలో విశేష కృషి చేసి, హిందీ విభాగంలో డాక్టరేట్ సాధించినందుకు గాను రాథోడ్ గణేష్‌ను వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, పెద్దలు మరియు గ్రామస్థులు హృదయపూర్వకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. 0

## దళిత స్పీకర్ పై అసభ్యకర మాటలు సరికాదు.

**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 8):**



దళిత స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీలు మధు,నవీన్ రెడ్డి అసభ్యకర మాటలు సరికాదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ తాలూక అధ్యక్షులు చింతల రాజగోపాల్ అన్నాడు. మంగళవారం అచ్చంపేట పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితుడిని స్పీకర్ చేస్తే బిఆర్ఎస్ నేతలు ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. స్పీకర్ పై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడే అని అన్నారు. దళితుల పట్ల బిఆర్ఎస్ నేతలు బుద్ధి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పొలమూరి రాజు, బాల్మూరు మండల నేత వెంకటయ్య పాల్గొన్నారు.

# బైక్ ర్యాలీ విజయాన్ని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నేతల తప్పుడు ఆరోపణలు

### అచ్చంపేట యూత్ కాంగ్రెస్ హెచ్చరిక.



**మీడియా టుడే అచ్చంపేట (సెప్టెంబర్ 8):**

అచ్చంపేట పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 1000 రోజుల పాలనను పురస్కరించుకొని నిర్వహించిన విజయోత్సవ బైక్ ర్యాలీకి వేలాది మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి విజయవంతం చేశారు. ఈ భారీ బైక్ ర్యాలీని చూసి ఓర్వలేని ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రజా పాలనపై తప్పుడు ప్రచారం చేస్తూ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని అచ్చంపేట యూత్ కాంగ్రెస్‌నాయకులుమండిపడ్డారు. అచ్చంపేటని యోజకవర్గంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు, మర్రి జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్ బీమా తదితర స్థానిక నాయకులు ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. 1000 రోజుల కాంగ్రెస్ ప్రజా పాలనపై అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బహిరంగ చర్చకు సిద్ధమని ఓపెన్ ఛాలెంజ్ విసిరారని, అయితే బహిరంగ చర్చకు రాకుండా బయట విమర్శలు చేయడం బీఆర్ఎస్ నాయకులరాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని అన్నారు. అచ్చంపేట అభివృద్ధిపై చర్చకు రావాలని, ప్రజల సమక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగంగా చర్చిద్దామని యూత్ కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తే అచ్చంపేట యూత్ కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలోనే తగిన సమాధానం చెబుతామని అచ్చంపేట యూత్ కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. అచ్చంపేట అభివృద్ధి ఆగదని,కాంగ్రెస్ ప్రజా పాలనను ఆపడం ఎవరి తరం కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, లక్ష్మణ్, పవన్, నరసింహ, వెంకటేష్, బలరాం, శివ, ప్రభాకర్, అంజి, అనిల్ పాల్గొన్నారు.

# ప్రతి చుక్క.. ఒక ఆశ, ఒక జీవితం

### గీతంలో రక్తదాన శిబిరం నిర్వహణ

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 8 :**

'ప్రతి రక్తపు బొట్టు విలువైనదే, ప్రతి దాత మార్పు తీసుకురాగలరు. ఒక చుక్క, ఒక ఆశ, ఒక జీవితం' అనే స్ఫూర్తిదాయక నినాదంతో ఎన్టీఆర్ ట్రస్టు బ్లడ్ బ్యాంక్ సహకారంతో, హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన కల్పించడం, ఈ కీలకమైన మానవతా కార్యక్రమానికి గీతం సమాజాన్ని సహకరించేలా ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. 'ఈరోజు మీరు ఇచ్చే రక్తదానం కోసం ఎక్కడో ఒకచోట ఎవరో ఒకరు ఎదురు చూస్తూ ఉండవచ్చు' అనే హృదయపూర్వక విజ్ఞప్తితో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా, గీతం విద్యార్థులు ముందుకొచ్చి, రక్తదానం అనే ఒక చిన్న చర్యను ప్రాణాలను కాపాడటంలో, ఆరోగ్యకరమైన, ఉజ్వల భవిష్యత్తును నిర్మించడంలో ఒక అర్థవంతమైన సహకారంగా మార్చమని ప్రోత్సహించారు. గీతం హైదరాబాదులోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు సుమారు 170 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. అధ్యాపకులు, సిబ్బంది కూడా ఈ శిబిరంలో చురుకుగా పాల్గొన్నారు. తద్వారా సమాజ సంక్షేమానికి మద్దతు ఇవ్వడంలో, విద్యార్థులలో సామాజిక బాధ్యత సంస్కృతిని ప్రోత్సహిం చడంలో తమ నిబద్ధతను ప్రదర్శించారు. రక్తదాన ప్రక్రియను సురక్షితమైన, వ్యవస్థీకృత వాతావరణంలో నిర్వహించారు. దీనివల్ల సౌకర్యవంతంగా, బాధ్యతాయుతంగా రక్తదానం చేసేందుకు వీలు కలిగింది. దాతలకు పండ్లు, శీతల పానీయాలను అందించారు. వారి విలువైన సేవకు గుర్తింపుగా



ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. గీతం నాయకత్వం రక్తదాతలను అభినందించి, రోగులకు, ఆరోగ్య సంరక్షణ సేవలకు సహాయపడటంలో స్వచ్ఛంద రక్తదానం ప్రాముఖ్యతను చాటి చెప్పింది. ఈ శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొనడం గీతం సమాజంలోకరుణ, సేవా స్ఫూర్తిని పునరుద్ఘాటించింది.

# అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అవగాహన ర్యాలీ



**చిలుకూరు సెప్టెంబర్ 8 (మీడియా టుడే-:)**

చిలుకూరు మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాపురం విద్యార్థులు మంగళవారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "అందరికీ విద్య--అందరికీ అక్షరాస్యత", "అక్షరాస్యతతోనే అభివృద్ధి", "చదువు మన హక్కు--చదువు మన భవిష్యత్తు" వంటి నినాదాలతో గ్రామ ప్రజలకు అక్షరాస్యత ప్రాధాన్యతను తెలియజేశారు. విద్య వ్యక్తిగత వికాసానికే కాకుండా కుటుంబ, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి పునాది అని విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.జి. శివకుమారి, ఉపాధ్యాయులు టి.వై.ఎల్.ఎన్. స్వామి, ఐ. రామాంజలి దేవి, చందా రాములు, ఎస్. అరుంధతి, డి. వెంకట్ రెడ్డి, ఎన్. పరిమళమ్మ, కె. వెంకన్న, కదిర బ్రహ్మారెడ్డితో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యురాలు మాట్లాడుతూ, "అక్షరాస్యత అనేది కేవలం చదవడం, రాయడం నేర్చుకోవడం మాత్రమే కాదు.. హక్కులను తెలుసుకొని, బాధ్యతలను నిర్వర్తిస్తూ, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి అవసరమైన శక్తి" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులై సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ గ్రామ ప్రజలను ఆకట్టుకోవడంతో పాటు అక్షరాస్యతపై చైతన్యం కల్పించింది.

# రాష్ట్రస్థాయి క్రికెట్‌కు కోదాడ క్రికెట్ అకాడమీక్రీడాకారులు

**కోదాడ సెప్టెంబర్ 8 (మీడియా టుడే-:)**

కోదాడ క్రికెట్ అకాడమీ క్రీడాకారులు షేక్ అర్హాన్, గౌర్రె చాణిక్య రాష్ట్రస్థాయి అండర్-16 ఇంటర్ స్కూల్ నాకౌట్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు తరపున వారు ప్రాతినిధ్యం వహించనున్నారు. అండర్-16 ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీల్లో ఎడమచేతి ఫాస్ట్ బౌలర్ అర్హాన్ అత్యధిక వికెట్లు సాధించగా, చాణిక్య లీగ్ దశలో సెంచరీతో ఆకట్టుకున్నాడు. వీరి ఎంపికతో కోదాడ క్రికెట్ అకాడమీలో ఆనందం వ్యక్తమైంది. అకాడమీ కోచ్ షేక్ సిద్ధిఖ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్న జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమినోద్దిన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులను కోదాడ క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సలీం





షరీఫ్, అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి సురేష్, డాక్టర్ నందకిషోర్, ట్రెజరర్ ఖాజామియా, సతీష్, బడుగుల సైదులు, హమీద్, సురేష్, శంకర్, బుల్లయ్య, శ్రీకాంత్, శ్రీను, బాల్‌రాజు తదితరులు అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించి కోదాడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను దూషించటం బాధాకరం

### మండల పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి

**నడిగూడెం, సెప్టెంబర్ 08(మీడియా టుడే)-:**



రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్ ను బిఆర్ఎస్ నాయకులు దూషించటం చాలా బాధాకరం అని మండల పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం నాడు అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ నాయకులు రాజ్యాంగ పదవి లో ఉన్న స్పీకర్ ను,వారి తల్లి ని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు ఇష్టం వచ్చినట్టుగా అవమానకరమైన పదజాలంతో తిట్టడం హేయమైన చర్య అని అన్నారు. దళితుడైనా స్పీకర్ ను అటువంటి పదజాలంతో తిట్టడం యావత్ దళితులందరిని అవమానపరిచినట్లుగా భావించి దళితులందరూ బిఆర్ఎస్ పార్టీ, ఎమ్మెల్సీ తాత మధుకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ దళితుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఎమ్మెల్సీ తాత మధును పార్టీ నుంచి బహిష్కరించాలని ఎమ్మెల్సీ పదవిని రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బిఆర్ఎస్ అధ్యక్షులు కేసిఆర్ స్పీకర్ పై తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఇప్పటివరకు స్పందించ పోవడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజా పాలన లో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని సన్న బియ్యం, ఉచిత కరెంటు, మహిళలకు ఫ్రీ బస్సు, కొత్త రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు వంటి అనేక రకాల సంక్షేమ కార్యక్రమాల తోటి అభివృద్ధి లో ప్రజా పాలన ప్రభుత్వం 1000 రోజులు పూర్తి చేసుకుంటే ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రభుత్వం పై నిరసన పేరు మీద అక్కసు వెల్లబుచ్చుకుంటున్నారని అన్నారు. ప్రజా పాలన సక్రమంగా కొనసాగుతుంటే అక్కసు తో నిరసనల పేరిట ఎదురుదాడి చేస్తూ ప్రజా పాలన విఫలం చెందిందని ప్రజలను మోసపూరితమైన విధానాల ద్వారా నమ్మిస్తున్నారని తెలిపారు. మీ జిమ్మిక్కులు మానుకోవాలని లేకపోతే 2029 లో కూడా 2024 లో వచ్చిన ఫలితమే పునర వృతం అయిద్దని బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలు,దళితులు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

# సెప్టెంబర్ 10న వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహణ

**జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి**

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**



ఖమ్మం : సెప్టెంబర్ 10న ఉదయం 9 గంటలకు ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల ఎదురుగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి.జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహానికి పుష్పమాలంకరణ చేయడం జరుగుతుందని, ప్రజలు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కులస్తులు, కుల సంఘాల నాయకులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై దాడి అమానుషం

**సబిత, సునీతలపై పోలీసుల దౌర్జన్యాన్ని నిరసిస్తూ**

**బీఆర్ఎస్ ఆందోళన**




**నర్సంపేట,పట్టణం సెప్టెంబరు08,మీడియా టుడే .**

శాసనసభ ఎదుట మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిలపై జరిగిన ఘటనను నిరసిస్తూ వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. అసెంబ్లీ ద్వారం వద్ద మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినదని అన్నారు. సబితా ఇంద్రారెడ్డి జుట్టు పట్టుకుని లాగి కిందపడేశారని, ఆమెను అడ్డుకునే క్రమంలో గొంతు పట్టుకునేందుకు కూడా ప్రయత్నించారని ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి చీరను లాగుతూ దురుసుగా వ్యవహరించారని పేర్కొన్నారు. ప్రజల తరఫున ప్రశ్నించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను అసెంబ్లీలోకి రానీయకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు.

**'ప్రశ్నించే గొంతులను అణచివేయొద్దు'**

ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికీ సమాన ప్రాధాన్యత ఉందని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. శాసనసభ ప్రజా సమస్యలపై చర్చించే పవిత్ర వేదిక అని, ప్రతిపక్ష సభ్యులు తమ నిరసనను వ్యక్తం చేసే హక్కును గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.రాహుల్‌గాంధీ పార్లమెంటులో నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపినప్పుడు దాన్ని ప్రజాస్వామ్య హక్కుగా పేర్కొన్న కాంగ్రెస్.. తెలంగాణలో ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకులు నల్లచొక్కాలు, నల్లచీరలతో నిరసన వ్యక్తం చేస్తే ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు. నల్ల దుస్తులు కేవలం రంగు కాదని, నిరసనకు ప్రతీకగా పేర్కొన్నారు.

**'ప్రజాపాలన పేరుతో అరాచకం'**

పాలనలో వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని, ప్రజల తరఫున మాట్లాడుతున్న నాయకులను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుంటోందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మహిళా ఎమ్మెల్యేల జుట్టు, చీర పట్టుకునే స్థాయికి పరిస్థితి వెళ్లడం బాధాకరమన్నారు. ఇలాంటి దౌర్జన్యాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించలేమని పేర్కొన్నారు.ప్రతిపక్షం ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతులను అణచివేయడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, డివిజన్ నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, కౌన్సిలర్లు రాయిడి కీర్తి, దుమ్మటి రమ్య, శివరాత్రి స్వామి, మండల శ్రీదేవి, భూస శిరీష, మాజీ కౌన్సిలర్లు దార్ల రమాదేవి, నాగిశెట్టి ప్రసాద్, బండి ప్రవీణ్, మహిళా పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ, మహిళా నాయకురాలు విజయరాణి, స్వరూప, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డి, నాయకులు నాగిరెడ్డి ప్రవీణ్, కుమారస్వామి, సాలయ్య, మంద ప్రసాద్, రాంప్రసాద్, గంగిడి సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన బిజెపి రాష్ట్ర నాయకులు ఓర్సు వేలంగి రాజు "



**నడిగూడెం, సెప్టెంబర్08 (మీడియా టుడే)-:**

బిజెపి నడిగూడెం మండల మాజీ ఉపాధ్యక్షులు షేక్ లతీఫ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ఓర్సు వేలంగి రాజు గారు వారి """ కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయాన్ని అందించారు."""" కుటుంబ సభ్యులకు పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నడిగూడెం మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, చిలుకూరు మండల అధ్యక్షులు పారేల్లి మహేష్,కోదాడ రూరల్ అధ్యక్షులు గాదరి పుల్లారావు, నడిగూడెం మండలం మాజీ అధ్యక్షులు దున్న సతీష్, మండల ప్రధాన కార్యదర్శులు రౌత్ కళ్యాణ్, కేశవాణి పాపయ్య, నడిగూడెం మండల యువమోర్చా అధ్యక్షులు చిలకేశ్వరపు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు బీరవెల్లి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిలక బాలకృష్ణ, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి బండారు శోభారాణి, జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి రామకృష్ణ, నాయకులు మల్సూర్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ తొలి ప్రధాన డిమాండ్‌గా పాత పెన్షన్ పునరుద్ధరణ

**రెండు జేఏసీల కలయిక హర్షణీయం: టీజీసీపీఎస్ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్**



**బాలాపూర్, (మీడియాటుడే ప్రతినిధి ) సెప్టెంబర్ 08 న్యూస్ :** దశాబ్ద కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల న్యాయపరమైన సమస్యల పరిష్కారం కోసం రెండు జేఏసీలు కలిసి ఉమ్మడి కార్యాచరణకు పిలుపునివ్వడం హర్షణీయమని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం (టీజీసీపీఎస్ ఈయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపేందర్ అన్నారు.హైదరాబాద్‌లోని బాబుఖాన్ ఎస్టేట్స్‌లో ఉన్న సంఘ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 2.70 లక్షలకు పైగా ఉన్న సీపీఎస్ ఉద్యోగులు, వారి కుటుంబాల ప్రధాన ఆకాంక్ష పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ అని పేర్కొన్నారు. రెండు జేఏసీలు రూపొందించే ఉమ్మడి కార్యాచరణలో పాత పెన్షన్ పునరుద్ధరణను తొలి ప్రధాన డిమాండ్‌గా చేర్చాలని జేఏసీ నాయకులను కోరారు.

**సీపీఎస్‌తో రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాలకు ఇబ్బందులు**

సీపీఎస్ విధానం కారణంగా పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఉపేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లాలో ఓ రిటైర్డ్ క్రాఫ్ట్ టీచర్ మృతి అనంతరం ఆయన కుటుంబ పరిస్థితుల దృష్ట్యా అంత్యక్రియలకు కూడా చందాలు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఆయనపై ఆధారపడిన భార్యకు సీపీఎస్ ద్వారా తగిన ఆర్థిక భద్రత లేకపోవడంతో, సంఘం ఆధ్వర్యంలో రూ.3 లక్షలు డిపాజిట్ చేసి, దానిపై నెలకు వస్తున్న సుమారు రూ.1,900తో జీవనం సాగిస్తున్నారని వివరించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న అనేక రిటైర్డ్ సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలంటే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందన్నారు.

**పెన్షన్ బిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు**

పెన్షన్ అనేది ప్రభుత్వాలు ఇచ్చే బిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని సుప్రీంకోర్టు వ్యాఖ్యలను ఉపేందర్ గుర్తు చేశారు. ప్రజా సంక్షేమ పథకాల కోసం భారీగా నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వాలకు, దశాబ్దాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులకు వృద్ధాప్యంలో పాత పెన్షన్ అందించడం ఎందుకు ఆర్థిక భారంగా మారుతుందని ప్రశ్నించారు.వందల ఎకరాల భూములు ఉన్నవారికీ రైతు భరోసా వంటి పథకాల ద్వారా ప్రజాధనం ఖర్చు చేస్తున్నప్పుడు, ప్రభుత్వ సేవకు తమ జీవితాలను అంకితం చేసిన ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం పెన్షన్ అందించడంలో ఆర్థిక భారాన్ని చూపడం సరికాదన్నారు.

**చట్టసభల్లో ఉన్నంత మాత్రాన చట్టం చుట్టం కాదు**

ఐదేళ్లలోపు ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వారికి జీవితాంతం పెన్షన్ అందుతున్నప్పుడు, 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ అనంతరం పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదని ఉపేందర్ ప్రశ్నించారు.చట్టసభల్లో ఉన్నంత మాత్రాన చట్టం తమ చుట్టం కాదని వ్యాఖ్యానించారు. ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వాలకు ప్రజలు గతంలో తగిన సమాధానం చెప్పారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు మారిన చరిత్ర ఉందన్నారు. ఉద్యోగులను మోసం చేయాలని చూస్తే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

**పాత పెన్షన్ ప్రకటిస్తే పండుగ చేస్తాం**

అసంబద్ధమైన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ దశాబ్ద కాలంగా ఉద్యమం కొనసాగిస్తున్నామని నాగవెల్లి ఉపేందర్ తెలిపారు.తెలంగాణలోని 2.70 లక్షలకు పైగా సీపీఎస్ ఉద్యోగులు పాత పెన్షన్ ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వరంగల్ సభలో ఇచ్చిన హామీని, మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను అమలు చేస్తూ సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, వారి కుటుంబాలతో కలిసి "పాత పెన్షన్ పండుగ" నిర్వహిస్తామని తెలిపారు. ప్రాణమున్నంత వరకు ప్రభుత్వానికి అండగా ఉంటామని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని గెలిపించేందుకు ఉద్యోగులు, వారి కుటుంబాలు ముందుంటాయని నాగవెల్లి ఉపేందర్ పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు అక్రమ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నాం

**బిఆర్ఎస్ నగర మాజీ అధ్యక్షులు పగడాల**

**మీడియా టుడే ఖమ్మం (అర్బన్)**

ఖమ్మం : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు అన్నను 08-09-2026న హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి న్యాయ కస్టడీకి తరలించిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం .కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులు, ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు, అరెస్టులు, పోలీసుల ద్వారా అణచివేత చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు ఏమాత్రం మంచిది కాదు.ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అరెస్టులతో అణచివేయాలని చూస్తే ప్రజా ఉద్యమాలను ఆపలేరు. అధికారం శాశ్వతం కాదు.. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల ప్రజాస్వామ్య హక్కు.తాతా మధు అన్నపై తీసుకున్న చర్యలను ప్రభుత్వం వెంటనే పునఃపరిశీలించి, భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రజాస్వామ్య



హక్కులను గౌరవించి, ప్రతిపక్ష నాయకులపై కక్షసాధింపు చర్యలకు స్వస్తి పలకాలి .ప్రజాస్వామ్యంపై దాడులు మానుకోవాలి!ప్రతిపక్ష నాయకుల అక్రమ అరెస్టులు ఆపాలి!తాతా మధు అన్నను వెంటనే విడుదల చేయాలి!ప్రజల గొంతుకను అణచివేయడం ఎవరి తరం కాదనీ బిఆర్ఎస్ నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో మహిళా ఎమ్మెల్యేలపై దుశ్చర్యకు నిరసనగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం



**కోదాడ, సెప్టెంబర్ 08 (మీడియా టుడే)-:**

అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ అగ్ర నేతలు కేటీఆర్ హరీష్ రావు లతోపాటు మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి సబితా ఇంద్రారెడ్డి లపై పోలీసుల దుశ్చర్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోద్బలం తోనే జరిగిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం ఈ దుర్ఘటనను నిరసిస్తూ కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై నెలకొన్న తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇదేమి రాజ్యం.. పోలీసు రాజ్యం.. కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కర్కశ ప్రభుత్వం. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ప్లకార్డులు చేత బోని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యే లన్న కనీస గౌరవం లేకుండా పోలీసులతో ముఖ్యమంత్రి దాడి చేయించారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లిందని ఈ సంఘటనతో నిర్ధారణ అయిందని , హోం మంత్రిగా విఫలమైన రేవంత్ రెడ్డి తక్షణమేరాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ అనైతిక దానిని ఖండించాల్సింది పోయి పోలీసులను వెనకేసుకు రావడం పట్ల కుట్ర దాగి ఉందన్నారు.... 14 సంవత్సరాలు అలుపెరగకుండా పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు కేసీఆర్ ఫామ్ హౌస్ కు కాంగ్రెస్ గుండాలను పంపాడని ముఖ్యమంత్రిగా రేవంత్ ఒక్క నిమిషం కూడా పాలన చేసేందుకు అర్హుడు కాదని తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలన్నారు.. మహిళా ప్రజాప్రతిని ధులకే భద్రత కల్పించలేని ఆయన ప్రజల భద్రత ఏం చూస్తాడని ఘాటుగా విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేల పై పోలీసుల అసభ్య ప్రవర్తన కౌరవసభను , దుశ్శాసనపర్వాన్ని గుర్తు చేస్తుందని విమర్శించారు. ఎన్నికల్లో ఆచరణకు సాధ్యం కానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ఈ వైఫల్యాల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకే ముఖ్యమంత్రి ఉద్దేశపూర్వకంగా అసెంబ్లీలో సభను పక్కదారి పట్టిస్తున్నారని స్పష్టమవుతుందన్నారు... పదేపదే తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ పై అమానవీ యంగా రేవంత్ రెడ్డి దుర్భాషలాడి ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజా ర్చుతున్నాడన్నారు... కెసిఆర్ ను విమర్శిస్తే సూర్యుడిపై ఉమ్మివేసినట్లేనని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు .. ఈ నిరసన ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు బట్టు శివాజీ జానకి రామాచారి తాళ్లూరి శ్రీనివాస్ భూపాల్ రెడ్డి కందిమండ సత్యనారాయణ శీలం సైదులు మధుసూదన్ రెడ్డి దేవల నాయక్ జానీ పాషా ఎస్కే నయీమ్ చీమ నరేష్ భాగ్యమ్మ అబ్బు శ్రీకాంత్ క్రాంతి వెంకట్ ఉపేందర్ గౌడ్ బీ ఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు

# దళిత సమాజాన్ని కించపరచడమేనా బీఆర్ఎస్ సంస్కృతి

**దళిత కాంగ్రెస్ నాయకుడు బాణాల శ్రీనివాస్**



**వరంగల్/నర్సంపేట, సెప్టెంబర్ 8 (మీడియా టుడే):**

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ పార్టీ సంస్కృతి దళిత సమాజాన్ని కించపరచడమేనని అర్థమవుతున్నదని దళిత కాంగ్రెస్ నాయకుడు బాణాల శ్రీనివాస్ అన్నారు. నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాటా ్డుతూ మాట్లాడుతూ అసెంబ్లీ సమా వేశాల ప్రారంభం సందర ్భంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మె ల్యేలు శాసనసభ నియ మాలను ఉల్లంఘిస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టి, వారు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్య స్ఫూర్తికివిరుద్ధమన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు భారత రాజ్యాంగ విధానం ప్రకారం రాష్ట్ర అసెంబ్లీ అత్యున్నత పదవిలో ఉన్న దళితుడు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే ఎమ్మెల్సీ తాత మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దుచేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రానికి ఒక దళితున్ని ఉపముఖ్యమంత్రి, అసెంబ్లీ స్పీకర్, ప్రభుత్వ విప్ లను, విద్యా సంస్థలకు యూనివర్సిటీలకు దళిత అధికారులను నియమించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేన్నారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తక్షణమే కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావలు దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాదాసి రవి, బాణాల ప్రసన్న శ్రీనివాస్, పొన్నాల మనిషా ప్రకాష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మాదారపు చరణ్, కోనాపురం గ్రామ సర్పంచ్ మైదం రాకేష్, పాత మగ్దుంపురం ఉప సర్పంచ్ అలువాల శ్రీనివాస్, నూనె పద్మ, గద్ద జ్యోతి, గద్ద వెంకటేశ్వర్లు, గొర్రె నవీన్, గద్ద సంజీవ, కొమ్ము వినయ్, మంద విజయ్, మంద రాజేష్, చేరుపెల్లి అభినవ్, తాళ్ల దయానంద్, శ్రీరామ్, అవినేష్, భాస్కర్, రాకేష్, నగేష్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా నాయకులు పోకల వెంకటేశ్వర్లు పిలుపు

గరిడేపల్లి: సెప్టెంబర్ 8: మీడియా టుడే:



ఈ నెల 11 నుండి 16 వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను' మండలంలోని గ్రామ గ్రామాన జరిపి, విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.?వారోత్సవాల ప్రచారంలో భాగంగా పొనుగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ సర్పంచ్ కామ్రేడ్ అనుమాల లింగయ్య స్మారక స్తూపాన్ని మంగళవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నవాబులు, నాటి దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన అమరుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ పునరంకితం కావాలని కోరారు. తన ఆస్తిలో మూడో వంతును పిల్లలతో సమానంగా పార్టీకి విరాళంగా ఇచ్చిన త్యాగశీలి అనుమాల లింగయ్య సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.?ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అప్పయ్య, రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జిల్లా కనకయ్య, సిపిఐ పొనుగోడు గ్రామ కార్యదర్శి వేశాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పు 80 ఫీట్లకు తగ్గించండి

### సర్పంచ్ కట్కూరి రాధిక కు దుకాణ యజమానుల వినతి



భూపాలపల్లి /గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 9

గణపురం మండల కేంద్రంలోని పరకాల ములుగు ఆర్ అండ్ బి ప్రధాన రహదారి వెడల్పును తగ్గించాలని దుకాణ సముదాయాల యజమానులు మంగళవారం గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి కోటగుళ్ళకు వెళ్లే రోడ్డు వెడల్పు 52 ఫీట్ల నుండి 48 కి తగ్గించారని అదేవిధంగా ప్రధాన రహదారి ఆర్ అండ్ బి రోడ్డు వెడల్పు 100 ఫీట్లు కాగా ఆ రోడ్డును 80 ఫీట్లకు తగ్గించాలని సర్పంచ్ కు అందజేసిన వినతిలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ స్పందిస్తూ ఈ విషయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రుద్రారం గణేష్ గడ్డ దేవాలయంలో పది రోజులపాటు వార్షిక బ్రహ్మోత్సవాలు

పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 8



పటాన్ చెరు మండలం రుద్రారంలోని శ్రీ గణేష్ దేవస్థానం శ్రీ వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు పత్రిక ఆవిష్కరణ పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లావణ్య, గ్రామ మాజీ సర్పంచ్ సుదీర్ రెడ్డి, రాంరెడ్డి, పాండు, గ్రామ పెద్దలు అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత స్పీకర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తూ పటాన్‌చెరులో కాంగ్రెస్ నిరసన

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీని తక్షణమే సస్పెండ్ చేయాలి

### జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్

**పటాన్‌చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 8 :** దళిత స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చేసిన అహంకారపూరిత, అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరులో నిరసన ర్యాలీ నిర్వహించారు. పటాన్‌చెరు డివిజన్‌లోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వైఖరిని ఖండిస్తూ నినాదాలు చేశారు. కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ప్రజాప్రతినిధులు హుందాతనంతో వ్యవహరిస్తూ రాజ్యాంగ విలువలను గౌరవించాలని సూచించారు. దళిత స్పీకర్‌ను అవమానించేలా వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవులకు, ప్రజాస్వామ్య వ్యవస్థకు గౌరవం ఉండేలా ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

**అంబేద్కర్ సాక్షిగా హెచ్చరిక..**

**తాతా మధు వెంటనే క్షమాపణ చెప్పాలి..**

**తెలంగాణ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి..**

రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయం అని తెలంగాణ యూత్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు డివిజన్‌లోని గాంధీ విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్యాంగబద్ధ పదవులకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దళిత స్పీకర్‌ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలపై తాతా మధు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆదిత్యరెడ్డి డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు



కేవలం ఒక వ్యక్తిని అవమానించడం మాత్రమే కాకుండా, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించేలా ఉన్నాయని అన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు కూడా ఒక హద్దు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యేపూరి శివానందం, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత బహుజనవాది, సీనియర్ జర్నలిస్ట్ గైని విఠల్‌కు పట్టం

### ఏకగ్రీవంగా 'TUWJμ (IJU) డివిజన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక! - అంబేద్కర్ భవన్‌లో ఘన సన్మానం

### అణగారిన వర్గాల గళానికి దక్కిన గౌరవం: నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం



**నారాయణఖేడ్:**

నారాయణఖేడ్ డివిజన్ జర్నలిజం రంగంలో విప్లవాత్మక మార్పుకు నాంది పడింది. నిరంతరం ప్రజాపక్షం వహిస్తూ, సమాజంలో అణగారిన, శ్రామిక వర్గాల గళాన్ని బలంగా వినిపిస్తున్న ప్రముఖ దళిత బహుజనవాది, సీనియర్ జర్నలిస్ట్ గైని విఠల్ నారాయణఖేడ్ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఔజీ – ×జీఖ) డివిజన్ నూతన ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అంబేద్కర్ భవన్‌లో జరిగిన ఈ ఎన్నిక సామాజిక శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది.పీడిత వర్గాల ఆశాజ్యోతి గైని విఠల్: రహీంగైని విఠల్ ఎన్నిక బహుజన సమాజానికి గర్వకారణమని కొనియాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర బృందం ఆయనను ఘనంగా సత్కరించింది. కమిషన్ రాష్ట్ర చైర్మన్ రహీం, రాష్ట్ర వైస్ చైర్మన్ గైని సాయిలులు స్వయంగా తరలివచ్చి విఠల్‌కు శాలువా కప్పి, పూలమాలలతో ముంచెత్తారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ దళిత బహుజన జయధ్వానాల మధ్య సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ రహీం ఉద్వేగభరితంగా మాట్లాడుతూ.. "గైని విఠల్ కేవలం ఒక జర్నలిస్ట్ మాత్రమే కాదు, సమాజంలో వివక్షకు, అణచివేతకు గురవుతున్న దళిత, బహుజన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడే గట్టి సామాజిక వాది. నిబద్ధత గల ఇలాంటి నాయకుడికి ఈ పదవి దక్కడం వల్ల జర్నలిజం రంగానికే వన్నె తెచ్చింది. రాబోయే రోజుల్లో ఆయన నేతృత్వంలో శ్రామిక జర్నలిస్టుల సమస్యలతో పాటు, వెనుకబడిన వర్గాల సామాజిక హక్కుల రక్షణకు బలమైన పునాది పడుతుంది" అని స్పష్టం చేశారు.తరలివచ్చిన సామాజిక విప్లవ శ్రేణులు:ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో అంబేద్కర్ భవన్ ఇన్‌చార్జ్ భీమాసేన, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ డివిజన్ ప్రెసిడెంట్ ఎస్. నర్సింలు, వైస్ ప్రెసిడెంట్ శివానంద, రజక సంఘం రాష్ట్ర అగ్రనేత ప్రశాంత్, మరియు సీనియర్ నాయకులు శంకర్ నాగల్గిద్ద తదితర సామాజిక, రాజకీయ రంగాల ప్రముఖులు పాల్గొని గైని విఠల్‌కు విప్లవాత్మక అభినందనలు తెలియజేశారు

# 15 ఏళ్ల మున్సిపాలిటీలో సేవకు జిల్లా స్థాయి గుర్తింపు

### కాటబోయిన వెంకటేశ్వర్లుకు ఉత్తమ సేవా అవార్డు.

**సూర్యాపేట / హుజుర్ నగర్, సెప్టెంబర్ 08. మీడియా టుడే :**

హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో గత 15 ఏళ్లుగా అంకితభావంతోసేవలందిస్తున్న మాధవరాయినిగూడెం గ్రామనకి చెందిన మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్ కాటబోయిన వెంకటేశ్వర్లుకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు లభించింది. సూర్యాపేట జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న వెంకటేశ్వర్లును మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా సన్మానించి అభినందించారు. మున్సిపాలిటీలో 8వ వార్డు నుంచి 14వ వార్డు వరకు పారిశుధ్య సేవల్లో భాగంగా ట్రాక్టర్ డ్రైవర్‌గా వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్నారు. విధి పట్ల అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా అవార్డు లభించడం అభినందనీయమని 14వ వార్డు కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావు అన్నారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యం, పారిశుధ్య పరిరక్షణలో మున్సిపల్ సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు..జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం, అనంతరం చైర్మన్, కౌన్సిలర్లు, సహచర సిబ్బంది చేతుల మీదుగా సన్మానం పొందడం ఎంతో ఆనందంగా ఉందని కాటబోయిన వెంకటేశ్వర్లు అన్నారు. తన సేవలను



గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్, మున్సిపల్ చైర్మన్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మేరీగా అశోక్, కౌన్సిలర్ దగ్గుపాటి కవిత బాబురావులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి

### జిల్లా ఎస్పీ: సునిత రెడ్డి, ఐపీఎస్.,

### నాయకత్వం నేర్చుకోండి.. సైబర్ నేరాలను అడ్డుకోండి.. బాలల భద్రతకు అండగా నిలవండి





**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి సెప్టెంబర్ 8**

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్స్ ప్రదర్శనలులి బాలల రక్షణ ఫోక్సో చట్టాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి ప్రతి విద్యార్థి సైబర్ భద్రత రాయబారిగా మారాలి కె.పి.ఎస్ లో ఘనంగా విద్యార్థుల నాయకత్వ పట్టాభిషేక మహోత్సవం కొత్తకోట మండల కేంద్రంలోని కొత్తకోట పీపుల్స్ హైస్కూల్ (కె.పి.ఎస్.)లో మంగళవారం విద్యార్థుల నాయకత్వ పట్టాభిషేక మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., హాజరయ్యారు. పాఠశాలకు చేరుకున్న జిల్లా ఎస్పీ కి కె.పి.ఎస్. పాఠశాల పరేడ్ బృందం ఘన స్వాగతం పలికింది. అనంతరం ఎస్పీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలు, అద్భుతమైన పిరమిడ్స్ ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను ఎస్పీ అభినందించారు.విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుత ఆలోచనా విధానం, సేవాభావం, ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎన్నికైన విద్యార్థులకు జిల్లా ఎస్పీ సునితా రెడ్డి, ఐపీఎస్ చేతుల మీదుగా పట్టాభిషేకం నిర్వహించి నాయకత్వ బాధ్యతలను అందించారు. అనంతరం విద్యార్థులందరితో లీడర్‌షిప్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థి దశ అనేది వ్యక్తిత్వ వికాసానికి, భవిష్యత్ నాయకత్వానికి పునాది వేసే అత్యంత కీలకమైన దశని నాయకత్వం అంటే కేవలం ఒక పదవి లేదా హోదా కాదని, ఇతరులను ముందుకు నడిపించే బాధ్యతతో పాటు సమాజం పట్ల సేవాభావం కలిగి ఉండటమే నిజమైన నాయకత్వమని చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యత, ఆత్మవిశ్వాసం, ఇతరులను గౌరవించే తత్వం, సేవాభావం వంటి విలువలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో నేర్చుకునే విద్య కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా, మంచి వ్యక్తిత్వంతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగడానికి ఉపయోగపడాలని అన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని, వైఫల్యాలను చూసి నిరుత్సాహపడకుండా వాటి నుంచి పాఠాలు నేర్చుకుని విజయాన్ని సాధించాలని ఎస్పీ సూచించారు. భవిష్యత్తులో దేశానికి, సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదిగి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రస్తుత కాలంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతో ఉందని ఎస్పీ తెలిపారు. అనుమానాస్పద లింకులు, తెలియని యాప్‌లు, ఆన్‌లైన్ పెట్టుబడి ఆఫర్లు, సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ప్రకటనలు పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఎవరైనా ఫోన్ చేసి లేదా మెసేజ్ ద్వారా ఓటీపీ, ఏటీఎం/బ్యాంకు వివరాలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రముఖుల పేర్లు, ఫొటోలు ఉపయోగించి సోషల్ మీడియాలో వచ్చే పెట్టుబడి ఆఫర్లను ధృవీకరించకుండా నమ్మవద్దని సూచించారు.పాఠశాలలో నేర్చుకున్న సైబర్ భద్రత అంశాలను విద్యార్థులు తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలకు తెలియజేసి వారిలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి విద్యార్థి తన కుటుంబానికి, గ్రామానికి, సమాజానికి "సైబర్ భద్రత రాయబారి"గా మారాలిని ఎస్పీ పిలుపునిచ్చారు.బాలల భద్రత విషయంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. పిల్లలపై లైంగిక వేధింపులు, దుర్వినియోగం, అనుచిత ప్రవర్తన వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని పిల్లలకు "గుడ్ టచ్--బ్యాడ్ టచ్"పై అవగాహన కల్పించడంతో పాటు, తమకు ఎదురయ్యే అసౌకర్యకరమైన లేదా అనుమానాస్పద పరిస్థితులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలతో వెంటనే పంచుకునే ధైర్యాన్ని పెంపొందించాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాలను నిరోధించేందుకు అమలులో ఉన్న ఫోక్సో చట్టం (గూజుూూ చూఫ్) గురించి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అంశాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పిల్లల భద్రతకు ముప్పు కలిగించే ఘటనలు కనిపించినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. బాలల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు.. కుటుంబం, పాఠశాల, సమాజం మొత్తం కలిసి నిర్వహించాల్సిన బాధ్యతని ఎస్పీ పేర్కొన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవడంతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలని ఎస్పీ సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, చైర్మన్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ చంద్రహాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, బాధ్యత, సేవాభావం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకుని భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం పాఠశాల యాజమాన్యం జిల్లా ఎస్పీ సునితా రెడ్డి, నీ ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో కొత్తకోట సీఐ ఓ.డి. రమేష్, కొత్తకోట ఎస్సై విక్రమ్, శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, చైర్మన్ ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ చంద్రహాస్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పసిపిల్లల విక్రయాల వ్యవహారంలో పాలమూరు లింక్‌పై అనుమానాలు, సంబంధాలు

**- పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి పసిపిల్లల విక్రయాలను అరికట్టాలి**

**మహబూబ్‌నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
పసిపిల్లల విక్రయాల వ్యవహారంలో పాలమూరు ప్రాంతానికి చెందిన కొందరి ప్రమేయంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హైదరాబాద్‌లో ఇటీవల ఓ పాలమూరు ప్రాంతానికి చెందిన మహిళ ల్యాబ్ టెక్నీషియన్ పట్టుబడినట్లు వచ్చిన సమాచారంతో ఈ వ్యవహారంపై మరిన్ని అనుమానాలు తలెత్తుతున్నాయి. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లలో ఆదమరచి నిద్ర పోతున్న బాలింతలే టార్గెట్ గా వారి వద్ద ఉన్న పసికందు చిన్నారులను దొంగతనగా అపహరించి, వారిని తెచ్చి లక్షల రూపాయలను వసూలు చేసి పిల్లలు లేని తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని విక్రయిస్తున్న ముఠా పాలమూరు జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న ఓ వ్యక్తి కి ఉన్న పరిచయాలను ఆసరాగా చేసుకుని పనిచేస్తోందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని పోలీసులు ఆ దిశగా కేసు విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నారుల ఇప్పిస్తామనే పేరుతో అమాయకులను ఆకర్షించి అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారా.? పిల్లలు లేని అభాగ్య తల్లిదండ్రులు ఎంత మందితో ఎన్ని లక్షల రూపాయలను వసూలు చేశారు…అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఎందుకంటే ఇటీవల హైద్రాబాద్ లోని చందా నగర్ పోలీస్ స్టేషన్ లో పసిపిల్లల విక్రయాల కేసులో పట్టుబడ్డ జిల్లా కేంద్రంలోని లిఓ ప్రముఖ హాస్పిటల్ లి లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్న ఓ మహిళ మహబూబ్‌నగర్‌ను కేంద్రంగా చేసుకుని హైదరాబాద్‌లో చిన్నారుల అపహరణ, విక్రయాలకు సంబంధించిన నెట్‌వర్క్ కొనసాగుతోందా అనే కోణంలో విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు. మహబూబ్‌నగర్‌లోని ప్రేమ్‌నగర్, పరిమళగిరి, మెట్టుగడ్డ ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు నివాస స్థావరాలను ఏర్పాటు చేసుకుని ఈ వ్యవహారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా పిల్లలు లేని తల్లిదండ్రుల నుంచి పసిపిల్లలను ఇస్తామని చెప్పి లక్ష, రెండూ లక్షల రూపాయల వరకూ వసూలు చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. పసిపిల్ల విక్రయాల ముఠా సభ్యులైన ల్యాబ్ టెక్నీషియన్, నిర్వాహకుల మధ్య ఉన్న “ఇల్లీగల్ “సంబంధాలపై కూడా పోలీసులు ఆరా తీయాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే, పై ఆరోపణలు, అనుమానాలు పోలీసుల దర్యాప్తులో నిర్ధారణ కావాల్సి ఉంది. చిన్నారుల భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశం కావడంతో పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజల నుంచి వస్తున్న డిమాండ్. ఈ వ్యవహారంలో మహబూబ్నగర్ పట్టణంలోని ఎవరెవరి హస్తం ఉందో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## BKM= టీం CSG వినాయకుడి లోగో ఆవిష్కరణ

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు ( సెప్టెంబర్ 08)**
గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణంలోని 28వ వార్డు శేరల్లీ వీధిలో కౌన్సిలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన దీఖవీ= టీం జూ+ వినాయకుడి లోగోను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చంద్రశేఖర్ మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు యాదవ్ నరహరి గౌడ్ నరహరి శ్రీనివాసులు నాయకులు కురుమన్న, వెంకటేశ్వర్‌రెడ్డి మాల శ్రీనివాసులు నరసింహులు, కిరణ్ చిరు నారాయణ రెడ్డి లోకేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతి సహకారంతో ఎల్-35నుండి నీటి విడుదల



**నడిగూడెం, సెప్టెంబర్ 08(మీడియా టుడే)–:**
కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి సహకారంతో సాగర్ నీటి ద్వారా ఎత్తిపోతలతో చెరువులు నింపుతున్నట్లు నడిగూడెం సహకార సంఘం మాజీ చైర్మన్ పుట్టా రమేష్ తెలిపారు. మంగళవారం బృందావపురం నాగార్జునసాగర్ ఎడమ కాలువకు అనుబంధంగా ఉన్న ఎల్ –35 ఎత్తిపోతల పథకం ద్వారా బృందావన పురం వేణుగోపాలపురం గ్రామాల చెరువుల నింపే కార్యక్రమంలో భాగంగా ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ నీటిని విడుదల చేయడం ద్వారా రెండు చెరువుల వండుతాయని, బోర్లలో బావులలో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు ఇబ్బందులు తొలు గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం ఇన్చార్జి పుట్ట వీరబాబు, రైతులు మన్యం వీరారెడ్డి, రణబోతు శ్రీనివాస్ రెడ్డి, కంబాల వీరబాబు, పుట్ట చంద్రయ్య, పుట్ట నరేష్, మామిడి శ్రీకాంత్, లిఫ్ట్ ఆపరేటర్లు మొక్క రాంబాబు, పుట్ట నాగయ్య, లస్కర్ నోసిన అంజి పాల్గొన్నారు.

# అప్రజాస్వామిక చర్యలను సహించం

**బీఆర్ఎస్ ఖానాపూర్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య.**



**ఖానాపూర్,మండలం సెప్టెంబరు 08 ,మీడియా టుడే .**
కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా ఖానాపూర్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య ఆరోపించారు. ఎర్రవల్లిలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇంటిని కాంగ్రెస్ కార్యకర్తలు ముట్టడించడం, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా పోలీసులు అడ్డుకోవడం బాధాకరమన్నారు. మహిళల పట్ల అనుచితంగా వ్యవహరించి అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ప్రజలు జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన సమాధానం చెబుతారని వెంకట నరసయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలన హిట్లర్ పాలనను తలపిస్తోందని విమర్శించారు. పోలీసులను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా పోరాటం నుంచి వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. కేసీఆర్ పర్యవేక్షణలో ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఉద్యమం ఆగదన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం మొత్తం కదిలినా, ఎంతమంది కార్యకర్తలను సమీకరించినా కేసీఆర్‌కు ఎలాంటి నష్టం చేయలేరని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవించాలని సూచించారు. ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధులను గౌరవించాలని, ముఖ్యంగా మహిళల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ప్రభుత్వం అప్రజాస్వామిక విధానాలను కొనసాగిస్తే తెలంగాణలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమంలో పాల్గొంటారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచులు మాద్రాజు వెంకన్న, దాసరి రమేష్, బాదరబోయిన నరేష్, కూస విమల–లింగమూర్తి, భానోత్ వీరన్న, బాధావత్ జ్యోతి–బాలకిషన్, గొంది సుజాత–నాగేశ్వరరావు, ఆబోతు శ్రీలత–అశోక్, లకావత్ వసంత–ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

**మహిళ ఎమ్మెల్యేల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా.. మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించి**

**, ధర్నా చేసి,నిరసన తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు - మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (సెప్టెంబర్ 08)**
గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేల మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు ప్రవర్తనను ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని వైయస్సార్ చౌక్ నుంచి అంబేద్కర్ చౌక్ వరకు పార్టీ శ్రేణులు మహిళలతో కలిసి,భారీ ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైటాయించి,పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా నిన్న బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సబితా ఇంద్రా రెడ్డిలపై జరిగిన వ్యవహారం పై తీవ్రంగా ఖండించదగినది అని అన్నారు. ప్రజల తరపున తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేయడం తప్పా..? హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉలిక్కిపడటం దారుణం అని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతిపక్ష పార్టీగా ప్రశ్నించడం మా బాధ్యత అని అన్నారు ప్రజా సమస్యలపై గొంతెత్తి నందుకు మహిళా ఎమ్మెల్యేల పట్ల ఇలాంటి వ్యవహారం చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అని వెల్లడించారు. సునీత లక్ష్మారెడ్డి సబితా ఇంద్రా రెడ్డి నల్లచీర ధరించి నిరసన తెలియజేస్తే ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరం? ఒక మహిళా ఎమ్మెల్యే చీరను పట్టుకుని లాగడం ఒకరి గొంతు పట్టుకొని అడ్డుకోవడం ఏ విధమైన సంస్కారం? మహిళలను గౌరవించాలని చెప్పే ప్రభుత్వమే ఇలా వ్యవహరిం చడం సభ్య సమాజం తలదిం చుకునే విషయమని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా మహిళా ఎమ్మెల్యేల పట్ల ఇలాంటి ఘటనలు జరగలేదని చెప్పుకునే స్థితి నుంచి తెలంగాణలో ఈ రోజు పరిస్థితి ఇంత దారుణంగా మారడం బాధాకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని సూచించారు పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష గొంతును అణచివేయడం మానుకోవాలని అన్నారు మహిళా ఎమ్మెల్యేపై జరిగిన ఈ వ్యవహారానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల గొంతుకను అణచలేరు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేపై జరిగిన దాడికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బాసు శ్యామల పద్మ



వెంకటేశ్వర రెడ్డి నాగర్ దొడ్డి వెంకట్రాములు జి.రాఘవేంద్ర రెడ్డి కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్ కమ్మరి సునీత రాము లత రామకృష్ణ చిత్తరి మంజుల రాణి కిరణ్ చంటన్న ఎచీ= జగదీష్ గువ్వల గోపాల్ నరసింహులు దుబన్న మోహన్ యాదవ్ సర్పంచులు సాకి డేవిడ్ సత్యాన్న కోటేష్ శ్రీనివాస్ గౌడ్ మోనేష్ మారోజు పటేల్ జనార్ధన్ రెడ్డి ఉప సర్పంచు బాసు గోపాల్ వెంకటేష్ నాయుడు లక్ష్మీకాంత్ రెడ్డి సి.కె.రంగన్న రాజారెడ్డి బీచుపల్లి గంజిపేట రాజు చక్రిధర్ రెడ్డి జాంపల్లి భరత్ సింహారెడ్డి అల్లపాడు ప్రతాప్ సోమశేఖర్ రెడ్డి బోయలగూడెం నాగరాజు రాజు నాయుడు రాజశేఖర్ శ్రీరాములు ముని నాగరాజు శివ రాముడు నరసింహులు శ్రీను యు.తిరుమలేష్ నాగరాజు మాలిక్ రాము సిద్దు తిమ్మన్న వెంకటేష్ రవి పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పణ

**వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనపై బీఆర్ఎస్ కన్నెర్ర -హామీలు అమలు చేయాలి -- ప్రజలకు న్యాయం చేయాలి!**

**పోలీసు నిర్బంధాలతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరు! -ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది!**



**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే సెప్టెంబర్ 8:**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం కొడకండ్ల మండలం పాకాల మెయిన్ రోడ్డు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు సింది రామోజీ, అభిమాన్ గాంధీ నాయిక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు బలంతో బీఆర్ఎస్ ఉద్యమాన్ని అణచలేరుసోమవారం రోజు జరిగిన అసెంబ్లీ ముట్టడి సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ తదితరుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును సింది రామోజీ తీవ్రంగా ఖండించారు. “ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై పోలీసు బలాన్ని ప్రయోగించడం అప్రజాస్వామికం. ముఖ్యంగా మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరు తీవ్రంగా ఖండించదగినది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని మార్చుకోవాలి.” అని ఆయన హెచ్చరించారు. “పోలీసు నిర్బంధాలు, కేసులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరు. హామీల అమలులో ఇంకా జాప్యం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో మరింత ఉధృతమైన ఉద్యమాలు చేపడతాం.” అని సింది రామోజీ స్పష్టం చేశారు. గత ఏడు రోజులుగా బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు నిర్వహించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, సోషల్ మీడియా వారియర్స్, రైతులు, పార్టీ అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే ఐక్యత, ఉత్సాహంతో భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. మాజీ జీసీసీ చైర్మన్ అభిమాన్ గాంధీ నాయక్, ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, మాజీ మండల రైతు కో–ఆర్డినేటర్ దికొండ వెంకటేశ్వర్ రావు, మండల బీఆర్ఎస్ పార్టీ కో–ఆర్డినేటర్లు దుబ్బాక భాస్కర్ రెడ్డి, జక్కుల విజయమ్మ––ప్రభాకర్, దేశగాని సతీష్ గౌడ్, గ్రామ ఇన్‌చార్జ్‌లు బాకీ ప్రేమ్ కుమార్, చెంచు రాజిరెడ్డి, కుందూరు అమరేందర్ రెడ్డి, కటారి కృష్ణమూర్తి, లక్ష్మక్క పెల్లి, సర్పంచ్ పానమాటిట్టి పరశురాములు, మాజీ రైతు కో–ఆర్డినేటర్ పుస్కురి సంపత్ రావు, ఉపసర్పంచ్‌లు శ్రీను, యాదవ్, రహీమ్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు సోమ్లా, నాయకులు ఎన్. సోమేశ్వర్ రావు, హరీష్, మంగ్యా, రణధీర్, శోభన్, శకర్, కొమురయ్య, శ్రీకాంత్, నరేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పశు ఔషధ బ్యాంక్ నకు ఔషధ విరాళం

**చలమల్ల వెంకటలక్ష్మారెడ్డి దాతృత్వం అభినందనీయం - - డా పి పెంటయ్య, అసిస్టెంట్ డైరెక్టర్**

**కోదాడ, సెప్టెంబర్ 08 (మీడియా టుడే)–:**
కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాల పశు ఔషధ బ్యాంక్ నకు తొమ్మిదవ విడతగా అయిదు వేల రూపాయల విలువైన పశు ఔషధాలను విరాళంగా అందించిన నీతి పారుదల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ మరియు శ్రీ సత్యసాయి సేవా సమితి ట్రస్ట్ జిల్లా సభ్యులు చలమల్ల వెంకట కక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ తొమ్మిది మాసాలుగా ప్రతీ నెల ఐదువేల రూపాయల విలువైన పశు ఔషధ విరాళంతో నోరులేని మూగ జీవాల ప్రాణ రక్షణకు అనునిత్యం పరితపిస్తున్న వెంకట లక్ష్మారెడ్డి దాతృత్వం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమములో వెటరినరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కంపాటి చంద్రకళ పాల్గొన్నారు.



# స్పీకర్‌పై వ్యాఖ్యలకు నిరసనగా కోస్గిలో కాంగ్రెస్ ర్యాలీ




**కోస్గి మీడియా టుడే సెప్టెంబర్ 8:**
అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌ను ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేస్తూ ఆయనపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోస్గి మున్సిపల్ టౌన్‌లో నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయకుమార్, కోస్గి మున్సిపల్ చైర్మన్ నాగులపల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీ రఘువర్ధన్ రెడ్డి, నారాయణపేట జిల్లా ఎస్సీ చైర్మన్ వెంకటయ్య, కోస్గి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఎం. వెంకటేష్, కోస్గి టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నర్సింహులు,కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మహిళా సాధికారతకు ‘స్త్రీనిధి’ వెన్నుదన్ను: అడిషనల్ డీఆర్‌డీఓ సూర్యారావు

**- ఉమ్మడి జిల్లా నూతన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ హీనా బేగం కు ఘన సన్మానం**



**సంగారెడ్డి:** ఉమ్మడి జిల్లా స్త్రీనిధి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా ఎన్నికై, జిల్లాకు గర్వకారణంగా నిలిచిన నూతన డైరెక్టర్‌కు సంగారెడ్డి జిల్లా సమాఖ్య కార్యాలయంలో ఘన సన్మానం జరిగింది. జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ సూర్యారావు గారు నూతన డైరెక్టర్‌ను శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఆర్‌డీఓ సూర్యారావు గారు మాట్లాడుతూ..మహిళల ఆర్థిక ఎదుగుదలకు, వారి స్వయం సమృద్ధికి స్త్రీనిధి సంస్థ ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తోందని కొనియాడారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ పాలనాపరమైన అనుభవంతో, అధికారుల అండదండలతో జిల్లాలోని మహిళా సంఘాల బలోపేతానికి విశేష కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో రుణాల సద్వినియోగం జరిగేలా చూస్తూ, జిల్లాను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో స్త్రీనిధి సంగారెడ్డి జిల్లా రీజనల్ మేనేజర్ శ్రీనాథ్ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు యోగేశ్వరి , కోశాధికారి మీనా మరియు జిల్లా ఉన్నతాధికారులతో పాటు,జిల్లాలోని స్త్రీనిధి సిబ్బంది తో పాటు పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన డైరెక్టర్‌కు శుభాకాంక్షల వర్షం కురిపించారు.

# పదవిలో ఉన్నా.. లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

**ఆదిభట్ల మాజీ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్**

**ఇబ్రహీంపట్నం, (మీడియా టుడే) సెప్టెంబర్ 8:**



నియోజకవర్గంలోని కొంగర కలాన్ ఎస్సీ వార్డులో గత కొంతకాలంగా బోరు ఎండిపోవడంతో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విషయం మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్త ఆర్తిక ప్రవీణ్ గౌడ్ దృష్టికి రావడంతో స్పందించి, సొంత ఖర్చులతో నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ “పదవిలో ఉన్నా.. లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా” అని తెలిపారు. బోరు ఏర్పాటు చేయడంతో కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ప్రవీణ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శేఖర్, లక్ష్మీపతి గౌడ్, చెన్నగల్ల నర్సింహ, హరి శంకర్, నర్సగల్ల జంగయ్య, రమేష్, దండిగ రాజు, చింటు యాదవ్, విజయ్‌తో పాటు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా బంద్ నిర్వహించిన ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు.

**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 8**



గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాల్సిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు జగిత్యాల పట్టణంలోని పలు ప్రైవేటు డిగ్రీ కళాశాలలు మంగళవారం నాడు బంద్ నిర్వహించినాయి. బంద్ సందర్భంగా విద్యార్థులకు తరగతులను పూర్తిగా బహిష్కరించి, కళాశాలలో పనిచేసే సిబ్బంది నల్ల రిబ్బన్ ధరించి,ప్రభుత్వ మొండి వైఖరికి నిరసన తెలిపినారు. నాలుగు సంవత్సరాలుగా వేలాదిమంది విద్యార్థుల యొక్క ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించకపోవడం వల్ల, అనేకమంది యజమాన్యాలు అప్పుల్లో కూరుకు పోయారని, వేలాదిమంది సిబ్బంది భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్య తీవ్రతను అర్థం చేసుకోని ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరినారు. కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ కొక్కుల రాజేందర్, అధ్యాపక బృందం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాత మధును వెంటనే సస్పెండ్ చేయాలి

**శాసన సభ నియమాలు రాజ్యాంగం విలువలు తెలియని వ్యక్తి తాత మధు**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
తెలంగాణ శాసనసభ స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులుతీవ్రంగా ఖండించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తాత మధు దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం దగ్ధం చేశారు. ఒక ఉన్నతమైన రాజ్యాంగం కల్పించిన పీఠంపై అధిరోహించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చిల్లర వ్యక్తులు మాట్లాడిన విధంగా దూషణ భాషను చేయటం రాజ్యాంగ విలువలను శాసనసభ మర్యాదలను భంగం పరిచినట్లేనని అలాంటి వ్యక్తులు శాసనసభలో అడుగుపెట్టే అర్హతను కోల్పోయారని మండిపడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవి కున్న గౌరవం ప్రతి ఒక్కరు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కు సంస్కారం లేని తాత మధును వెంటనే సస్పెండ్ చేసి దాంతో పాటు సభ్యత్వం రద్దుచేసి దళిత సమాజానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, స్థానిక సర్పంచి నండ్రు అశ్విని, ఎర్రుపాలెం మండల అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి , సర్పంచ్ నాగిరెడ్డి, వెంకటనారాయణ,కడెం శ్రీనివాసరావు, ఆత్మ ప్రసాద్, షేక్ ఇస్మాయిల్,ఎస్సీ సెల్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు, కంచర్ల వెంకట నరసయ్య, ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, బొబ్బిళ్ళ పాటి బాబురావు,వార్డ్ మెంబర్ అద్దంకి బాలరాజు, దేవరకొండ అనిల్ కుమార్, శభాష్,రాజీవ్ గాంధీ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి**

**భూపాలపల్లి/గణపురం మీడియా టుడే సెప్టెంబర్ 8**
గణపురం మండల కేంద్రంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత కల్వకుల చంద్రశేఖర రావు పై బహిరంగంగా మరణాన్ని కోరుతూ హింస చేయడానికి ప్రేరేపించేలా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ కుట్ర దారులపై భారతీయ న్యాయ సంహిత బిఎన్ఎస్ 2023 లోని సెక్షన్లు 196, 351(3), 352,353, మరియు 61 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ గణపురం పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ప్రతిపక్ష నేతకు, బెదిరింపులు హింసకు ప్రేరేపించే చర్యల నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 8 న షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ చేసిన వ్యాఖ్యలు ఆర్ టీవీ తెలుగు ద్వారా ఉచితంగా ప్రచారం కావడంతో పాటు సోషల్ మీడియాలో కూడా ప్రచారంలో ఉన్నాయి కేసీఆర్ నివాసం వెలుపల వెయ్యి డబ్బులతో ర్యాలీ ఎందుకు నిర్వహిస్తున్నారని ఆయనను ప్రశ్నించగా ఆయన మీడియాతో ఇలా చెప్పారు “కేసీఆర్ ఈ రాష్ట్రానికి పట్టిన పీడ అందుకే అతని చావును కోరుకుంటున్నాం” అన్న మాటలను పరిగణలోకి తీసుకొని అతనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జులై 2026న కొల్లాపూర్ వేదికగా, 2025లో ప్రతిపక్షనేతపై హింసకు ప్రేరేపించే విధంగా మాట్లాడిన విధానాలను పరిగణలోకి తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఇతర కాంగ్రెస్ నాయకులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం కార్యక్రమంలో కర్ణాకర్ రెడ్డి వెంట బిఆర్ఎస్ నాయకులు లక్ష్మీ నరసింహారావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఉడుత




సాంబయ్య, పేరాల దవేందర్ రావు, హాఫీజ్, మామిండ్ల సాంబయ్య,పబ్బ రవీందర్, గాజర్ల చింటూ,వాజీద్, మోటం సింహాచలం, రత్న నవీన్, తదితరులు ఉన్నారు

# అర్హులైన వారందరికీ బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించాలి

**బ్యాంకర్లు--అధికారులు సమన్వయంతో రుణాల పురోగతి సాధించాలి**

**ఆర్ఎస్ఈటీఐ శిక్షణ పొందిన వారికి స్వయం ఉపాధికి రుణాలు అందించాలి**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (సెప్టెంబర్ 08)**
గద్వాల జిల్లాలో అర్హులైన వారందరికీ విరివిగా రుణాలు అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన జిల్లా డిసిసి డిఎల్ఆర్సి కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇతర రుణ లక్ష్యాలను బ్యాంకులు సమన్వయంతో పనిచేస్తూ నిర్ణీత గడువులోగా పూర్తిస్థాయిలో సాధించాలన్నారు. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేసి,వారు పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లను ఆదేశించారు ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల పథకం, మత్స్యకారుల కేసీసీ(కిసాన్ క్రెడిట్ కార్డ్) రుణాల మంజూరులో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు క్రెడిట్--డిపాజిట్ నిష్పత్తి మార్చి 31న 228.74% ఉండగా, జూన్ 30న లి227.60%లిగా నమోదైనందున, దీనిని మరింత పెంచేలా రుణాల మంజూరును వేగవంతం చేయాలన్నారు. ప్రాధాన్యత రంగంలో మార్చి 31న రూ.5,743.98 కోట్ల లక్ష్యానికి రూ.3,463.10 కోట్లు (60.23%) సాధించగా, జూన్ 30న రూ.6,495.02 కోట్ల లక్ష్యానికి రూ.1,050.24 కోట్లు (16.17%) మాత్రమే సాధించడం జరిగిందన్నారు వ్యవసాయ రంగంలో మార్చి 31న రూ.4,979.08 కోట్ల లక్ష్యానికి రూ.3,652.98 కోట్లు (73.37%) సాధించగా, జూన్ 30న రూ.5,575.54 కోట్ల లక్ష్యానికి రూ.990.19 కోట్లు (17.75%) సాధించినట్లు తెలిపారు. రుణాల మంజూరును మరింత వేగవంతం చేయాలన్నారు. ఏమ్.ఎస్.యం.ఈ రంగంలో మార్చి 31న రూ.606 కోట్ల లక్ష్యానికి రూ.335.05 కోట్లు (55.29%),జూన్ 30న రూ.691.80 కోట్ల లక్ష్యానికి రూ.205.56 కోట్లు (29.71%) సాధించినందున పురోగతిని మరింత పెంచాలన్నారు ముద్ర రుణాలు హౌసింగ్ వ్యవసాయ రంగాలకు సంబంధించిన రుణాల మంజూరును మరింత పెంచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సదుపాయాలను మరింత విస్తరించాలని సూచించారు. ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపుల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల ద్వారా రుణాలు పొందడం వల్ల కలిగే ప్రతికూలతలు,వడ్డీ భారంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియోలు బాధితుల అనుభవాలు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీని వేగవంతం చేసి అర్హత ఉన్న అన్ని సంఘాలకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలన్నారు. యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో శిక్షణ పొందిన నైపుణ్యవంతులైన అభ్యర్థులకు రుణాలు మంజూరు చేసి,వారు స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. బ్యాంకర్లు,అధికారులు క్రమం




తప్పకుండా సమన్వయ సమావేశాలు నిర్వహించి,పథకాల అమలు, రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వార్షిక రుణ ప్రణాళిక 2026--27 పుస్తకాలను కలెక్టర్ బ్యాంకర్లతో కలిసి ఆవిష్కరించారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థపై అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎల్డిఎం శ్రీనివాసరావు ఇండియన్ నాబార్డ్ డీడీఎం మోహన్ రెడ్డి ఆర్బీఐ ప్రతినిధి శ్రీనివాసులు వెన్న,ఎస్బీఐ రీజినల్ మేనేజర్ శ్రీ చరణ్, యూనియన్ బ్యాంక్ డిప్యూటీ ఆర్.యం హరి కృష్ణ ఇండియన్ బ్యాంక్ డిజియం శ్రీనివాసులు, డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, డిఆర్డీఓ ముషాయిదా బేగం పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రామ లింగేశ్వర్ గౌడ్ ఉద్యానవాన శాఖ అధికారి రాజ్ కుమార్ మత్స్య శాఖ అధికారి షకీల భాను వివిధ శాఖల జిల్లా అధికారులు,ఆయా బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో ఇస్లావత్ సేలి మృతి

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు**

**త్రిపురారం మండలం రాజేంద్రనగర్ గ్రామంలో విషాద ఘటన**

**త్రిపురారం సెప్టెంబర్ 8 మీడియా టుడే (నల్గొండ జిల్లా బ్యూరో)**
త్రిపురారం మండలం రాజేంద్రనగర్ గ్రామంలో విద్యుత్ ఘాతానికి గురై ఇస్లావత్ సేలి మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విషాదకర ఘటన విషయం తెలుసుకున్న త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంటనే రాజేంద్రనగర్ గ్రామానికి చేరుకుని, మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఇస్లావత్ సేలి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, పూడ్చలేని విషాదమని అన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబం ఒంటరిగా లేదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి అండగా నిలుస్తారని భరోసా ఇచ్చారు. ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచి వారికి ధైర్యం కల్పించడం తమ బాధ్యతగా భావిస్తామని నాయకులు పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి మనోధైర్యం కలగాలని, ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు విద్యుత్ భద్రతా చర్యలపై మరింత దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలంపల్లి జానయ్య ముడిమల్ల బుచ్చి రెడ్డి చంద్రారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నర్సిరెడ్డి గారు, అనంత రెడ్డి వెంకట్



రెడ్డి వీరయ్య , కొండా భాస్కర్ బిట్టు రవి గగినేపల్లి చంద్రారెడ్డి అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మీడియా టుడే

బుధవారం,సెప్టెంబర్ 9, 2026

# ప్రైవేట్ వ్యక్తితో ధరణి రిజిస్ట్రేషన్లు



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ, సెప్టెంబరు08:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తహసీల్దార్ కార్యాలయంలో ధరణి రిజిస్ట్రేషన్లు చేస్తున్న ప్రైవేట్ వ్యక్తి జూనియర్ అసిస్టెంట్ లాగిన్ తో రిజిస్ట్రేషన్ చేస్తున్న వైనం అడిగితే ఆఫీసు ఉద్యోగినంటున్న ప్రైవేటు వ్యక్తి దగ్గరుండి రిజిస్ట్రేషన్లు చేయిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ పనిచేసే వాళ్లు లేకపోవడంతో ప్రైవేట్ వ్యక్తితో చేయిస్తున్నామంటున్న తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్.

# మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం చిల్కనగర్ డివిజన్ కమిటీ ఎన్నిక



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జరుగుతున్న సంస్థాగత నిర్మాణాల్లో భాగంగా చిలకనగర్ ఖ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మండల ఇంచార్జ్ కోరపాక అంజి మాదిగ అధ్యక్షత వహించారు సీనియర్ నాయకులు అంతగాళ్ల అశోక్ మాదిగ మరియు సీనియర్ నాయకులూ సమన్వయం చేసారు జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీరూా ఉద్యమాన్ని బలోపేతం చేసి రానున్న రోజుల్లో ప్రజా సమస్యలమీద సాంఘిక , ఆర్థిక , సామాజిక అసమానతలు లేకుండా ఫూలే , అంబేద్కర్ , జగ్జీవన్ , కాన్షిరాం లా ఆశయాలు సాధనకై సమసమాజ స్థాపనకై నూతన నాయకులుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మేడిపల్లి మండల కేంద్రంగా పని చెయ్యాలని సమిష్టగా అందరూ కృషిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నూతన ఎమ్మార్పీఎస్ చిలకనగర్ డివిజన్ జెర్రిపోతుల బాలకిషన్ మాదిగ ,అధికార ప్రతినిధిగా పొట్ట వినోద్ మాదిగ , ప్రధాన కార్యదర్శిగా కానుకుంట్ల అనిల్ , ఉపాధ్యక్షులుగా గంధమల్ల నరేష్ ,కోశాధికారిగా పానుగంటి నాగరాజు , సహాయ కార్యదర్శిగా యెర్ర రాజు మరియు కార్యవర్గ సభ్యులని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ,యువత పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల తీరుపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

**మహిళా ఉద్యోగులు ఉన్న అసెంబ్లీలో చొక్కాలు విప్పుకుని**

**అసభ్యంగా ప్రవర్తించడం సిగ్గుచేటు:**

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..**



**మీడియాటుడే స్టేట్ బ్యూరో సెప్టెంబర్ 08:**
తెలంగాణ అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలపై తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ఆధ్వర్యంలో మహిళా ఎమ్మెల్యేలు తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సహచర మహిళా ఎమ్మెల్యేలతో కలిసి మహిళా కమిషన్‌ను కలిసి ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి దేవాలయంగా భావించే అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు తీవ్రంగా బాధించిందని అన్నారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, మహిళా ప్రజాప్రతినిధులు ఉన్న ప్రదేశంలో చొక్కాలు విప్పుకుని బహిరంగంగా నిరసన వ్యక్తం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, ఇది అత్యంత సిగ్గుచేటైన ఘటన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ వంటి అత్యున్నత ప్రజాస్వామ్య వేదికపై సభ్యులు తమ నిరసనను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలని, కానీ హద్దులు దాటి అసభ్యకరంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా శాసనసభ స్పీకర్‌ను అసభ్యకరమైన పదజాలంతో దూషించడం మరింత బాధ కలిగించిందని యశస్విని రెడ్డి అన్నారు. సభకు అధ్యక్షత వహించే స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్క శాసనసభ్యుడిపై ఉందని, రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగత దూషణలకు దిగడం సరైన పద్ధతి కాదని స్పష్టం చేశారు. మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాలను తేలికగా తీసుకోకూడదని, అసెంబ్లీలో జరిగిన ఈ ఘటనపై సమగ్రంగా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మహిళా సాధికారత, మహిళల గౌరవం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని, మహిళలను అవమానించే ఎలాంటి ప్రవర్తననైనా సహించేది లేదని యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో పాటు పలువురు మహిళా ఎమ్మెల్యేలు పాల్గొని, అసెంబ్లీలో చోటుచేసుకున్న ఘటనపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.

# అయ్యా గీ రోడ్లు యమ పురికి ధారాయే జర చూడండ్రి సారూ!

**దుబ్బాక--మునిపంపుల గ్రామాల్లో రోడ్డు గుంతలను వెంటనే పూడ్చాలి**

**ప్రమాదకరంగా మారిన రోడ్డు గుంతలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి**

**ఆర్‌డబి కార్యాలయంలో అధికారులు అందుబాటులో లేకపోవడంతో డీఈ కాళీ కుర్చీకి వినతిపత్రాలు ఇచ్చి సీపీఎం సర్పంచుల వినూత్న నిరసన**





**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే, సెప్టెంబర్ 08:రామన్నపేట,ప్రతినిధి**
రామన్నపేట మండలంలో దుబ్బాక--మునిపంపుల గ్రామాల మధ్య అస్తవ్యస్తంగా మారి ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డు గుంతలను వెంటనే పూడ్చి, ప్రజల సమస్యను పరిష్కరించాలని మునిపంపుల, దుబ్బాక గ్రామాల సర్పంచులు బొడ్డుపల్లి వెంకటేశం, గట్టు నర్సింహా డిమాండ్ చేశారు. రోడ్డు మరమ్మతుల విషయంలో పలుమార్లు సంబంధిత ఆర్‌డబి అధికారులను కలిసి విన్నవించినప్పటికీ అధికారులు అందుబాటులో లేకపోవడం, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడాన్ని నిరసిస్తూ సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. అధికారులు కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో ఆర్‌డబి డీఈ ఖాళీ కుర్చీకి వినతిపత్రాలు సమర్పించి నిరసన వ్యక్తం చేశారు. ప్రజలు నిత్యం ప్రయాణించే ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయని, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, ప్రయానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన రోడ్డు గుంతలను పూడ్చడంలో ఆర్‌డబి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం నిదర్శనమన్నారు. ప్రజల సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, పాదయాత్ర, ధర్నాలు, వినతి పత్రాలు అందించి నిరసనలు చేసినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రెండు రోజుల్లో రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించకపోతే ఆయా గ్రామాల ప్రజలను సమీకరించి నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని, ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత ఆర్‌డబి అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యుడు మేడి గణేష్, డీవైఎఫ్ఐ జిల్లా నాయకుడు గుండాల నరేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, వేముల మల్లేశం, కంబాలపల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అవమానిస్తే ఊరుకోం

**అసెంబ్లీకి రమ్మంటారు.వస్తుంటే అడ్డుకుంటారు. - మహిళలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలి.**

**సూర్యాపేటలో వెయ్యి మంది మహిళలతో ధర్నా, రాస్తారోకో.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 08 (మీడియా టుడే):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దుశ్శాసన పాలనకు తెరపడే రోజు దగ్గరలోనే ఉందని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ హెచ్చరించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వెళ్తుంటే పోలీసులతో అడ్డుకోవడాన్ని నిరసిస్తూ మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద సుమారు వెయ్యి మంది మహిళలు, బీఆర్ఎస్ నాయకులు నల్లచొక్కాలు ధరించి జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ మహిళా ప్రజాప్రతినిధులు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండించారు. రేవంత్‌రెడ్డి, మహిళల పట్ల నీకున్న సంస్కారం ఇదేనా? మహిళలను అవమానించడమే ప్రజాపాలనా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడంపై మహిళలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని చెబుతున్న ముఖ్యమంత్రి.. తాము అసెంబ్లీకి వస్తుంటే పోలీసులతో అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, మహిళలకు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రూ.37.81 కోట్లు మంజూరు చేయించిన జగ్గారెడ్డి

**37.81 కోట్ల నిధులు మంజూరు చేస్తూ సోమవారం జివో విడుదల చేసిన నీటిపారుదల శాఖ**

**నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లకు కృతజ్ఞతలు తెలిపిన జగ్గారెడ్డి**

**3000 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగు నీర**



**సంగారెడ్డి జిల్లా, మీడియా టుడే బ్యూరో, సెప్టెంబర్ 8.**
సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి మూడు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధునీకరణ పనులకోసం నీటి పారుదల శాఖ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతిపాదనలకు ఆమోదిస్తూ రూ 37.81 కోట్లు మంజూరు కు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ నీటిపారుదలశాఖ జీవో విడుదల చేసింది. గంగ కత్వ కాలువకు నిధులు మంజూరు పై జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల ఆనందం వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు 15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వ కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చు.

# చిగురుమామిడి మండలానికి "తెలంగాణ పబ్లిక్ స్కూల్" మంజూరు




**చిగురుమామిడి మండల రిపోర్టర్ మీడియా టుడే , సెప్టెంబర్ 08**
మంగళవారం రోజు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ చిగురుమామిడి మండల కేంద్రంలో మంజూరు చేసినందుకు . ఎన్ ఎస్ యు ఐ (చీూఖ×)మండల అధ్యక్షులు పచ్చిమట్ల అజయ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బాణసంచా కాలుస్తూ స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపు కున్నారు ఈ సంధర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్రమంతటా అధునాతమైన విద్య అందిచిలే పేద పిల్లలకు భవిషత్తు కొరకై 1 వ. తరగతి నుండి .12 వ.తరగతి వరకు ఒకే దగ్గర విద్య అందించేలా నిర్వహిస్తున్న ' తెలంగాణ పబ్లిక్ స్కూల్ (౧ఴూ) ను .బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో 9,62,00000 రూపాయల మంజూరు చేసి చిగురుమామిడి మండల కేంద్రంలో స్థాపించబోతునందు కు.17 గ్రామాల ప్రజలు విద్యార్థులు పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ( ఎఎంసి )వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందే సురేష్ ,గ్రామ సర్పంచ్ ఆకావరం భవాని శివప్రసాద్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ కుత్బొద్దిన్,డీసీసీ కార్యదర్శులు సంబారి బాబు ,బడుకొలు దేవందర్ రెడ్డి , చిటుమళ్ళ రవీందర్ ,జిల్లా నాయకులు వంగర మల్లేశం , గోకురి మురారి రెడ్డి , షోశల్ మీడియా మండల కోఆర్డినేటర్ జిల్లెల్ల రమేష్ మండల సీనియర్ నాయకులు పుల లచ్చిరెడ్డి పోలు శ్రీనివాస్ , పచ్చిమట్ల జగన్ , ఒంటల రాజిరెడ్డి ,భగవాన్ ప్రసాద్, బొమ్మగాని వేంకటేశ్వర్ గౌడ్ , గ్రామ అధ్యక్షులు. వడియల సుధాకర్ రెడ్డి , కునా బాలయ్య వడియాల సంతోష్ రెడ్డి, శివంజనేయులు, గుడిసె అర్జున్ ,దంతనోజు కిషోర్ , కవ్వంపెల్లి సంజీవ్ సత్యనారయణ రెడ్డి ,దోమ తిరుపతి రెడ్డి,నరసింహా రెడ్డి, బలా కృష్ణచారి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు విద్యార్దులు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులో ఉద్రిక్తత బి ఆర్ ఎస్ నేతలకు తీవ్ర గాయాలు

**మర్కుక్, సెప్టెంబర్ 08 (మీడియా టుడే)**





కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడి నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసే క్రమంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది.పోలీసులు అరెస్టు చేస్తుండగా జరిగిన తోపులాటలో మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మర్కూక్ మండల సర్పంచ్ ల పోరం అధ్యక్షులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ బీఆర్ఎస్ నేతలకు తీవ్ర గాయాలు అయ్యాయి గాయపడిన వారిని స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు.పోలీసుల దురుసు ప్రవర్తన వల్లే తమ నేతలకు గాయాలయ్యాయని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తోందనిమండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని, తమ నేతలను గాయపరుస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## కేసీఆర్ ఫామ్ హౌస్ ముట్టడికి కాంగ్రెస్ పిలుపు - మండలంలో టెన్షన్.. బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టు



**మర్కూక్ ,సెప్టెంబర్ 8,మీడియా టుడే**

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని పిలుపునివ్వడంతో మండలంలో తీవ్ర ఉద్విగ్న వాతావరణం నెలకొంది.

కాంగ్రెస్ నేతల పిలుపుతో అప్రమత్తమైన పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ పరిసరాల్లో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, మండలంలోని బీఆర్ఎస్ నేతలను, ముఖ్య కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టు చేశారు.కాంగ్రెస్ నేతల ఫామ్ హౌస్ ముట్టడి యత్నాన్ని అడ్డుకునేందుకు పోలీసులు ఫామ్ హౌస్ కు వెళ్లే అన్ని దారుల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు గట్టి నిఘా ఉంచారు.బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులపై ఆ పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి మంగమ్మ రామచంద్రం, మాజీ ఎంపీపీ పండు గౌడ్, టిఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు తుమ్మల కనకయ్య, ప్రధాన కార్యదర్శి కవితా రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సబితా కరుణాకర్ కమ్మరి బాలరాజు, బాల చారి, చింతకాయల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కావొద్దు

### -నోటీసుల జారీ, ధృవీకరణ, డాక్యుమెంట్ల అప్‌లోడ్ ప్రక్రియను వేగవంతం చేయాలి.- - జిల్లా కలెక్టర్ ప్రియాంక.

**నారాయణపేట, సెప్టెంబర్ 8, మీడియా టుడే ప్రతినిధి:**



ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు.మంగళవారం ధన్వాడ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా పరిశీలన ప్రక్రియపై సంబంధిత ఎన్నికల అధికారులు, ఏ ఈ ఆర్ వో లు, బీ ఎల్ వో లతో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ ఎన్ని నోటీసులు జారీ చేస్తున్నారు, ఎంతమంది నుంచి అవసరమైన డాక్యుమెంట్లు స్వీకరిస్తున్నారు, ఎన్ని కేసులు పెండింగ్‌ల. ఉన్నాయి అనే వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నోటీసు జారీ చేసిన వెంటనే సంబంధిత ప్రక్రియను పూర్తి చేసి, వివరాలను యాప్‌లో ఎలాంటి జాప్యం లేకుండా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు.అభ్యర్థి తప్పనిసరిగా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేని సందర్భాల్లో నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలోనే ధృవీకరణ ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. అవసరమైన ఫోటోలు, ధృవీకరణ వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు.ప్రతి ఏ ఈ ఆర్ వో కు కేటాయించిన పోలింగ్ స్టేషన్ల సంఖ్య, వాటి పరిధిలో ఉన్న పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి ఫాలోఅప్‌ను వేగవంతం చేయాలని ఆదేశించారు.బీ ఎల్ వో డిక్లరేషన్, ధృవీకరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతున్నదా లేదా పరిశీలించాలని, నిబంధనల ప్రకారం అవసరమైన చోట అభ్యర్థి/ఓటరుతో పాటు సంబంధిత ఇన్‌చార్జి, బీ ఎల్ వో కలిసి గ్రూప్ ఫోటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారా అని తనిఖీ చేయాలని సూచించారు.అవసరమైన 11 రకాల డాక్యుమెంట్లలో నిబంధనలకు అనుగుణంగా ఏదైనా ఒక చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్ సమర్పించినా, దానిని పరిశీలించి తదుపరి ప్రక్రియ చేపట్టాలని తెలిపారు.అదేవిధంగా అన్ మ్యాప్డ్ ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలించాలని, మ్యాపింగ్ ఎందుకు పూర్తి కాలేదో కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ మ్యాప్డ్ కేసులతో పాటు ఇతర రకాల నోటీసులు, పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను కూడా స్పష్టంగా గుర్తించి, వాటిపై నిర్దిష్ట కార్యాచరణ చేపట్టాలని సూచించారు.క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా కొంతమంది ఓటర్లను నేరుగా అడిగి వారి ఓటరు వివరాలు సంబంధిత పోలింగ్ స్టేషన్‌కు సక్రమంగా మ్యాపింగ్ అయ్యాయా లేదా జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు.ఓటరు జాబితా పరిశీలనలో వేగం, ఖచ్చితత్వం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, అర్హత కలిగిన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.

### షాద్ నగర్ ఎమ్మెల్యే శంకరయ్య పై చిలుకూరు మండల పోలీస్ స్టేషన్లో

## కేసు నమోదు చేయించిన చిలుకూరు మండల బి ఆర్ ఎస్ నాయకులు




**చిలుకూరు :-సెప్టెంబర్ 8 (మీడియా టుడే )**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై బహిరంగ మరణాన్ని కోరుతూ హాని చేయడానికి ప్రేరేపించేలా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్య మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై ఇతర కుట్ర దారులపై భారత న్యాయ సంహిత 2023 లోని సెక్షన్ల అయిన 196, 351-3, 352, 353 మరియు 61 కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని చిలుకూరు ఎస్సై బండి మోహన్ బాబు కి విషయం తెలియపరిచి స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అయినా నాగరాజుకి బిఆర్ఎస్ నాయకులు పిటిషన్ ఇవ్వడం జరిగింది ప్రతిపక్షనేతని కొల్లాపూర్ సభలో ఇదే తరహా వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు ముఖ్యమంత్రి మరియు అధికార పార్టీ ఎమ్మెల్యే నుంచి దాదాపు ఒకే విధమైన వ్యాఖ్యలు కొనవృతం కావడం వల్ల రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న ప్రతిపక్ష నేత మరణాన్ని బహిరంగంగా కోరే విధంగా వ్యాఖ్యలు సాధికరించే సమన్వయ పూర్వక చర్య జరుగుతుందని ఫిర్యాదు గారు ఆరోపిస్తున్నారు . ఈ చర్య ముఖ్యమంత్రి ఆదేశాలు మరియు అనుమతితో జరిగిందని కూడా ఫిర్యాదులు పేర్కొనబడినది ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు అక్కినపల్లి జానకి రామాచారి బట్టు శివాజీ,బానోతు వాసు తాళ్లూరి శ్రీనివాస్,గన్న కోటేశ్వర్ వర్మ,షేక్ జానీ, షేక్ పాషా, అల్సాకాని జనార్ధన్,షేక్ షాకిర్ పాషా,దాసరాజు వీరబాబు, పిల్లుట్ల వెంకయ్య, మేకపోతుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర కార్మిక సలహా బోర్డు నుండి ప్రముఖ సంఘాల తొలగింపు దారుణం

### సీఐటీయూ ఆగ్రహం -కార్మిక హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వంపై నిరసన హోరు

**?గరిడేపల్లి: సెప్టెంబర్ 8: మీడియా టుడే:**

కేంద్ర కార్మిక సంఘాల సలహా బోర్డు నుండి సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ వంటి ప్రధాన కార్మిక సంఘాలను ఏకపక్షంగా తొలగించడం అత్యంత దారుణమని, ఇది కార్మికుల పొట్టకొట్టే చర్యేనని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకోబ్ విమర్శించారు. మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గరిడేపల్లి మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు.?ఈ సందర్భంగా షేక్ యాకోబ్ మాట్లాడుతూ... కార్మికుల తరఫున గళమెత్తే కీలక సంఘాలను సలహా మండలి నుండి తప్పించి, ప్రభుత్వానికి కొమ్ముకాసే ఒకటి రెండు నామమాత్రపు సంస్థలతో బోర్డును నడిపించాలని చూస్తుండటం దుర్మార్గమన్నారు. కార్మిక చట్టాలను నీరుగారుస్తూ యజమానులకు ఊడిగం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించారు.?తక్షణమే పాత సంఘాలను పునరుద్ధరించాలి?కేంద్ర కార్మిక సలహా బోర్డులో వెంటనే సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ సంఘాలకు యథావిధిగా భాగస్వామ్యం కల్పించాలని, లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.?ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జీపీ యూనియన్ అధ్యక్షుడు కొండ సైదులు, గౌరవాధ్యక్షుడు గోపగాని సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రావుల వెంకన్న, బొంత వెంకటరెడ్డి, నాయకులు మంది ఉమ, మచ్చ సైదమ్మ, మేకపోతుల సైదులు, లక్ష్మమ్మ, పాండు, భాస్కర్, నెహ్రూ, వెంకటేశ్వర్లు, సరిత తదితర కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎర్రవల్లిలో బి ఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ రాజకీ యం

**కెసిఆర్ ఫామ్ హౌస్ చుట్టూ భారీ బందోబస్తు - కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి కాంగ్రెస్ యత్నం, అడ్డుకున్న పోలీసులు**

**తోపులాటలో గాయపడ్డ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి - పోటా పోటీగా కెసిఆర్, రేవంత్ రెడ్డి ల దిష్టిబొమ్మ లు దహనం**



**మర్కుక్, సెప్టెంబర్ 08, మీడియా టుడే**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం వరదరాజపూర్, ఎర్రవల్లి యూసఫ్ ఖాన్ పల్లి గ్రామాల్లో సోమవారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం ముట్టడికి కాంగ్రెస్ నేతలు భారీగా తరలిరావడంతో రాజకీయంగా హై టెన్షన్ వాతావరణం ఏర్పడింది.సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు అంక్షారెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పుళ్లు, జై కాంగ్రెస్ నినాదాలతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ వైపు ర్యాలీతో ముట్టడిచ్చారు. ఎమ్మెల్సీ తాతా మధు ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఈ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ నేతలు తెలిపారు.ముందస్తు సమాచారం అందడంతో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎర్రవల్లి, వరదరాజపూర్, యూసుఫ్ ఖాన్ పల్లి పరిసరాల్లో భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బారికేడ్లు ఏర్పాటు చేసి కాంగ్రెస్ శ్రేణులను వరదరాజపూర్ శివారులోనే అడ్డుకున్నారు . పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య తోపులాట, తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది.అదే సమయంలో వరదరాజపూర్ గ్రామం రాజకీయ రణరంగంగా మారింది. బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ గా పరిస్థితి మారిపోయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు దహనం చేశారు. దీనికి ప్రతీకారంగా కేసీఆర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. ఒకరిపై ఒకరు పరస్పర నినాదాలతో గ్రామం దద్దరిల్లింది. ఆగ్రహంతో కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ నేతలకు చెప్పులు చూపించి నిరసన తెలిపారు.పరిస్థితి చేయిదాటకుండా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లో 144 సెక్షన్ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షులు గుర్రాల నరసింహులు ఉపాధ్యక్షులు బబురు మల్లేశం గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ కనకయ్య గౌడ్, చబర్తి సర్పంచ్ రకం యాదగిరి, వరదరాజపురం సర్పంచ్ మాడమైన కిష్టయ్య, ఉప సర్పంచ్ కొంతం కిషన్ ,అంతాని ప్రభాకర్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ కౌన్సిలర్ గుంటుక శీను ముదిరాజ్ , రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 08:రామన్నపేట,ప్రతినిధి**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం కార్యక్రమాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంచార్జ్ ప్రిన్సిపల్ ఆచార్య ఆర్. రత్నమంజుల మాట్లాడుతూ విద్య విజ్ఞానంతో పాటు వివేకాన్ని అందిస్తుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా విచ్చేసిన తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికీ చదువుకు నోచుకోని వారు చాలామంది ఉన్నారని, ప్రతి ఒక్కరికి చదువు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.విద్యాహక్కు చట్టం ప్రకారం చదువుకునే వయసు కలిగిన ప్రతి విద్యార్థి పాఠశాలలోనే ఉండాలని, అందుకు ప్రభుత్వాలు విద్యకు ఎక్కువ బడ్జెట్ కేటాయించి సంపూర్ణ అక్షరాస్యత సాధించేంతవరకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ అక్షరాస్యతతో పోల్చినప్పుడు తెలంగాణ అక్షరాస్యత తక్కువగా ఉన్నదని తెలంగాణ రాష్ట్రం విద్యారంగానికి ఎక్కువ బడ్జెట్ కేటాయించి అందరికీ విద్య అందేలాగా కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు 'డిజిటల్ లిటరసీ' అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ జె. చిన్నబాబు,డాక్టర్ జి.సునీత, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి, కిషన్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్. లక్ష్మీ నీలిమతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా స్వీకరించిన పోతులపల్లి కమలాకర్

**చిన్నంబావి మీడియా టుడే సెప్టెంబర్ 8**

బెక్కెం గ్రామానికి చెందిన పోతులపల్లి కమలాకర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోడాక్టరేట్ సాధించారు. సెప్టెంబర్ 8న ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్,ఉస్మానియా విశ్వవిద్యాలయ ఛాన్సలర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా చేతుల మీదుగా ఆయన పీహెచ్‌డీ పట్టాను స్వీకరించారు.ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగంలో సౌర విద్యుత్, పవర్ మేనేజ్‌మెంట్ అంశంపై పరిశోధన చేసి కమలాకర్ డాక్టరేట్ సాధించారు. బెక్కెం గ్రామం నుంచి ఉన్నత విద్యలో రాణించి డాక్టరేట్ సాధించడం పట్ల గ్రామస్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే సైజు బూట్లు. తల్లిదండ్రుల ప్రశ్న



**నారాయణఖేడ్** నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఒకే సైజు బూట్లను పంపిణీ చేయడంపై తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.సాధారణంగా 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే విద్యార్థుల వయస్సు సుమారు 5 నుంచి 12 ఏళ్ల వరకు ఉంటుంది. వయస్సును బట్టి పిల్లల పాదాల సైజులు మారుతూ ఉంటాయి. అయితే విద్యార్థులందరికీ 3వ నంబర్ బూట్లనే పంపిణీ చేయడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.పిల్లల పాదాల సైజుకు అనుగుణంగా బూట్లను సైజుల వారీగా పంపిణీ చేయాలని వారు కోరుతున్నారు. సరిపోని బూట్లతో విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని, ప్రభుత్వం ఈ విషయాన్ని పునఃపరిశీలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయంపై ఖేడ్ ఎంఈఓ విశ్వనాథ్‌ను ప్రశ్నించగా.. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు 3వ నంబర్, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు 7వ నంబర్ బూట్లు సరఫరా అయ్యాయని తెలిపారు.

# గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసిన వలిగొండ ఎస్సై : శ్రీకాంత్ రెడ్డి

మీడియా టుడే వలిగొండ సెప్టెంబర్ : 08



వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖల ముందస్తు అనుమతులు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రత దృష్ట్యా పలు సూచనలు జారీ చేశారు.

**ముందస్తు అనుమతి తప్పనిసరి**

గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్, విద్యుత్ శాఖ, మరియు మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారుల నుండి ముందస్తు అనుమతి పత్రాలను పొందాలి.ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా రోడ్లపై రాకపోకలకు ఇబ్బంది కలిగేలా, వాహనాల రాకపోకలను అడ్డుకునేలా మండపాలను ఏర్పాటు చేయకూడదు.డీజేలపై నిషేధం ధ్వని కాలుష్యం: రాత్రి వేళల్లో సుప్రీంకోర్టు నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయం దాటిన తర్వాత మైకులు, ధ్వని కాలుష్య కారక పరికరాలను వాడకూడదు. డీజేల వాడకంపై కఠిన నిబంధనలు వర్తిస్తాయి.భద్రతా చర్యలు, సీసీ కెమెరాలు ప్రతి మండపం వద్ద నిర్వాహకులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి. రాత్రి వేళల్లో మండపం వద్ద కనీసం ఇద్దరు లేదా ముగ్గురు నిర్వాహకులు తప్పనిసరిగా కాపలా ఉండాలి. పోలీస్ స్టేషన్ నుండి తప్పకుండా అనుమతులు తీసుకోవాలని ఎస్సై తెలిపారు. శోభయాత్ర సమయంలో ఎవరైనా శాంతి భద్రతలకూ విఘాతం కలిగించినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# బుల్లెట్ ట్రైన్ సాధన దీక్షకు ఆర్యవైశ్య సంఘం మద్దతు



**సూర్యాపేట, సెప్టెంబర్ 08 (మీడియా టుడే):**
సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధన కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలకు పట్టణ ఆర్యవైశ్య సంఘం మద్దతు తెలిపింది. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతుబజార్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.సాయంత్రం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై బెలిదె శ్రీనివాసులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ కంపెనీ ఎండీ మీలా మహదేవ్ దీక్షకు మద్దతు తెలిపి పాల్గొన్న వారికి పూలమాలలు వేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, గండూరి ప్రకాష్, జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, ధర్మార్జున్, ఊర రామ్మూర్తి యాదవ్, రాపర్తి శ్రీనివాస్, మొరిశెట్టి కోటేశ్వరరావు, బూపతి రాములు, మిర్యాల వెంకటేశ్వర్లు, చల్లమల్ల నరసింహ తదితరులు పాల్గొన్నారు.ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పల సత్యనారాయణ, బిక్కుమల్ల కృష్ణ, ఉప్పల శ్రవణ్‌కుమార్, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, చల్లా లక్ష్మయ్య, తోట శ్యామ్‌ప్రసాద్, కర్నాటి రవి, మిట్టపల్లి రమేష్, తాళ్లపెల్లి రామయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్ బెలిదె రాధ, సెక్రటరీ లకుమారపు పద్మజ తదితరులు పాల్గొన్నారు.అలాగే జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంపటి మధు ఆధ్వర్యంలో పలువురు రైస్ మిల్లర్లు దీక్షా శిబిరాన్ని సందర్శించి బుల్లెట్ ట్రైన్ సాధన ఉద్యమానికి సంఘీభావం తెలిపారు.

# మీ-సేవా కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు

**పౌరులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించాలి**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు జిల్లా**



**ములుగు జిల్లా సెప్టెంబర్08(మీడియా టుడే)**
ములుగు జిల్లాలోని మీ-సేవా కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శ కాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలను అందించాలని శ్రీ సిహెచ్. మహేందర్ జీ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు గారు, మీ-సేవా నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశారు. మీ-సేవ సేవల పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల కంటే అధికంగా వసూలు చేయడం, అనధికార మధ్యవర్తిత్వానికి పాల్పడటం, ప్రజల నుంచి అధిక మొత్తాలను వసూలు చేయడం వంటి చర్యలను ఇకపై ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు.

**ఫిర్యాదు వస్తే విచారణ -- నిరూపితమైతే శాశ్వత రద్దు::**
మీ-సేవా కేంద్రంపై అధిక రుసుముల వసూళ్లు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపడతామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. విచారణ సమయంలో అవసరమైతే సంబంధిత కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తామని, ఆరోపణలు నిజమని తేలితే మీ-సేవా ఫ్రాంచైజీ/అనుమతిని శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.మీ-సేవా కేంద్రాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఏర్పాటు చేసినవని, వాటి విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి మీసేవ కేంద్ర నిర్వాహకుడి పై ఉందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతో, నిజాయితీతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని వారు సూచించారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఎలక్ట్రానిక్స్ సర్వీస్ డెలివరీ (జూణ) గైడెన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ప్రజలతో ప్రతి సందర్భంలోనూ మర్యాద పూర్వకంగా, సహనంతో మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి అని సూచించారు.ప్రజల పట్ల దురుసు ప్రవర్తన లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించి పునరావృత ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి, తగిన చర్యలు తీసుకోబడతాయి.మీసేవ కేంద్రాన్ని సాంకేతిక లేదా వ్యతిగతమైన కారణాల వలన తాత్కాలికంగా లేదా శాశ్వతంగా మూం వేయాల్సి వస్తే ముందస్తుగా జిల్లా పరిపాలనకు సమాచారం అందించాలి. ఏందస్తు సమాచారం లేకుండా కేంద్రాలను మూసివేయడం తీవ్రంగా పరిగణించబడుతుందని అదనపు కలెక్టర్ ఆదేశించారు .మీసేవ మరియు ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతి కి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెన ని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, ఖణ×ణ(సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు.మీ సేవ ఝాజులు జూణ/మీ సేవ మార్గదర్శకాల ప్రకారం తమ కేంద్రాలను తప్పనిసరిగా నిర్వహించాలి. కేంద్రాల్లో క్రింది సౌకర్యాలు మరియు అంశాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలి: 1సిటిజన్ చార్టర్ / నూతన రేట్ చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలి. 2. మీ సేవ అధికారిక లోగోలు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలి. 3. భూభారతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. 4.కేంద్రంలో పవర్ బ్యాకప్ సౌకర్యం ఉండాలి. 5. సౌకర్యార్థం తగినన్ని కుర్చీలు మరియు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి. 6.బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ సౌకర్యం ఉండాలి.అలాగే, అన్ని ఆధార్ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లోనే నిర్వహించాలి అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపర్డెంట్ శివకుమార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మరియు మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం

**కేసీఆర్, కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలి: గుడిపాటి నరసయ్య.**

**సూర్యాపేట, సెప్టెంబర్ 08 (మీడియా టుడే):**
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు. ఈ వ్యాఖ్యలపై మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేసి కేసీఆర్ తానే ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు. దళితులను అవమానించే విధంగా గతంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరించారని విమర్శించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్రను కూడా హేళన చేశారని అన్నారు.దళితుల పేరు చెప్పుకుని అధికారంలోకి వచ్చిన కేసీఆర్.. దళిత బంధు పథకం పేరుతో సామాన్య దళితుల నుంచి కమిషన్లు వసూలు చేశారని ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకుండా ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని, ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని విమర్శించారు.మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆస్తులపై కూడా గుడిపాటి నరసయ్య ఆరోపణలు చేశారు. గతంలో చెప్పులు వేసుకునే పరిస్థితి లేని నాయకుడు వేల కోట్ల రూపాయలు ఎలా సంపాదించారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలను కూడా తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులు, దళితులు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షఫీ ఉల్లా, సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, చివ్వెంల మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.




# కొత్త మాస్టర్ ప్లాన్‌కు గ్రీన్‌సిగ్నల్

**పారిశుద్ధ్య కార్మికుల పీఎఫ్ చెల్లింపులకు ఆమోదం-అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు వేగవంతం.**

**కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత.**





**సూర్యాపేట, సెప్టెంబర్ 08 (మీడియా టుడే):**
సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత అధ్యక్షతన నిర్వహించిన మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక నిర్ణయాలకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఏడాది అందించే సబ్బులు, దుస్తులు, కొబ్బరి నూనె తదితర సంక్షేమ సామగ్రిని అందించేందుకు ఆమోదం తెలిపారు. అలాగే నాలుగేళ్ల తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న 120 మంది పారిశుద్ధ్య కార్మికుల పీఎఫ్ మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించారు.పట్టణ సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూపొందించిన కొత్త మాస్టర్ ప్లాన్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పట్టణ విస్తరణ, రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా 60 ఫీట్ల రోడ్డు నుంచి కలెక్టరేట్ వరకు అనుసంధాన రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి అందించాలని నిర్ణయించారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజా సమస్యలపై గళమెత్తిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు :**
సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చకు ప్రాధాన్యం ఇవ్వకుండా అజెండా ఆమోదానికే పెద్దపీట వేశారని బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున ఆరోపించారు.పట్టణంలోని అన్ని వార్డుల్లో తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందన్నారు. మున్సిపాలిటీలో సుమారు 800 మంది పారిశుద్ధ్య కార్మికులు ఉన్నప్పటికీ వార్డుల్లో ఇద్దరు, ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నారని, మిగిలిన సిబ్బంది ఎక్కడ పనిచేస్తున్నారో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.గతంలో పట్టణ అభివృద్ధికి సుమారు రూ.300 కోట్ల నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టారని, ప్రస్తుతం అభివృద్ధి పనులకు నిధులు లేవని విమర్శించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు ప్రయత్నిస్తే తమకు అవకాశం ఇవ్వకుండా మైకులు లాక్కున్నారని ఆరోపించారు.ప్రజా సమస్యలను పరిష్కరించే వరకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు ప్రజల తరఫున పోరాటం కొనసాగిస్తారని నాగార్జున స్పష్టం చేశారు. సమావేశంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ఈద ప్రవీణ్, పదదల సైదులు, తాహేర్ పాషా, జ్యోతి, ఇందుశ్రీ, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ గారి నివాసానికి బయలుదేరిన దావ వసంత సురేష్ ని అడ్డుకున్న పోలీసులు.



**జగిత్యాల మీడియా టుడే- సెప్టెంబర్ 8**
కెసిఆర్ గారి నివాసం పై దాడి చేయనీకి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులకు నిరసనగా కేసీఆర్ గారి నివాసానికి బయలుదేరుతున్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత మరియు ఇతర బీఆర్ఎస్ నాయకులను జగిత్యాల పట్టణ సిఐ మరియు ఇతర పోలీస్ సిబ్బంది హౌస్ అరెస్టు చేసి నిర్బంధించడం జరిగింది. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ...కెసిఆర్ నివాసంకు వెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులకు ఎస్కార్ట్ పెట్టి పంపిస్తున్నారని, బిఆర్ఎస్ నాయకుల్ని గృహనిర్బంధం హౌస్ అరెస్టు చేస్తున్నారని పోలీస్ లపై మండిపడ్డారు.రేవంత్ రెడ్డికి పాలన చేతకాక రౌడీ రాజ్యాన్ని ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఎందుకు చావు డప్పు తెలంగాణ సాధించిన ందుకా... తెలంగాణను ప్రపంచ చిత్రపటంలో మొదటి స్థానంలో నిలిపినందుక అని ప్రశ్నించారు...?తెలంగాణకు 10 సంవత్సరాలు బంగారు పాలన అందించినటువంటి నాయకుడు కేసీఆర్ అని అన్నారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి రేవంత్ రెడ్డికి చమర గీతం పాడుతారని, రేవంత్ రెడ్డి కె చావు దప్పులు కొట్టే రోజుల దగ్గర పడ్డాయని ప్రజలన్నీ గమనిస్తున్నారని అన్నారు. కెసిఆర్ ఇంటి గేట్ గేటు తాకిన కూడా తెలంగాణ ప్రజలంతా అగ్గి అయి మండుతారని హెచ్చరించారు.బిఆర్ఎస్ నాయకుల్ని అడ్డుకోన్ని గృహనిర్బంధం చేసినా కూడా కేసీఆర్ ని ఎవరు టచ్ చేయలేరని అన్నారు.అది తెలంగాణ బ్లడ్ అని కెసిఆర్ ని ఒక్క మాట అన్న కూడా ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. చావు డప్పు కాదు చేతనైతే ప్రజలకు మంచి పాలన అందించాలని అన్నారు...మహిళా ఎమ్మెల్యేలకే రక్షణ లేదు ఈ తెలంగాణలో సాధారణ మహిళలకు ఏం రక్షణ కల్పిస్తావూ అని అన్నారు.పోలీసులను అడ్డం పెట్టుకుని రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.అని మండిపడ్డ దావ వసంత

# జగిత్యాల పట్టణ అవోప అధ్యక్షుడిగా కట్కూరి సంతోష్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక

**ఒక్కటే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవం..**

**నియామక పత్రం అందజేసిన ఎన్నికల అధికారులు ...**



**జగిత్యాలమీడియా టుడే - సెప్టెంబర్ 8**
ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జగిత్యాల పట్టణ యూనిట్ (అవోప) అధ్యక్షుడిగా కట్కూరి సంతోష్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ అవోప నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన నామినేషన్ల స్వీకరణ గడువు ముగిసే సమయానికి అధ్యక్ష పదవికి సంతోష్ కుమార్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇతర నామినేషన్లు ఏవీ రాకపోవడంతో, ఎన్నికల నిబంధనల ప్రకారం ఆయన ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించి గెలుపు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ ఎన్నికల పర్వానికి ఎన్నికల అధికారులుగా పాత సుధాకర్, పిప్పరి శ్రీనివాస మూర్తి వ్యవహరించగా, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అవోప ప్రధాన కార్యదర్శి కటుకం రాజేష్ కుమార్, కోరుట్ల పట్టణ అవోప అధ్యక్షులు కోటగిరి మహేష్ లు హాజరై ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, పరిశీలకులు మాట్లాడుతూ, సమాజ హితమే ధ్యేయంగా అవోప సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కట్కూరి సంతోష్ కుమార్‌కు పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పట్టణ అవోప సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ బలోపేతానికి, ఆర్యవైశ్యుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘ సభ్యులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం.

**క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరిస్తాం.**

**రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత.**

**ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు విచారణకు తప్పనిసరిగా హాజరుకావాలి.**




జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన.

**సూర్యాపేట బ్యూరో, (మీడియా టుడే) :**
అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు. మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.రాజ్యాంగ పరిరక్షణ ప్రతి అధికారికి అత్యున్నత ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించి ఇప్పటివరకు ఎటువంటి ప్రధాన సమస్యలు గుర్తించలేదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజలు, ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల ద్వారా తెలుసుకోవడమే ఎన్నికల సంఘం ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పుడైనా తనను సంప్రదించి సమస్యలను తెలియజేయవచ్చని, చిన్న సమస్య అయినప్పటికీ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత లేని ఓటర్లను తొలగించడంతో పాటు, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు ఉండేలా చూడటమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన ధృవపత్రాల్లో అవసరమైన ధృవ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందని, అధికారులు తమ స్థాయిలో ధృవ పత్రం సమర్పణ నుంచి మినహాయింపు ఇవ్వలేరని పేర్కొన్నారు. వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు, పేర్లలో అక్షర దోషాలు, ఇతర చిన్నపాటి క్లరికల్ తప్పిదాలను స్వీయ ప్రకటన ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మిగిలిన అంశాల్లో ఎన్నికల సంఘం సూచించిన ధృవ పత్రాల్లో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని వివరించారు.ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన ధృవ పత్రాలపై రాజకీయ పార్టీలు అవగాహన కల్పించి, విచారణకు హాజరయ్యే సమయానికి సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకునేలా సహకరించాలని కోరారు.రాజకీయ అనుబంధంతో సంబంధం లేకుండా ప్రతి అర్హత కలిగిన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల సంఘం అందరితో సమన్వయంతో పనిచేస్తుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ సర్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు, నియోజకవర్గాలు, ఈఆర్వోలు,ఏ ఈ ఆర్ ఓ లు, బిఎల్ఓ,బి ఎల్ ఏ నియామకం, సర్ లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని వివరాలన్నింటినీ వివరించారు. జిల్లాలో రేషనలైజేషన్ తర్వాత 1212 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రానికి బిఎల్ఓ ను నియమించడం జరిగిందని, అలాగే 4,286 మంది బిఎల్ఏలు ఉన్నారని , 10,08,252 మంది ఓటర్లు ఉండగా, 9,11,945 ఎన్యుమరేషన్ ఫామ్స్ ను డిజిటలైజేషన్ చేశామని, జిల్లాలో మహిళా పురుష ఓటర్ల నిష్పత్తి 50.97 గా ఉందని,7,457 మంది సీనియర్ సిటిజన్లు, 15,189 దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, మ్యాపింగ్ కానీ, ఓటరు జాబితాలో చిరునామా, వయసు తదితర విషయాలలో తేడాలున్న 194106 మంది ఓటర్లను గుర్తించి వారికి నోటీసులు జారీ చేశామని, విచారణ ప్రక్రియ కొనసాగుతున్నట్లు తెలిపారు. నోటీసుల జారీ , హియరింగ్ పై ఈనెల 5,6 తేదీలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. శని, ఆదివారాల్లో నిర్వహించే ప్రత్యేక ప్రచార దినాల ద్వారా ఈ దరఖాస్తులన్నింటినీ త్వరితగతిన పరిష్కరిస్తున్నారు. ప్రతి వారం బుధవారం రోజున వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఓటర్ల జాబితాలో 'నో మ్యాపింగ్' కేసులకు సంబంధించిన వివరాలను పార్టీల ప్రతినిధులకు పారదర్శకంగా అందిస్తున్నామని, వారి సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తున్నామని పేర్కొన్నారు. పేర్లలో తప్పులు, ఇతర క్లరికల్ పొరపాట్లు, వివాహిత మహిళల విషయంలో పేర్ల మార్పులు వంటి అంశాలను బీఎల్ఓకు స్వీయ ప్రకటన సమర్పించడం ద్వారా సరిచేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడైనా ఉద్దేశపూర్వకంగా అవకతవకలకు పాల్పడినట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.సూర్యాపేట జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు ఇప్పటివరకు సహకరిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల కోసం ఎస్ఐఆర్‌పై మరోసారి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని, అవసరమైన ధృవ పత్రాలు లేని వారికి సంబంధిత ధృవ పత్రాలు పొందేందుకు వీలైనంత సహకారం అందిస్తామని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం నుంచే జిల్లా కలెక్టర్ ప్రజలకు, రాజకీయ పార్టీలకు మంచి అవగాహన కల్పించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, ఆర్డిఓ లు సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్ వేణుమాధవ్ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, తహసిల్దార్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 104 గ్రాముల గంజాయి స్వాధీనం.. ఇద్దరు యువకులు అరెస్ట్

**సూర్యాపేట,సెప్టెంబర్ 08 (మీడియా టుడే):**
సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) పోలీస్‌స్టేషన్ పరిధిలో 104 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు.రామన్నగూడెంకు చెందిన అల్లిపురి అఖిల్ (23), మట్టపల్లి గంగరాజు (22)లను అదుపులోకి తీసుకున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు రామన్నగూడెంలో తనిఖీలు నిర్వహించగా నిందితులు గంజాయితో పట్టుబడ్డారని పోలీసులు తెలిపారు. వారి వద్ద నుంచి గంజాయితో పాటు రెండు మొబైల్ ఫోన్లు, మోటార్‌సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.కేసు వివరాలను సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ వెల్లడించారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.



డ్రగ్స్ విక్రయాలు, వినియోగంపై నిరంతరం నిఘా ఉంటుందని, అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# తాతా మధు దిష్టిబొమ్మ దహనం కాంగ్రెస్ నేతల నిరసన




**ఇబ్రహీంపట్నం,ంమీడియా టుడే)సెప్టెంబర్ 8**
: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు తాతా మధు దిష్టిబొమ్మను దహనం చేసి చావు డప్పు కొట్టి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సభా మర్యాదలను, దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా ఉందని విమర్శించారు. తాతా మధును వెంటనే సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొంకని విజయ్ మాదిగ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొత్తకురుమ శివకుమార్, రాచర్ల వెంకటేశ్వర్లు, మంకాల దాసు, గౌస్ పాషా, హన్మంత్ రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పర్యావరణ పరిరక్షణ పై 11వ తేదీన వివిధ పోటీలు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 08:రామన్నపే, ప్రతినిధి**
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై వివిధ పోటీలు ఈ నెల11వ తేదీన నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాహత్ ఖానం తెలిపారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు.స్టోరీ రైటింగ్, స్లోగన్ రైటింగ్,ఫోటోగ్రఫీ, రీల్ మేకింగ్,క్విజ్, డిబేట్ తదితర అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీలలో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ రంగస్థల నటుడు బాపనపల్లి వెంకటస్వామి ప్రత్యేక ఆకర్షణగా పాల్గొంటారని,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# పటాన్ చెరులో కదం తొక్కిన గులాబీ మహిళా దండు

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మహిళా లోకం భగ్గుమంది**



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, సెప్టెంబర్ 8 :**
కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ మహిళల హక్కుల కోసం, ప్రజల సమస్యల కోసం బీఆర్ఎస్ మహిళా శ్రేణులు భారీగా నిరసన చేపట్టాయి. పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి నేతృత్వంలో భారీగా కదిలిన గులాబీ మహిళా శ్రేణులు, మహిళా శక్తి ముందు ఎవరూ నిలవలేరు అని చాటిచెప్పారు. బీఆర్ఎస్ మహిళా శాసన సభ్యులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలను అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ మహిళల ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తుందన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును ఎవరూ అడ్డుకోలేరన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆయనకే ఇబ్బంది పెడుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రేవంత్ సర్కార్పొడిగా నిర్లక్ష్యమైందని ఆరోపించారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో ప్రజలు ఎవరు శాంతిగా లేరన్నారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా ఫిలమైందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చారిత్రక ప్రదేశాలపై అవగాహన ర్యాలీ డ్రగ్స్ నివారణపై సాంస్కృతిక కార్యక్రమం




యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,సెప్టెంబర్ 08: రామన్నపేట, ప్రతినిధి రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామన్నపేట ఆధ్వర్యంలో యువ టూరిజం క్లబ్, యాదాద్రి భువనగిరి జిల్లా సూచనల మేరకు రామన్నపేట మండలంలోని చారిత్రక ప్రదేశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులచే చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులను విష్ణుకుండినుల రాజధానిగా ప్రసిద్ధి చెందిన ఇంద్రపాలనగరానికి తీసుకెళ్లి,అక్కడి చారిత్రక ప్రదేశాల ప్రాముఖ్యత, చారిత్రక నేపథ్యం గురించి విద్యార్థులకు వివరించారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళావేదిక బృందం కళాశాలను సందర్శించి,పాటలు మరియు మాటల ద్వారా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు,డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్, అధ్యాపకులు,తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక కళావేదిక బృందం సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 8:**
రాయికల్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులను మంగళవారం ఎస్సై సుధీర్ రావు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను అసెంబ్లీకు రానియ్యకుండా పోలీసులను పెట్టి అక్రమంగా అడ్డుకున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ముట్టడికి పిలుపు మేరకు వెళ్తున్నా మమ్ములను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్, కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, నాయకులు కొయ్యాడి మహిపాల్ రెడ్డి, జకిలేటి హరీష్ రావు, మహేష్ గౌడ్ లను అరెస్ట్ చేశారు.

## విద్యార్థులకు బూట్లు, సాక్సులు, బ్యాగుల పంపిణీ




**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 8:**
రాయికల్ మండలం ఇటిక్యాల ఆదర్శ పాఠశాలలో 6నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బూట్లు, సాక్సులు, బ్యాగులను మంగళవారం సర్పంచ్ నిరటి శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్యలు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాంబాబు, శ్రీధర్, నరేష్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో ప్రాథమిక సర్వే



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 8:**
రాయికల్ మండలం ఆలూరులో ప్రాథమిక సర్వేను పొలాస పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. రవి, డా. కే. స్వాతి, డా. వై. స్వాతిలు మంగళవారం వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థుల ద్వారా నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్దకు వెళ్లి రైతు వివరాలను తెలుసుకున్నారు. గ్రామములో సేకరించిన మట్టి నమూనా పరీక్ష ఫలితాలను వివరించి... వరికి ప్రత్యామ్నాయంగా ఉల్లి విత్తనాలను గ్రామ రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వామి, రైతులు రాంరెడ్డి, రాజు, లక్ష్మినారాయణ, ఆదిరెడ్డి, శేఖర్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్ నోటీసులను పట్టించుకోని ఓటర్లు

### -మండలంలో 4267 నోటీసులకు స్పందన కరువు



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 8:**
రాయికల్ మండలంలో సర్ నోటీసులకు ఓటర్లు స్పందించడం లేదు. నోటీసులు అందుకున్న వారు విచారణకు హజరు కాకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తీసివేసే అవకాశం ఉంది. రాయికల్ మండల వ్యాప్తంగా 52695 మంది ఓటర్లు ఉండగా మున్సిపల్ పరిధిలో 3381, మండలంలోని గ్రామాలలో 9937 నోటీసులు రాగా మొత్తంగా 13318 ఓటర్లకు నోటీసులు వచ్చాయి. ఇందులో నో మ్యాపింగ్ 2115, అనామలీస్ 11203 గా ఉన్నాయి. ఇప్పటివరకు 9051 మంది విచారణకు హజరు కాగా ఇంకా 4267 మంది ఓటర్లు విచారణకు హజరు కావల్సి ఉందని రెవెన్యూ అధికారులు తెలిపారు. విచారణకు రాని 4267 మంది ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హజరు అయ్యే విధంగా బిఎల్వోలు క్షేత్రస్థాయిలో పర్యటించి అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు.

# మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలం చిల్కనగర్ డివిజన్ కమిటీ ఎన్నిక



పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జరుగుతున్న సంస్థాగత నిర్మాణాల్లో భాగంగా చిలకనగర్ ఖ నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ మండల ఇంచార్జ్ కోరపాక అంజి మాదిగ అధ్యక్షత వహించారు సీనియర్ నాయకులు అంతగాళ్ల అశోక్ మాదిగ మరియు సీనియర్ నాయకులూ సమన్వయం చేసారు జిల్లా మాజీ అధ్యక్షులు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీ=రూ ఉద్యమాన్ని బలోపేతం చేసి రానున్న రోజుల్లో ప్రజా సమస్యలమీద సాంఘిక , ఆర్థిక , సామాజిక అసమానతలు లేకుండా పూలే , అంబేద్కర్ , జగ్జీవన్ , కాన్షిరాం లా ఆశయాలు సాధనకై సమసమాజ స్థాపనకై నూతన నాయకులుగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మేడిపల్లి మండల కేంద్రంగా ఎని చెయ్యాలని సమిష్టగా అందరూ కృషిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నూతన ఎమ్మార్పీఎస్ చిలకనగర్ డివిజన్ జెర్రిపోతుల బాలకిషన్ మాదిగ ,అధికార ప్రతినిధిగా పొట్ట వినోద్ మాదిగ , ప్రధాన కార్యదర్శిగా కానుకుంట్ల అనిల్ , ఉపాధ్యక్షులుగా గంధమల్ల నరేష్ ,కోశాధికారిగా పానుగంటి నాగరాజు , సహాయ కార్యదర్శిగా యెర్ర రాజు మరియు కార్యవర్గ సభ్యులని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు ,యువత పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 8:**
రాయికల్ మండలం జగన్నాథ్ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు వాడకుండా ప్రకృతిలో లభించే కషాయాలు గాని ఔషధాలు గాని ఆవు మూత్రం, పేడతో కొన్ని రకాల చీడపీడలు నిర్మూలించే అవకాశం ఉందని రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ కిట్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, సాంకేతికత అధికారి శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఏఈఓ నరేష్, సర్పంచ్ పెందూరి శంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం



**రాయికల్-మీడియా టుడే-సెప్టెంబర్ 8:**
రాయికల్ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియోథెరపీ ప్రాముఖ్యత, శారీరక ఆరోగ్య పరిరక్షణలో ఫిజియోథెరపిస్టుల పాత్రపై అవగాహన కల్పించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న ఫిజియోథెరపిస్టులు బెక్కం తిరుపతి, సురేష్ గౌడ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, కోశాధికారి సుధవేని మురళి, సభ్యులు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, దాసరి గంగాధర్, ఆడెపు రాంప్రసాద్, సామల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలపై ఆరా

### హబ్సిగూడలో ప్రజా బాట

**మీడియా టుడే , ఉప్పల్, సెప్టెంబర్ 8:**
హబ్సిగూడ సెక్షన్ పరిధిలోని స్నేహపురి కాలనీ స్ట్రీట్ నంబర్--8లో మంగళవారం ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కమర్షియల్ చక్రపాణి, చీఫ్ ఇంజనీర్ రమేష్, ఎస్ఈ వెంకన్న, డీఈ సుబ్బారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి విద్యుత్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందేలా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. వినాయక చవితి వేళ విద్యుత్ భద్రతపై అవగాహనవినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉత్సవాల సందర్భంగా విద్యుత్ అలంకరణలు, పరికరాల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల వద్దకే అధికారులు వెళ్లి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టడమే ప్రజా బాట కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు.



# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు వెంటనే రాజీనామా చేయాలి

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలి -- కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ




**నిజామాబాదు సెప్టెంబర్ 08**
**(మీడియా టుడే ప్రతినిధి):**
ఈ రోజు నిజామాబాద్ కార్పొరేషన్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ జిల్లా కాంగ్రెస్ భవన్ నందు విలేకరుల సమావేశం నిర్వహిశీచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ఉద్దేశ్య పూర్వకంగా చేసిన అనుచిత వ్యాఖ్యల వెనుక మాజీ సీఎం ,కెసిఆర్ ప్రోద్బలం ఉందని, కెసిఆర్ ను, ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే ఎస్సీ,ఎస్టీల అట్రాసిటీ చట్టశీ ప్రకారం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాజీసీఎం కెసిఆర్ , మాజీ మంత్రులు కే టీ ఆర్ , హరీశ్ రావుల ప్రోత్సాహంతో, ప్రోద్బలంతో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అసెంబ్లీ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ కుమార్ ని, వాళ్ళ దివంగత అమ్మను బూతులు తిడుతూ దుర్భాషలాడడన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆధిపత్య కుల అహంకారంతో అసెంబ్లీ దళిత స్పీకర్ ను బహిరంగంగా అవమానించిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే అట్రాసిటీ చట్టశీ ప్రకారం అరెస్ట్ చేసి శిక్షించాలని రాష్ట్ర డీజీపీని కోరుతున్నామని అన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ పదవి నుండి శాశ్వతంగా అనర్హుడిగా ప్రకటించాలని తెలిపారు. ఎర్రవెల్లి ఫాం హౌస్ లో జరిగిన బి ఆర్ ఎస్ ఎల్ పి సమావేశంలో బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలను రెచ్చగొట్టి అసెంబ్లీ కి పంపి ఈ రోజు ఎమ్మెల్సీతాతా మధుతో స్పీకర్ ను బూతులు తిట్టించిన బి ఆర్ ఎస్ అధ్యక్షులు మాజీ సీఎం కెసిఆర్ పై కూడా ఎస్సీ,ఎస్టీల అట్రాసిటీ కేసు నమోదుచేసి చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామ బొబ్బిలి రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్, కో ఆర్డినేటర్ అబ్దుల్ వహీద్,టౌన్ డిసిసి ఉపాధ్యక్షులు సలీం, కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్,గంగాధర్, కో ఆప్షన్ మెంబర్, మురళీ, సకినాల శివ ప్రసాద్,జిల్లెల రమేష్,అమరాజు, సాయి బసవ,వహీద్, అపర్ణ, ఆకుల శ్రీశైలం,మల్లేష్ యాదవ్,బండారు రమేష్, మహమ్మద్ సముద్దీన్,సయ్యద్ అర్షద్, షేక్ జాఫర్ , తదితరులు పాల్గొన్నారు

## వినాయకచవితి విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

### ఎస్సై రామన్ గౌడ్

**చిన్నంబావి, మీడియా టుడే సెప్టెంబర్ 08**
చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు పోలీసుల అనుమతులు తప్పక తీసుకోవాలని ఎస్సై రామన్ గౌడ్ తెలిపారు. ముందుగా వినాయక ఉత్సవ కమీటీలను ఏర్పాటు చేసుకుని కమీటీల ద్వారా ఆన్ లైన్ లో అనుమతులు పొందాలన్నారు. మంటపాలు ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్తు సౌకర్యం సరిగా ఉండేలా చూసుకోవాలని, “డిజేలకు “దూరంగా ఉండాలన్నారు. వినాయక ఉత్సవాలను చిన్నంబావి మండల వ్యాప్తంగా ప్రశాంతంగా జరుపుకునేందుకు గ్రామాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

